# అవతారిక

శ్రీవైష్ణవసంప్రదాయంలో నాథమునులనే పూర్వాచార్యులు విభజించిన ద్రావిడవేదంఅనే నాలాయిర దివ్యప్రబంధంలో ముదలాయిరంలో నాలుగవదీ, ఆండాళ్ సాయించిన రెండు ప్రబంధాల్లో రెండవదీ అయినది నాయ్చ్చియార్ తిరుమొళ్ఱి. తిరుప్పల్లాండు, పెరియాళ్వార్ తిరుమొళ్ఱి, తిరుప్పావై, నాచ్చియార్ తిరుమొళ్ఱి అని క్రమం. తిరుమొళ్ఱి అంటే, ఫలానా వారు రచించినది, ఫలానా ఫలాన్ని ఇస్తుంది అనేవాటిని తెలియజేసే పాశురంతోకలిసి పదిపాశురాలకి తక్కువకాకుండా ఉన్న భాగమన్నమాట. ఈ విధంగా అనేకభాగాలు కలిగినదవడంచేత, ఈప్రబంధం తిరుమొళ్ఱి అనిపించు కున్నది. తిరుప్పావైలో ప్రతీ పదిపాశురాలకీ ఇటువంటి విభజనం లేకనే "ముప్పదుమ్ తప్పామే" అని చెప్పినట్లుగా ఒకేభాగంగా ఏర్పాటుచెయ్య బడడంవల్ల అది తిరుమొళ్ఱి అని వ్యవహరింపబడలేదు. పెరియాళ్వార్ తిరుమొళ్ఱి, పెరియ తిరుమొళ్ఱి వంటివి ఎన్నో తిరుమొఱ్ఱులు ఉండడంవల్ల వాటినుంచి వేరైనదిగా తెలియడానికి "నాయ్చ్చియార్ తిరుమొళ్ఱి" అని అనబడుతోంది. నాయ్చ్చియార్ అన్నా నాచ్చియార్ అన్నా ఒకటే. నాయకురాలైన యువతి నాయ్చ్చి అవుతుంది. నాయకుడు అనే అర్థంవచ్చే నాయకః అన్న సంస్కృతపదం తమిళభాషలో నాయన్ అని పుంలింగవాచక శబ్దంగానూ, నాయ్చ్చి అని స్త్రీలింగవాచకపదం గాను వికారం చెందుతుంది. నాయన్ = నాయకుడు; గొప్పతనంలో విశిష్టుడు. ఈపదం స్త్రీలింగాన్ని చెప్పేటప్పుడు నాయ్చ్చి అని మారుతుంది. ఇడైయన్ - ఇడైచ్చి, ఆయన్ - ఆయ్చ్చి, పేయన్ - పేయ్చ్చి అనే పదాలవంటి పదాలే ఇవి. నాయ్చ్చి అన్న పదంమీద ఆర్ అనే ప్రత్యయం - గౌరవసూచకంగా వచ్చి నాయ్చ్చియార్ అని అయింది. సర్వలోక నాయకుడైన సర్వేశ్వరుడి పిరాట్టిమారులు అందరూ నాయ్చ్చిమార్లే అవుతారు. అంచేత, నాచ్చియార్ అన్న పేరు మూడు లోకాల్లోనూ వాళ్ళందరికీ నాయకురాలై సర్వేశ్వరుడికి దేవిఅయి ఇక్కడ ప్రకరణబలంచేత పెరియాళ్వార్ పెఱ్ఱెడుత్త పెణ్పిళ్ళై - పెరి యాళ్వారులకి లభించి, ఆయన పెంచిన ఆడపిల్ల అయిన ఆండాళ్ అని

చెప్పబడుతోంది. వాళ్ళలోకూడా "అస్యేశానా జగతో విష్ణుపత్నీ" అన్నట్లుగా, లోకాలని నియమించే గొప్పతనం ఉన్న ఈమె నాయ్చ్చియార్ అవడానికి ఏమీ అడ్డులేదుగదా! ఆండాళ్ రంగనాథుడిని పొంది, నాయ్చ్చియారవడం ఈ తిరుమొழிనుండే స్పష్టమవడంవల్లకూడా ఈతిరుమొழிయొక్క పేరులోనే నాయ్చ్చియార్ అనే పదాన్ని చేర్చడం జరిగింది. దివ్యప్రబంధాలకి సామాన్యంగా శ్రీమన్నాథమునులకాలంలో ఏర్పడ్డ తిరునామాలే వ్యవహారం లోకి వచ్చేయనిన్నీ, ప్రబంధాన్ని సాయించినవారు పెట్టిన తిరునామాలు కావనీ పరిశోధకులు చెప్తారు. ఆమె సాయించిన ప్రబంధాలు రెండు ఒకటి తిరుప్పావై, రెండవది ఈ ప్రబంధం. తిరుప్పావై అనబడే ప్రబంధాలెన్నో లేవు గనుక, అక్కడ నాయ్చ్చియార్ అనే పదం చేర్చబడలేదు.

ఈ తిరుమొழிకి తెలుగులో వ్యాఖ్యానం వ్రాయటానికి ముఖ్యంగా పెరియవాచ్చాన్పిళ్ళైవారి వ్యాఖ్యానం ఆధారం అయినా, శ్రీమాన్ ఉత్తమూర్ వీరరాఘవాచార్యులవారి వ్యాఖ్యానాన్నికూడా చాలాచోట్ల ఉపయోగించు కొనటం జరిగింది. వారి వ్యాఖ్యానం ఒక భిన్నమైన దృక్కోణంలో సాగింది. ఇది మనకి మొదటి తిరుమొழிలో స్పష్టంగా కనబడుతుంది. పెరియవాచ్చా న్పిళ్ళైవ్యాఖ్యానంలో ఆండాళ్ కామదేవారాధనం అనే అన్యదేవతారాధనంతో తనకి కావలసిన కృష్ణసమాగమాన్ని తొందరగా పొందటానికి ప్రయత్నిస్తోందనే భావాన్ని మనకి తోపిస్తుంది. ఉత్తమూర్ వారు శ్రీదేశికులవివరణాన్ని అనుసరిస్తూ ఆండాళ్ అన్యదేవతారాధనం చెయ్యలేదంటారు. వారి సమర్థనం మొదటి తిరుమొழிవ్యాఖ్యానంలో మనం చూద్దాం. ఈవిధంగానే చివరివరకూ కూడా ఒక నూతనదృక్పథంలో వారి వ్యాఖ్యానం సాగుతుంది. అందుచేత తెలుగుపాఠకులకి ఈవిశేషాలని కూడా తెలియచేయాలనే తపనతో ప్రస్తుత వ్యాఖ్యానం ఉత్తమూర్వారి వ్యాఖ్యానాన్నీ, శ్రీమాన్ అణ్ణంగరాచార్య స్వామి వారి వ్యాఖ్యానాన్నీకూడా పరిశీలించి సమర్పించబడుతోంది. అంతే కాకుండా శ్రీమాన్ T.S. రాజగోపాలన్ గారివ్యాఖ్యానమూ, ఒప్పిలిఅప్పన్ కోయిల్ వరదాచారిగారి ఆంగ్లవ్యాఖ్యానంకూడా ఈవ్యాఖ్యానం వ్రాసేటప్పుడు దాసుడిచేత పరామర్శించబడ్డాయి. ఈ వ్యాఖ్యానాలని పరామర్శించి

నప్పుడు విదుషీమణియైన శ్రీమతి ప్రేమా నందకుమార్ (శ్రీరంగం)గారి సహాయంకూడా లభించింది. దానికి ఆమెకు నా కృతజ్ఞతలు.

నాచ్చియార్ తిరుమొழ్ழిలో 143 పాశురాలున్నాయి. ఆండాళ్ వాழ்ழితిరునామాలలో ఒరునూఱ్ఱునాఱ్పత్తుమూన్ఱుఱైత్తాళ్ వాழ்ழియే అని ఉండడం దీనినిబట్టే వచ్చింది. ఈ 143పాశురాలనీ 14 తిరుమొழ்ழులలో ఈమె సాయించింది. ప్రతి తిరుమొழ్ழి ఆతిరుమొழ్ழిలో మొదటి వాక్యఖండాన్నే నామంగా కలిగిఉంటుంది. మొదటి తిరుమొழ్ழి “తై ఒరు తిజ్గళ్” అనే పదాలతో ప్రారంభం అవుతుంది. అందుచేత ఈతిరుమొழ்ழిని “తై ఒరు తిజ్గళ్” తిరుమొழ்ழి అనే వ్యవహరిస్తారు. ఒకొక్క తిరుమొழ்ழికీ విషయం వేరువేరుగా ఉంటుంది. మొదటి తిరుమొழ்ழిలో ఆండాళ్ కామదేవుడిని తనను తన నాయకుడైన శ్రీరంగనాథుడితో చేర్చమని ప్రార్థించటం ఉంటుంది.

నాచ్చియార్ తిరుమొழ்ழి ద్వారా ఆండాళ్తల్లి జీవుడు ఈ జీవితంలో పరమాత్మని పొందటానికి ఏలా వ్యవహరించాలో తెలియచేస్తుంది. ఆ ప్రయత్నం ఎంత తీవ్రమైనదో జీవుడు తన పొందవలసిన పరమాత్మ కైంకర్యం కోసం ఎటువంటి త్వరను అనుభవిస్తాడో - నీటిలోంచి బైటపడిపోయిన చేప ఏవిధంగా తిరిగి నీటిలోకి చేరటానికి ఆరాటపడుతుందో - మనకి ఈ ప్రబంధంలో కళ్ళకి కట్టిస్తుంది.

చక్రవర్త్యాచార్యులనే పెరుక్కరణైస్వామి సర్వేశ్వరుడు ఎన్నో అవతారాలెత్తి కూడ ఈజీవులకి తాను వాళ్లకి శరీరాన్నీ, అవయవాలనీ ఎందుకిచ్చేడో, వాటిని ఎట్లా సద్వినియోగం చేసుకోవాలో చెప్పి వాళ్ళని సన్మార్గవర్తనులనుగాచెయ్యలేక, చివరికి తల్లి మంచిమాటలతో వాళ్ళని బాగు చెయ్యగలదనే భావనతో భూదేవిని ఆండాళ్గా అవతరించి ఈ కార్యాన్ని చేపట్ట మన్నాడంటారు. వారు శ్రీవరాహపురాణంలో ఉన్న విషయాన్ని ఆధారంగా ఈ విషయాన్ని చెప్పేరట.

శ్రీమణవాళమామునులు “ఎమక్కాకవన్ఱో ఇజ్గు ఆణ్డాళవతరిత్తాళ్ - మనకోసంగదా ఆండాళ్ ఈ లోకంలో అవతరించినది” అంటారు. ఆమె మన దుర్దశ - జననమరణచక్రబంధం-నించి విడిపించటానికే అవతరించింది కదా!

## శ్రీమతే రామానుజాయనమః

## నాయ్చ్చియార్ తిరుమొళ్హి తనియన్ వ్యాఖ్యానము.

*అల్లినాళ్ తామరై మేలారణఙ్గినిన్తుణైవి*
*మల్లినాడాణ్డమడమయిల్ - మెల్లియలాళ్*
*ఆయర్ కులవేన్దనాగత్తాళ్, తెన్పుతువై*
*వేయర్ పయన్దవిళక్కు । 1*

అల్లినాళ్ తామరై ఇత్యాది పాశురం నాయ్చ్చియార్ తిరుమొళ్హికి తనియనుగా అనుసన్ధింపబడేదిగా ఉన్నది. ఇందులో - ఆండాళ్ వైభవం - ఆమె ఐశ్వర్యం, ఆభిజాత్యం మొదలైన వైభవాలు చెప్ప బడుతున్నాయి.

ప్రతిపదార్థం: అల్లి= పుప్పొడిగల, నాళ్తామరై= అప్పుడే వికసించిన తామర, మేల్= పూవులో, ఆర్= నివసిస్తూన్న, అణఙ్గిన్ = అప్రాకృతమైన పెరియ పిరాట్టికి, ఇన్= ప్రియమైన తుణైవి= సఖియు, మల్లినాడు= తిరు మల్లినాడనెడి దేశమును (గుణములచే అభినివేశపరిచి) పరిపాలించుచున్న, మడ= భవ్యమైన, మయిల్= నెమలివంటిదియు, మెల్లియలాళ్ = మృదు స్వభావము గలదియై, ఆయర్కులమ్= గోపకులానికి, వేన్దన్= నాయకుడైన కృష్ణుని, ఆగత్తాళ్= వక్షస్థలమును ఆలింగనం చేసుకొంటున్నదిగ, తెన్ పుతువై= సుందరమైన విల్లిపుత్తూరునగరంలో, వేయర్పయన్ద= బ్రాహ్మణ కులంలో అవతరించి (ఆకులానికి) విళక్కు= దీపమువలె ప్రకాశింపచేసేదియై యున్నది.

వ్యా. ఈ తనియన్ - పాశురాన్ని తిరుక్కణ్ణమఙ్గైయాణ్డాన్ సాయించి నట్లుగా చెప్తారు. ఆండాళ్ శ్రీరంగనాచ్చియారికి ప్రాణసఖి అంటుంది మొదటి పాదం. (అల్లినాళ్ తామరైమేల్ ఆరణఙ్గిన్ ఇన్తుణైవి) తామరపువ్వుకి దళాలు (రేకులు) సహజంగా ఉండగా, అల్లి అన్న పదం సహస్రపత్రం అన్నట్లుగా లెక్కలేనన్ని రేకులు ఉండడాన్ని తెలియజేస్తోంది. పుప్పొడీ, రేకులుతోనున్న

తామరపుష్పం వాసస్థానంగా గలదై, అప్రాకృత స్వభావియైన లక్ష్మీదేవికి ఇష్టసఖిగా ఉంటూ తిరువిరుత్తంలో "మణ్మకళుం తిరువుమ్ నిఴల్ పోల్వనర్" (భూదేవీ, లక్ష్మీదేవీ ఒకరి కొకరు ఛాయలా ఉండేవారు)అనీ, రం.స్తవంలో "ఛాయామి వాభ్యుదయినీ మవనీఙ్చతస్యాః" - (ఆ లక్ష్మీదేవియొక్క ఇంకాఇంకా పెద్దదౌతున్న నీడలాగ ఉన్న భూదేవిని) అనీ భగవద్రామానుజుల శరణాగతిగద్యంలో "ఏవమ్భూత భూమి..."- (ఇటు వంటి భూదేవి ) అని సాయించినట్లుగా, తోటి సఖిగా ఈమె ఉన్నది. సాక్షాత్తూ లక్ష్మీదేవికి సఖిగా ఈమె ఉన్నదన్నమాట.

అణఙ్గు అంటే దైవం. దీనివల్ల "దమ్పతీ దైవతమ్ నః" అని చెప్పినట్లుగా సర్వేశ్వరుడితో సాటిగా ఐశ్వర్యాదులని ప్రసాదించగలది. ఇన్తుణైవి - ఆదేవికి ప్రియమైన సఖి అన్నమాట. అపరాధులైన చేతనులని చూసి, సర్వేశ్వరుడు జాలిపడి కటాక్షవంచేటట్లుగా చేసే పెరియపిరాట్టికి భూమిపిరాట్టికూడా సహాయంగా ఉండడాన్ని గోదాస్తుతిలో ఆండాళ్ విషయంలో అభినివేశంతో శ్రీవేదాంతదేశికులు సాయించేరు. అది ఇక్కడ అనుసంధించుకోతగినది. ఆ శ్లోకం ఇదిగో -

శ్లో|  "ఆర్ద్రాऽపరాధిని జనేప్యభిరక్షణార్థమ్
రంగేశ్వరస్య  రమయా వినివేద్యమానే|
పార్శ్వే పరత్రభవతీ యది తత్ర న స్యాత్,
ప్రాయేణ దేవి వదనం పరివర్తితం స్యాత్||"

"రక్షణని చేస్తూండే సర్వేశ్వరుడివద్ద లోకులని అభిరక్షణం చేసేటట్లుగా విన్నపిస్తూంటుంది పుష్పపుత్రి. ఎందుకంటే, అపరాధులని ఎవరి పురుషకారం లేకుండా సర్వేశ్వరుడు కాపాడడు. ఆర్ద్రాऽపరాధులనికూడా, అభిరక్షణం చెయ్యాలి అని ఆమె పురుషకారంగా ప్రయత్నించినపుడు ఆమెకి నీసహాయం అవశ్యం అవుతోంది. ఎడమప్రక్కన నీవుగాని లేకపోయినట్లైతే, ఆ ప్రక్కకి ముఖం త్రిప్పి ఆయన ఆమెమాటని అలక్ష్యం చెయ్యవచ్చుగదా!" అని ఆండాళ్ తల్లిని వర్ణించడంబట్టి ఆండాళ్ భూమిపిరాట్టి అని స్పష్టం. ఇదే విషయం "సాక్షాత్ క్షమామ్" అని గోదాస్తుతి ప్రారంభంలోకూడా చెప్పబడింది.

ఈవిధంగా ఈమె భూమిపిరాట్టే తప్ప పెరియపిరాట్టికాదు అని ఈతనియన్‌లో "అణజ్గిన్ ఇన్ తుణైవి" అని తెలియజెయ్యబడింది.

ఈవిధంగా మొదటిపాదంలో ఈమెయొక్క ఐశ్వర్యం చెప్ప బడింది. అవతారవైశిష్ట్యం ఇకపైని చెప్పబడుతోంది. మల్లినాడు = శ్రీవిల్లిపుత్తూరుకి తరువాతిమండలం. ఆదేశం మొత్తం ఈమె యొక్క వైభవాన్నీ గొప్పతనాన్నీ చూసి, దైవమని ప్రశంసించినది. (మల్లినా డాణ్డ మడమయిల్) ఆమెతో కలిసి ఉండడంవల్ల వచ్చిన ఐశ్వర్యం. "ఉడనమర్ కాదల్ మగళిర్ తిరుమగళ్ మణ్మగ ళాయర్మడమగళ్, ఆళుమ్ ఉలగముమ్మూన్డే" - (స్వామితో చేరియుండే ప్రియులైన లక్ష్మీదేవీ, భూదేవీ, నీళాదేవీ మూడులోకాలనీ పాలిస్తారుగదా!) ఆమె ఐశ్వర్యం త్రైలోకాధిపత్యం అన్నమాట. "తుణైవి, మయిల్" అన్నందు వల్ల ఈమె (ఆండాళ్) ఒకరికి సఖియై, ఒకదేశానికే నెమిలి వంటిది - అలంకారం అయిందన్న మాట. ఈమే కదా పేడైమయిల్ - ఆడు నెమలి. ఎక్కడిదో అడివి నెమలిలా కాకుండా, పెంపుడునెమలిగా ఉంటూ తన అందచందాలతో, గుణాలతో లోకంఅంతా శ్లాఘించే విధంగా లోకాన్ని పాలిస్తుందన్న మాట. "మయిల్ - నెమలి" అనే పదం ఆమెకున్న కేశ సౌందర్యాన్నీ, స్త్రీత్వాన్నీ చెప్తోందన్నమాట. ఈమెకుండే స్త్రీత్వమే పారతన్త్ర్యంలో వర్ధిల్లుతోందిగదా! అంతేకాదు, మయిల్ అనటంలో ఇంకా స్వారస్యం ఏమిటంటే నెమలి ఎంత అందంగా ఉంటుందో నీలం, ఆకుపచ్చ మొదలైన వర్ణములతో అందంగా ఉన్నట్టుగనే, ఈమెకూడా నీలవర్ణంలో అందమైనది అని తెలియ చేస్తోందన్నమాట. ఇక మడమయిల్ అన్నారు. మడ అంటే నెమలి ఒకరి అభిమానంలో అణిగి మణిగి పెరిగినట్లుగానే పట్టర్‌పిరాన్‌వారి అభిమానంలోనే కదా పెరిగినది! పుదువైక్కోన్ (శ్రీవిల్లిపుత్తూరికి నాయకుడు) అని ప్రసిద్ధిచెందిన పెరియాళ్వారికి కుమార్తెగా అవతరించి ఆదేశం అంతటినీ ఏలింది ఈమె అని ప్రసిద్ధి చెందేటంత వైశిష్ట్యాన్ని సంతరించుకున్నది. మడమయిల్. ఇంత విశేషాన్ని సంతరించుకొని పెరియాళ్వారికి భవ్యమైనదై, "విట్టుశిత్తర్ తంగళ్ తేవరై వల్ల పరిశు వరువిప్పరేల్ అదు కాణ్డుమే" అని చెప్పదగినట్టుగా వారినే

ఆశ్రయించింది ఈమె. మయిల్ - నెమలి అని శూడికొడుత్త (ఆముక్తమాల్యద) యొక్క కేశసంపద తెలియచెయ్యబడింది. "మెల్లియలాళ్" - "ఉలఙ్గుణ్ణ విళఙ్గని పోలుళ్ మెలియ ప్పుగున్దెన్నై నలఙ్గొణ్ణనారణఱ్కెన్ నడలైనోయ్ శెప్పుమినే" అని చెప్పినట్లు, మృదుత్వమున్న మనసుగలదీమె. (మెల్లియ లాళ్) మృదుస్వభావురాలన్నమాట. ఆమె మృదుత్వం ఎలాంటిదంటే "కొఙ్గైమేల్ కుఙ్గుమత్తిన్ కుழம్బుழியప్పుకున్దు ఒరునాళ్ తఙ్గుమేలెన్నావి తఙ్గుమ్' - (నాచ్చియార్ తిరుమొழி - 8-7) (కుంకుమపూలనునూరి నా స్తనాలమీద రాసుకున్న రసం చెరిగిపోయేటట్లు ఒక్కరోజైనా నాతో కలిసి ఉంటే, నా ప్రాణం నిలుస్తుంది) అనేంతగా విశ్లేషాన్ని ఏమాత్రమూ కూడా సహించలేని మార్దవం ఆమెది.

(ఆయర్ కులవేన్దనాగత్తాళ్) -గోపాలకులకు నాయకుడైన కృష్ణుడి కోసమే తానున్నానంటున్నఆమె, ఆ మార్దవస్వభావంచేత విశ్లేషాన్ని సహించ లేక, గోపాలనాయకుడైన కృష్ణుడి "పొన్నాగమ్ పుల్గి"- (బంగారు మనస్సు గలది-) ఈమె. యవ్వనంలోనున్న వక్ష స్థలపు అలుపుతీరేలా గోవిందుడిని ఆలింగనంచేసినదిగదా ఈమె. ఇక ఆభిజాత్యంచేతకూడా ఆమె దానికి తగినట్లుగానే ఉన్నదనడానికి వేయర్ పయన్ద విళక్కు (బ్రాహ్మణకులం వారికి లభించిన దీపం) అన్నారు. ఈమె వేయర్తఙ్గళ్కులత్తుదిత్త విట్టుచిత్తన్ కోతై- బ్రాహ్మణ కులంలో ఉదయించిన విష్ణుచిత్తులవారి కుమార్తెగదా! కులానికే ఒక వెలుగునిచ్చే ప్రదీపంగా ఉన్నది. ఆయర్కులత్తినిల్ తోన్టుమ్ మణి విళక్కు- గోపకులంలో అవతరించిన మణిదీపానికి అనురూపంగా "వేయర్ పయన్ద విళక్కు- బ్రాహ్మణకులంవారికి లభించిన దీపం'గా ఉన్నదన్నమాట. శ్రీగోపజన్మానే్న తనదిగా చేసుకున్న వంశంగదా! అందుచేతనే కులంలోనూ స్వామికి తగినదేనన్నమాట. గోపికలననుసరించి ఈమె గోవిందుడినే వరించిందని తోపించడానికి "ఆయర్ ఇత్యాది". "వేన్దనాగత్తాళ్" అన్నదానికి నాయకుడి తిరుమేనిలోనే అమిరిపోయినది అని అర్థం చెప్పడం ఉన్నది. ఇది అందరు భక్తులకీ ఉండేదే. స్త్రీరత్న మైన ఈమె తనశరీరాన్ని "మానిడవర్కెన్టు పేచ్చుప్పడిల్ వాழகిల్లేన్" అని చెప్పినట్లుగా మరొకరెవరికీ కాకుండా

వేంకటాచలపతికే తనను సమర్పించుకోవడమే విశిష్టతగనుక అది బాగా తెలిసేటట్లుగా అర్థం చెప్పుకోవాలి. వేయర్ పయన్ద విళక్కు - బ్రాహ్మణకుల దీపకుడై వేంచేసిన పెరియాழ்వారిని ఆశ్రయించి నేర్చుకొని వెలుగొందినవారు ఎంతోమంది ఉన్నారు. స్త్రీలూ పురుషులూ అందరూ సర్వేశ్వరుడిమీద అభినివేశంచెందేటట్లుగా అద్భుతంగా తన నడవడిచేతనూ, రచనలచేతనూ తెలియజేసిన ఈమె, దీపంలోంచి పుట్టిన ప్రదీపంలాగ అతివైశిష్ట్యాన్ని పొందిం దన్నమాట. 'అల్లినాళ్ తామరైమేల్' అని మొదలుగా ఈమె స్వరూపాన్ని చెప్పడంచేత ఈమెయొక్క సదృశవైభవాన్ని అనుసన్ధించినట్లైంది.

మున్నవళ్ తెన్‌పుదువై తెరివైతిరుమగళ్
తారణియెన్బవళ్నారణన్లనురువుక్కు
ఇనియవళ్ ఊరరఙ్గమెన్నుమ్
శీర్మైయవళ్ పరువప్పణి మొழிయెన్నైప్పణిన్దరుళే॥

(నాయకురాలైన ఆమె విల్లిపుత్తూరికే లక్ష్మీదేవియు, భూమి దేవి అనెడి ఆమెయు, నారాయణుని రూపమునకు ప్రియమైనఆమె. అటువంటి ఆమెకువాసస్థానము శ్రీరంగము అనే విశిష్టతతో ఆమె అందమైన వాక్కులు నన్ను వశపరచుకున్నాయి.) 1.

*కోలచ్చురిశఙ్గై మాయన్ శెవ్వాయిన్ కుణమ్ వినవుమ్*
*శీలత్తినళ్ తెన్తిరుమల్లినాడి శెழுఙ్గుழల్ మేల్*
*మాలైత్తొడై తెన్నరఙ్గరుక్కీయుమదిప్పుడైయ*
*శోలైక్కిళియవళ్ తూయనఱ్పాదమ్ తుణై నమక్కే. 2.*

2. అవతారిక. (కోలచ్చురిశఙ్గై) ఇందులో, భగవంతుడిని చేరిన వాళ్ళని ఆ భోగ్యతనుగురించి ఎట్లా ప్రశ్నించటమో, ఆ దేశంలో నిత్య వాసము చేయటంవల్ల కలిగే ప్రశస్తిని, భర్తని వశపరుచుకొనే వాల్లభ్యాన్నీ చెప్పి, అలాంటి స్వరూపంగల ఆణ్డాళ్ శ్రీపాదాలే అనన్యగతికులకి రక్షకం అని చెప్పబడుతున్నది.

ప్రతిపదార్థము: కోలమ్= అందంగా, శురి= సుడితోఉన్న, శఙ్గై= శ్రీపాంచజన్యంగల, మాయన్= ఆశ్చర్యభూతుడైన కృష్ణునియొక్క, శెవ్వాయిన్= దొండపండువంటి ఎఱ్ఱని పెదిమల, కుణమ్= గుణములను, వినవుమ్ శీలత్తినళ్ = ప్రీతితో వినటమే స్వభావంగాగల, తెన్= దక్షిణదేశం లోని, తిరుమల్లినాడి= తిరుమల్లినాడుకి నాయకిగానున్న దై, శెఱ్ఱుమ్= దట్టముగా నిండుగానున్న, కుఴ్హల్మేల్= తనకేశపాశంలో అలంకరించుకొన్న, మాలైత్తొడై= కదంబమాలను, తెన్నరఙ్గర్క్కు= సుందరుడైన రంగనాథునికి, ఈయుమ్= సమర్పించేటట్లున్న, మదిప్పుఉడైయ= గొప్పదనముగల మహత్త్వమును గలదియై, శోలైక్కిళి= తోటలో పెరిగిన చిలుకవలె మధుర మైన వాక్కుగలదియైన, అవళ్= ఆ ఆణ్డాళ్యొక్క తూయ= పావనమైన, నల్= భోగ్యములునైన, పాతమ్= శ్రీపాదములే, నమక్కు= ఆశ్రితులైన మనకు, తుణై= రక్షకము.

వ్యా. ఈతనియన్ కొద్దిదివ్యదేశాలలోమాత్రం అనుసంధానంలో ఉన్నది.. ఈ ప్రబంధంలోనే “కరుప్పూరం నాఱుమో” అనే ఏడవ తిరుమొళ్లిలో ఉన్న అర్థం ఇందులోని మొదటిపాదంలో ఉన్నది. కృష్ణుడు తన అధరందగ్గర పెట్టుకొని ఊదేటటువంటిశ్రీ పాంచజన్యాన్ని చూచి, “ఓ శంఖమా! సర్వేశ్వరుడి అధరం పచ్చకర్పూరంలాగ మంచి వాసనతో ఉంటుందా? లేక తామరపువ్వువాసన వేస్తుందా?చెప్పు”అని దాని స్వభావాన్నిఅడగటాన్ని చెప్తోంది.

పెరియాళ్వారు ఆండాళ్కి “శూడికొడుత్త నాచ్చియార్” అని పేరు పెట్టటానికి కారణమైన ఐతిహ్యాన్ని “శెఱ్ఱుఙ్కుఴ్హన్మేల్”అనే పదాలతో చెప్తున్నారిందులో.

(కోలచ్చురిశఙ్గై) కోలప్పెరు శఙ్గమ్- అందమైన పెద్ద శంఖం" అనిన్నీ, "శురియేలుమ్శఙ్గుమ్ - సుడిచేతనున్న శంఖం" అనీ, "శురిశఙ్గు - సుడిగల శంఖం" అనీ చెప్పబడుతున్న సౌందర్యం, చుట్లు తిరిగిఉన్నశంఖం. (మాయన్ శెవ్వాయిన్ కుణమ్ వినవుమ్ శీలత్తినళ్- కృష్ణుని అధరామృతం అనే గుణాలను ప్రీతితో వినటమే స్వభావంగా గల, పూఙ్గోళ్ తిరుముకత్తు

మడుత్తూతియ శఙ్గు-తామరపూవువంటి తిరుముఖమండలంమీద పూరించి ఊదిన శంఖం" గనుక, మధుసూదనుడి అధరామృతం ఎప్పుడూ అనుభవిస్తూనే ఉంటుందిగదా ఆ శంఖం! వెణ్శఙ్గమూదియవాయ్ (1వ. తిరువందాది- 37) తెల్లని శంఖాన్ని ఊదే నోరు. అనీ, శఙ్గుమ్ వాయ్వైత్తాన్ (తి.మొ. 6-7-8) - శంఖాన్నీ నోటిదగ్గరపెట్టుకున్నాడు- అనీ ఆళ్వార్లందరూ పాడినట్లుగా శంఖం అధరాన్నే ఎప్పుడూ అంటిపెట్టుకుని ఉండేదే. అంచేత అధరాన్ని వదలని శంఖాలు అనుసంధించే స్వామి కల్యాణగుణాలనే వింటూ ఉన్నది.

ఆశ్చర్యచేష్టితాలుచేసిన కృష్ణుడి దొండపండులాంటి అధరాల గుణాలనే వింటూండడం అంటే "కరుప్పూరం నాఱుమో కమలప్పూనాఱుమో, తిరుప్పవళచ్చెవ్వాయ్తాన్ తిత్తిత్తిరుక్కుమో - కర్పూరపు సువాసనలా లేక కమలాలే సుగంధాన్ని వీస్తున్నాయా స్వామి అధరమే మధురమైనదా" అని అనుమానం కలిగించే పచ్చకర్పూరంవాసనలతో గుబాళించే మధురపదార్థం వంటి శ్రీసూక్తులనే ప్రీతితో వింటూండే గుణం. పాలొడునెయ్, తయి రొణ్శాన్దొడు శెణ్బగముమ్ పఙ్గయముమ్ నల్లకరుప్పూరముమ్ నాఱివర, క్కోలనఱుమ్ పవళచ్చెన్దువర్వాయ్ - పాలూ, నెయ్యీ, పెరుగూ, మంచిగంధం, సంపంగిపూల వాసనా, తామరపూవుల సువాసనా, మంచి పచ్చకర్పూరంవాసనా బాగా అన్నీ కలిసి నింపేస్తూంటే" (పెరియా.తి. 1-6-9)అని ఈమెతండ్రిగారైన పెరియాళ్వారు సాయించేరుకదా! "మాయన్" అంటే ఆయన సౌందర్యం, సౌశీల్యంమొదలైనవి చూస్తూంటేనూ తల్చుకుంటూంటేనూ మహాఆశ్చర్యం వేస్తూందన్నమాట. "ఆయ మాయవన్ - ఆశ్చర్యకరమైన గొల్లవాడు" అనీ, "ఆయన్ మాయోనిఱే - గోరక్షకుడు ఆశ్చర్యకరమైనవాడుకదా" అనీ నమ్మాళ్వారన్నారు కదా! వినవుకై అన్న పదానికి సామాన్యంగా ప్రశ్నించటం, ఆరా తియ్యటం, వినటం అని అర్థం. కాని, ఇక్కడ ఇష్టం కలిగి వినటం అని అర్థం చెప్పుకోవాలి. శీలత్తినళ్ అంటే ఇదే స్వభావంగా గలది అంటే అట్లా శ్రీకృష్ణుడి విషయాలను చాలా ఇష్టంగా వినటమే స్వభావంగాగలది అన్నమాట. ఎందుకలా అంటున్నారంటే, ఆయన

"సర్వగంధః, సర్వరసః" అని వేదం చెప్తోంది కదా! అంచేత అటువంటివాడితో ఎప్పుడూ కలిసి ఉండి ఆయనని అనుభవిస్తూండటమే ఈమెకి స్వభావమన్న మాట. ఊత్తమూర్ వారి వ్యాఖ్యానంలో శీలత్తినళ్ గనుక ఒకసారికి పదిసారులు వినాలనిపించటాన్ని సూచిస్తోందన్నారు. ఇక ఉత్తమూర్వారు - "మరు పొప్పశిత్తమాతవన్తన్ వాయ్చ్చు వైయుమ్ నాఱ్ఱముమ్ విరుప్పుఱ్ఱు క్కేట్కి న్టేన్ శొల్లాళ్లివెణ్శజ్గే" అన్న కర్పూరంలాంటి శ్రీసూక్తిని సూచిస్తోం దంటారు **వినవుమ్ శీలత్తినళ్ - అటువంటియామె** అద్వితీయురాలుగనుక ఒకసారికి పదిసారులు వినవలెననిపించడాన్ని చెప్తోంది. ***శోలైక్కిళి*** - తోటలోనే దండల కోసం పూవులు లభిస్తాయి. ఆ తోటలోనేవిహరించే చిలుకే కొవ్వైఅనే తీగ తాలూకు రుచినీ, సుగంధాన్నీ తెలుసుకోగలదు. దాన్ని వినిన చిలుకపలుకుల చిన్నదీమె. **తూయ** - పరిశుద్ధుడైన నారాయణుడు. ఆయన పూర్ణుడు. ఎర్రని శ్రీహస్తాలతో ఈమెని పరిగ్రహించడానికి తగినట్టుగా ఉండడంవల్ల ఈమెకూడా పరిశుద్ధమైనదన్నమాట.

(తెన్ తిరుమల్లినాడి) ఈమెకి ఈ స్వభావం ఎలా వచ్చిందీ అంటే ఆ దేశమే అటువంటిదట! కోసలదేశంలో ఉన్నవాళ్ళందరూ చాలా బుద్ధిమంతు లట. అలాగే తిరుమల్లినాడులో ఉన్నవాళ్ళందరూ ఇటువంటి స్వభావంగల వాళ్ళేనట! దక్షిణదిక్కున ఉన్న మల్లెపూల దేశం అన్నమాట. మల్లెపూలదేశం అంటే శ్రీవిల్లిపుత్తూరుఉన్న దేశం అన్నమాట. అందుకే ఆప్రాంతానికి తిరుమల్లి నాడు అని పేరు వచ్చేసింది. ఇక భర్తగారికి ఈమె అంటే ఎంత ఇష్టమో చెప్తున్నారు శెఱ్ఱుళ్గుళ్లల్మేల్ మాలైత్తొడై తెన్నరజ్గర్క్కు ఈయుమ్ మతి ప్పుడైయ శోలైక్కిళి అంటూ. అంటే అందమైన కేశపాశంమీద ఆమె పెట్టుకొని అలంకరించుకున్న పూలదండే రంగనాథుడికి ప్రీతి అన్నమాట. అటువంటి గొప్పతనం కలిగినది ఆమె! అంటున్నారు పిళ్ళైలోకంజీయరు వారు. ఆ పూలదండ వాళ్ళనాయనగారైన పెరియాళ్వారు కట్టిన కదంబ మాలట. ఇక ఊత్తమూర్వారిప్రకారం **శెఱ్ఱుమ్ ఇత్యాదిలో - మాలై అంటే** చక్కగా అమిరియున్నది, **తొడై అంటే కూర్చిన** పూమాల. చెదరకుండా దండ గానే ఉన్నటువంటి పూమాల అనిచెప్పుకోవచ్చు. శ్రీవిల్లిపుత్తూరులో వేంచేసి

యున్న వడపెరుజ్కోయిలుడైయానుకి పెరియాழ்వార్ నిత్యమూ మాలని సమర్పించవచ్చినప్పుడు ఈమె తానుధరించి ఇచ్చినదిగా ప్రసిద్ధమై ఉండగా, "తెన్ అరజ్గనుక్కు ఈయుమ్ మదిప్పు" అని రంగనాథుడికి సమర్పించినట్లు చెప్పడం తగునా అని భయపడనవసరంలేదు. రంగనాథుడూ వటపత్రశాయీ ఇద్దరూ ఒకే ధర్మి(పరమాత్మ)గనుకనూ, శ్రీరంగం పెరియకోయిలయి, మిగతావన్నీ దానికి అంశలుగనుకనూ "అరజ్గన్ పెరియకోయిలుడైయాన్, ఇవనుమ్ పెరుజ్కోయిలుడైయాన్'. వటదళం (మర్రియాకు) కూడా ఉండడం ఒక్కటే విశేషం. కనుక, "అక్కడ పడుక్కొనియున్నమూర్తియే ఈయన" అనే భావంవల్ల కూడా తగియున్నదే. ఇక ఆండాళ్‌తో పెరియాழ்వార్ శ్రీరంగానికి వేంచేసినప్పుడే రంగనాథుడికి ఈమె ధరించినమాలలని సమర్పించియుండ వచ్చును. లేదా, పెరియాழ்వార్లప్రార్థనకి అంగీకరించి రంగమన్నార్ శ్రీవిల్లి పుత్తూర్ వేంచేసి ఆండాళ్‌ని వివాహం చేసుకున్నప్పుడు ఆమె మాలని ధరించి ఆయనకి ఇచ్చియుండవచ్చు. దీనిని తోపించడానికి "తెన్నరజ్గనుక్కు" అన్నది. శ్రీరంగంలో వేంచేసియున్నవాడు దక్షిణానికి వెళ్ళి శ్రీవిల్లిపుత్తూర్ చేరి నప్పుడు ఆయన తెన్నరజ్గన్ అయ్యాడు.

(తెన్నరజ్గరుక్కీయుమ్) ఆనాడు శ్రీరంగనాథుడిని అర్చించటానికి శ్రీరామచంద్రుడూ సీతమ్మతల్లీ తీసుకువచ్చిన బంగారుతామరలను బాగా ఇష్ట పడి అలంకరించుకొనేవారికి ఇచ్చేటటువంటి. అదేమిటి, ఆండాళ్ శ్రీవిల్లి పుత్తూరులోని వటపత్రశాయికికదా పూలమాలలు సమర్పించేది? శ్రీరంగ నాథుడికివ్వటం అనే మాట ఎక్కడినుంచి వచ్చిందీ అంటే, "ఆరామం శూழ்న్ద వరజ్గమ్ - చుట్టూ తోటలుగల శ్రీరంగం" అనీ, "తలై అరజ్గమ్ - ముఖ్యమైన శ్రీరంగం" అనీ అన్నిదివ్యదేశాలనీ శ్రీరంగానికి అవయవాలుగా గలది అనిన్నీ, అన్నిదివ్యదేశాలకీ ప్రధానమైనదిగా ఉండడంవల్లనూ, ఆమె వివాహం చేసు కున్నది శ్రీరంగనాథుడవటంవల్లనూ, ఈదేశం పడుక్కొని ఉన్నస్వామికీ, తనకి తగిన భోగస్థానం అవటంవల్లనూ, ధర్మైక్యంవల్లనూ అంటే శ్రీరంగనాథుడూ, శ్రీమన్నారాయణుడూ ఒకరే అవటంవల్లనూ అట్లా చెప్పటం జరిగిందంటారు. మాలాకారులైన పెరియాழ்వారి కుమార్తె కావటంచేత, "అరజ్గమాలై -

శ్రీరంగానికి ప్రభువు అనిగాని, శ్రీరంగంఅంటే వల్లమాలిన అభిమానం గలవాడు అనిగాని" అనబడిన స్వామికి తగిన దండలను సమర్పించింది. ఇప్పటికీ నంబెరుమాళ్ల ఉత్సవాల్లో ఆరోరోజు ఏనుగుమీద పెరుమాళ్ళు శ్రీవిల్లిపుత్తూరునుంచి వచ్చిన దండలను అలంకరించుకోవటం అలవాటుగా వస్తున్నదే! ఈమె కోరుకున్నదీ అదే! "అజ్గవనోడు శెన్ఱజ్గానైమేల్ -శ్రీరంగానికివెళ్ళి అక్కడ ఆయనతో బాటు ఏనుగెక్కి" అనికదా ఆమె అన్నది!

దక్షిణదేశపు శ్రీరంగనాథుడికి ఇచ్చేటంత గొప్పదనం అంటే "పొజ్గోతమ్ శూழ்న్ద పువనియుమ్ విణ్ణులకుమ్ అజ్గాతుమ్ శోరామే యాళ్కిన్ఱ వెమ్బెరుమాన్ - అలలుగల సముద్రంచేత చుట్టబడి యున్న భూమినీ, ఆకాశలోకాలనీ, అక్కడ ఏదీ అస్తవ్యస్తం కాకుండా పాలిస్తున్నసర్వస్వామికి, నిర్వాహకత్వపు దండంగల శ్రీరంగేశ్వరుడికి తాను పెట్టుకొని ఇచ్చేటటువంటి గొప్పదనంగదా! దీన్నే భట్టరువారు "స్వోచ్ఛిష్టాయాం స్రజి నిగళితం యా బలాత్కృత్య భుజ్క్తే- తాను ధరించినమాలలను ధరించినవానిని బలాత్కారముచేత అనుభవించి" అని సాయించారు. "శూడిక్కళైన్దన శూడుమిత్తొణ్డర్ - పెరుమాళ్ళు ధరించి ఇచ్చిన వాటిని ధరించే భక్తులం మేం అన్నట్టుగా అయింది. అణ్డర్కోన్ అణి యరజ్గన్- బ్రహ్మాండాలన్నిటికీ అధిపతి యైనవాడు, ఆభూషణమైనవాడు అయిన రంగనాథుడు అన్నట్లుగను ఉన్న వాడు చాల గొప్ప ప్రేమికుడు కదా! మదిప్పుడై - శేషభూతులు ఉపయోగిస్తూన్న దాన్ని శేషులు స్వీకరించడం అనేది లేదు. పతిపత్నీభావం ఉన్నప్పుడు శేషభూతయైన పత్ని ఉపయోగించినదానినికూడా పతి తనకోసమని ఉపయోగించుకోవడం ప్రేమాధిక్యదశలో ఉండడాన్ని మనం చూస్తూండడంవల్ల అది వేదలోకసమ్మతమవుతుంది. చిలుకే కొవ్వై (ఒకరకమైన తీగ) తాలూకు రుచినీ, సుగంధాన్నీ తెలుసుకోగలదు. అలాగే నాయనగారి సూక్తులలో ఉన్నమాధుర్యాన్ని గ్రహించిన చిలుకపలుకుల చిన్నదీమె. (మతిప్పుడై శోలైక్కిళి) "పెరియాழ்వారుల కుమార్తె" అనే గౌరవం ఉన్న చిలుకవంటిదట. ఈమెకూడా అలాంటి గోపికను పిలవటానికి

"ఎల్లే, ఇళఙ్గిళియే - ఏమే, లేతచిలుకా" అనేకదా పాడింది! పెరియాழ்వారు తేనె, పాలు, అమృతంగా ఉన్నటువంటి శ్రియఃపతినామాలతోటే పెంచిన చిలుక ఆండాళంటున్నారు. స్వామి పరత్వాన్నిచెప్పేమాటలని ఆమెకి నేర్పిస్తూ పెంచారుట మరి. పెంచి ఉద్ధరిస్తున్నవారి కాళ్ళమీద పడి దణ్ణం పెట్టే చిలుకగా పెరిగిందిమరి. "శుకతాతమ్" అన్నట్లుగా పెంచినవారిని మించిపోయిన శుకమైందికదా! (శోలైక్కిళి) ఆழ்వారుల ఆశ్రమంలో పెరిగిన చిలుక. అంటే స్వాభిమానం అసలు లేకుండా పెంచారనిపిస్తోంది.

(అవళ్ తూయనఱ్పాదమ్) ఇటువంటి పిల్ల అయి పావనత్వం, భోగ్యత్వం ఉన్న ఆమెయొక్క శ్రీపాదాలు. **తూయ** - నారాయణుడు పూర్ణుడు. వివాహప్రక్రియలో అమ్మి మిదత్తల్ అని ఒక అంశం ఉన్నది. అందులో భర్త భార్యకాలిబొటనవ్రేలు తనచేతులతోపట్టుకొని సన్నికల్లుమీద ఏడు అడుగులు భార్యచేతవేయిస్తాడు. అట్లాగ స్వామి ఎర్రని శ్రీహస్తాలతో ఆమెపాదాలని గ్రహించడానికి తగినట్టుగా ఉండడంవల్ల ఈ పాదాలు పరిశుద్ధమైనవి. "అల్లి యమ్ పూమలర్కోతా యడిపణిన్దేన్ - అందమైన తామరపూవువంటి గోదాదేవియొక్క శ్రీపాదాలకి కైంకర్యం చేస్తాను" అనిన్నీ, "శెమ్మైయుడైయ తిరుక్కైయాల్ తాళ్ పఱ్ఱి- నవకంఉన్న శ్రీహస్తాలతో పాదాలు పట్టి" అనిన్నీ శేషము, శేషియైన ఆ మిధునానికి తమతమ స్వరూపాలకి తగినట్లుగా దిగే రేవుకదా శ్రీపాదాలు. ఆ శ్రీపాదాలని చేరటమే మంచిపని. "పాడకక్కాలిణైతానే పరమపదమ్ తరుమే - పాడకం అనే పాదాభరణాలని ధరించిన పాదద్వంద్వమే పరమపదాన్ని ఇస్తుందే" ఆ శ్రీపాదాలు మనం ఇక్కడున్నప్పుడు మనకి రక్షకమై పరమపదానికి వెళుతున్నపుడు దారిలో రక్షకమై, అక్కడికి చేరినతరువాత కైంకర్యం చేసేటప్పుడు రక్షకమై, ఆ కైంకర్యాన్ని ఇంకా పెంచటంలో సహాయకారియై ఇలా ఎన్నో విధాలుగా మనకి రక్షకంగా ఉంటుందంటారు పిళ్ళైలోకం జీయరు వారు. "పణ్డేనమాయ్ ఉలకై - తిరువడియే తుణైయల్లాల్ తుణైయిలేన్" (తి.మొ.7-4-6) అన్నట్లుగా ఈమెకూడా భూదేవికి బంగారుతల్లేగదా! అందుచేతనే అందమైన శ్రీపాదాలలాగనే భూమాతకి బంగారుతల్లియైన

ఆండాళ్ శ్రీపాదాలుకూడా మనకి ప్రాప్తములే అని నిశ్చయం అయింది.

ఆణ్డాళ్ తిరువడికళే శరణమ్.

నాయ్చ్చియార్ తిరుమొழ్ఙి తనియన్ వ్యాఖ్యానమ్ సమాప్తము.

*****

శ్రీమతే రామానుజాయ నమః

ఆణ్డాళ్ సాయించిన

నాయ్చ్చియార్ తిరుమొழ్ఙికి

పెరియవాచ్చాన్పిళ్ళై సాయించినవ్యాఖ్యానం, ఉత్తమూర్

వీరరాఘవాచార్యస్వామి సాయించిన వ్యాఖ్యానం,

అణ్ణంగరాచార్యస్వామివారు సాయించిన వ్యాఖ్యానాలను ఆధారంగా

చేసికొని వ్రాయబడిన ఆంధ్రవ్యాఖ్యానము.

అవతారిక.

మార్గశీర్షవ్రతం స్నానవ్రతం. దానిని అనుష్ఠించడానికి వెళ్తున్న గోపయువతులు కృష్ణుడిని చేరి, ఆయనకి కైంకర్యం చేసి, "ఎఱ్ఱైక్కుమ్ ఏழ్ఏழ్ పిఱవిక్కుమ్ ఉన్దన్నోడు ఉఱ్ఱోమే యావోమ్ ఉనక్కే నామ్ ఆట్చెయ్వోమ్" అని విన్నపించడాన్ని చెప్పే రీతిలోనే మార్గశీర్షమాసంలోనే కృష్ణుడితో ఈవిధంగా విన్నపించడాన్ని తిరుప్పావైలో మనకి తెలియజేసింది. ఈవిషయాన్నే ఇక్కడకూడా (6-8)లో "ఇమ్మైక్కుమ్ ఏழ్ఏழ్ పిఱవిక్కుమ్ పఱ్ఱావాన్ నమ్మై యుడయవన్ నారాయణన్ నమ్బి" అని సాయించింది. లోకంలో పురుషులకీ, స్త్రీలకీ, వాళ్ళల్లోనూ కన్యకలకీ స్త్రీత్వానికి తగినట్టుగా పురుషులని వివాహంచేసుకొన్న స్త్రీలకీ, అందరికీకూడా, తమ స్వామికి కైంకర్యం చెయ్యడం అనేది సామాన్యంగనుక, ఈవిధంగా సర్వేశ్వరుడికి అంతరంగకైంకర్యంచెయ్యడం అనే ఈమాటలవల్ల ఆండాళుకి కృష్ణుడే

భర్తకావాలి అనే మనోనిశ్చయం ఉన్నట్లు తెలుపుతోంది. "మఱ్ఱై నమ్ కామజ్గళ్ మాఱ్ఱు" అనడంవల్ల కృష్ణుడే భర్తగా కావాలి అనే నిశ్చయాన్ని చెప్పినట్లవదు. ఎవరు భర్తైనా, భర్త లభించకపోయినా ఎప్పుడూ ఏఒక్క ఇతరవాంఛనీ కోరకుండా ఉండడమే చెప్పినట్లవుతుంది. శ్రీమద్భాగవతం మొదలైనవాటిలో చెప్పినట్లుగా ఆయననే భర్తగా గోపికలు వరించి నోము నాచరించడం తిరుప్పావైలో సాయించలేదు. కనుక వెనుక చేసిన ప్రపత్తి మాత్రంతో ఈఫలం సిద్ధించసాధ్యం కాదుగనుక, దీన్ని మరోవిధంగా పొందడానికి ప్రయత్నించింది అని చెప్పుకోవాలి. అలా కానినాడు ప్రపత్తి కూడా ఫలించకుండా ఇతరధర్మాలని ఆచరించిందన్నట్లు అవుతుంది. ఇంత ప్రయత్నం ఆండాళ్ చెయ్యడమంతా ఇక్కడ నాచ్చియార్తిరుమొழிలో స్పష్ట మవుతోంది.

మార్గழிమాసం(మార్గశీర్షమాసం) గడిచిపోయి తై(పుష్య)మాసం ప్రారంభంలోనే కామదేవార్చన చెయ్యడానికి ప్రారంభించిన ఈమె, మళ్ళీ వర్షకాలం దాటిపోయేదాకా కృష్ణుడివిషయంలోపడిన అవస్థలుకూడా, మధ్యని స్వప్నంలో ఆయనని వివాహమాడడం, చివరిగా ఆయనని బృందావనంలో చూడడంవంటివి ఇక్కడ చక్కగా కనపడుతాయి. వరుసగా చెప్పబడిన విషయాలు ఏవి అంటే, 1. కామదేవుడిని అర్థించడం, 2. బొమ్మరిల్లు చెరప వద్దని బతిమాలడం, 3. వస్త్రాలని ఇయ్యవలెనని గోపికలు ప్రార్థించడం, 4. సంశ్లేషాన్ని పోగొట్టకోవడం, 5. కోకిలని ప్రార్థించడం, 6.స్వప్నవిషయం చెప్పడం, 7. శంఖాన్ని వినడం, 8. మేఘాలని దూతలుగా ప్రేషణం, 9. వర్ష కాలంలో కనపడినవాటితో సుందరుడిని తల్చుకొని తానుపడుతున్నపాట్లని చెప్పడం, 10.పూలచెట్లుమొదలైనవాటితోచెప్పుకొని చివరిసారిగా తేరు కోవటం, 11. తల్లులకి తనవిషయాన్ని చెప్పుకోవడం, 12. కృష్ణుడితో తనను చేర్చవలసిందని ప్రార్థించడం. 13. కృష్ణుడివస్తువులతో తాను కృశించిపోతున్న విషయం చెప్పి తనని కృష్ణుడితో చేర్చమని ప్రార్థించడం, 14. కృష్ణుడిని పొంది, సేవించి ఆనందించడం.

పుణ్ణియమ్ నాముడైయోమ్ అంటూ ఆండాళ్ తల్లి వెనుక ప్రాపకాన్ని

స్వీకరించి "ఉనక్కే నామాట్చెయ్వోమ్ - నీకే కైంకర్యమును మేం చెయ్యాలి" అంటూ తమకు కావలసిన ప్రాప్యాన్నికూడా నిష్కర్షగా చెప్పిందికదా! అటువంటి ప్రతిపత్తియే జీవుడికి కావలసింది. ఈమెకి ఏమి లోటులేకుండా ఉన్నది. కృష్ణుడి మీది అభినివేశం కట్టలు త్రెంచుకొని ప్రవహిస్తోంది. ఆ తరువాత, అభినివేశానికి తగినట్లుగా ఆమెకి కావలసిన కృష్ణసమాగమం లభించలేదు. అలా ప్రాప్యం పొందటంలో ఆలస్యానికి ఈమెలో ఏమైనా కొరతగాని ఉండి ఉంటే, ఆ కొరత తీరితేగాని ప్రాప్యం లభించదు అనుకొని సహించి ఉండవచ్చును. కాని అలాంటిదేమీ ఈమెలో లేదాయె. ఇక తాను చేబట్టిన సాధనమూ, ఫలాన్ని తప్పకుండా పొందించేదే. ఇలా అన్నీ ఉన్నా తనకు కావలసినది లభించకపోతే యుక్తాయుక్తాలని ఆలోచించుకోగల శక్తికాస్తా పోయేటంతగా ఆండాళ్ బాగా కలతచెందింది. తనకు కావలసిన స్వామితో కలవటం అనేది లేక విరహవేదనతో బాధపడుతున్నవాళ్ళు తిరిగి తమ ప్రియుడితో కలయికకోసం ప్రణయకోపంతో మడలెత్తడం అనేచర్యకి దిగినట్లుగా విడిపోయినవాళ్ళని కలపటానికే ఉన్నట్టుగా నున్న వాడొక్కడే ఇంక మిగిలిఉన్న ఆశ అని కామదేవుడిని ఆశ్రయించి తనకు కావలసిన ప్రియసమాగమాన్ని పొందటానికి సిద్ధపడింది.

ఇలా దేవతాంతరాలని ఆశ్రయించడం ఎవరైనా చేశారా ఇదివరకు అంటే రామచంద్రుడిని తప్ప వేరొకదానినే ఎరగని అయోధ్యాపురవాసు లందరూ ఆ రామచంద్రుడికి క్షేమం జరగాలని భావించి "సర్వాన్ దేవాన్ నమస్యంతి" అని చెప్పినట్లు అందరు దేవతలకాళ్లకీ మొక్కేరుకదా! ఈ రామచంద్రుడే పరమపదానికి తాను అవతారసమాప్తసమయంలో వెళ్తూ ఆంజనేయుడిని నువ్వుకూడా పరమపదానికిరావయ్యా అంటే నా రాముడిగానే నేను ఆరాధించే మూర్తి ఉండాలిగాని పరమపదంలో ఉన్న నారాయణమూర్తి కాదు అని అంతగా రామచంద్రుడినే సర్వస్వముగా భావించిన హనుమ ఆనాడు "నమోస్తు వాచస్పతయే" అంటూ ప్రార్థించేడే! ఇప్పుడు, మనం చెయ్యవలసినది సర్వేశ్వరుడినే ప్రాప్యంగానూ, ప్రాపకంగానూ స్వీకరించటం, చెయ్యకూడనిది సర్వేశ్వరుడికంటె భిన్నమైన ప్రాప్యప్రాపకాభాసాలనుంచి

తప్పించుకోవటం అనే విచక్షణాజ్ఞానాన్నికూస్తా కలతచెంది పోగొట్టుకొన్న వాళ్ళు చేసే పనిలా ఉన్నది కదా! ఇది ఎలా ఉందంటే "యయౌ చ కాచిత్ ప్రేమాన్ధా" అని ఆవస్తువుమీదుండే ప్రేమవల్ల వ్యవహరించేతీరిది అన్నమాట. "రజో రాగాత్మకం విద్ధి" అనిచెప్పినట్లు సత్త్వగుణనిష్ఠులైన సాత్త్వికులతో కలిసి భగవంతుడినే ఆశ్రయించాల్సి ఉండగా, మహాసాత్త్వికులైన పెరియాழ்వారులు పెంచినపిల్ల ఇట్లా రజోగుణప్రధానమైన దేవత కాళ్ళమీదపడటం ఎట్లాజరిగింది? ఇది ప్రపన్నజీవుడికి తగినదికాదుగదా! ఈమె బుద్ధిపూర్వకంగా ఆశ్రయించిందా? అంటే, లేదు, ఆయనని ఘటకుడుగానే ఆశ్రయించిందన్నమాట. సర్వేశ్వరుడిని వేగంగా పొందాలనే ఆతురతతో కామదేవుడిని ఘటకుడిగా ఆశ్రయించింది అంటే, "మత్తనన్నఱుమలర్ మురుక్కమలర్ కొణ్డు" అంటూ మత్తునీ, మదాన్నీ కలిగించే పదార్థాలతో ఎందుకు శుశ్రూష చేసింది అంటే, అదికూడా ప్రాప్య- త్వరచేతనే అని సాయించేరు. అనపాయిని అయిన సీతాపిరాట్టి పెరుమాళ్లతో నిత్యమూ సంశ్లేషించి ఉండటానికని "సర్వాన్ దేవాన్ నమస్యన్తి" అన్నట్లుగా అందరి దేవతలనీ ప్రార్థించినట్లుగానూ, ఈమెకి ప్రాచార్యులైన నమ్మాழ்వారు "తెయ్వఙ్గాళ్ - ఓ దేవతలారా" అని దేవతలని ముందుంచుకొన్నట్లుగా, ఈమెకూడా అలసిపోయి, అంతగా కలతచెందిందన్న మాట. ఇలా కలతచెందినదై విడిపోయిన ప్రేమికులని కలిపేవాడు అనిప్రసిద్ధి ఉడడంచేత కాముడిని ఆశ్రయించటం చేస్తోంది. తన శరీరాన్నికూడా నశింపచేసుకొని ప్రేమికులని చేరుస్తున్నాడు కామదేవుడే కదా! ఈమెయొక్క ప్రాప్యత్వర ఎంతగా ముదిరిందో దీన్నిబట్టే మనకి తెలుస్తోంది. అంటే, పెరియాழ்వారు "ఒరు కరుముకై మొట్టాకిలుమ్ వడపెరుఙ్గోయిలుడైయానుడైయ తిరుక్కుழలిలే వెడిక్కవేణుమ్ - ఒక సంపెంగమొగ్గైనా శ్రీవటపత్రశాయికేశాలలో వికసించాలి" అని సంపెంగలతో శుశ్రూష చేస్తుండేవారట. ఈమె ప్రాప్యత్వర ఎలా ఉందంటే - "కామన్ కాలిల్ ఒరు మదమత్తమలరాకిలు మ్మురుక్కమ్ మొట్టాకిలుమ్ వెడిక్కవేణుమ్ - కామదేవుడి కాళ్ళమీద ఒక ఉమ్మెత్తపువ్వో, పిచ్చిమొక్కమొగ్గని సమర్పించినా ఆయన ముఖం వికసిస్తుందికదా అంచేత ఎలా చూసినా కామదేవుడిని ఆశ్రయిస్తే

తప్పకుండా ప్రియసమాగమం కలుగుతుంది" అని ఆ ఉమ్మెత్తపూలతో, మురుక్కంపూలతో కాముడిని అర్చించుతోంది. ఘటకులకేది ఆనందం కలిగిస్తుందో దాన్ని వెతికైనాతెచ్చి సమర్పించాలిగదా! అంటారు పెరియ వాచ్చాన్పిళ్లై.

ఇక ఉత్తమూర్వారు దీనినిగురించి ఏమంటున్నారో చూద్దాం.

ఈమె, మన్మధపూజచేసి మొదటి తిరుమొழிలో చోటు చేసుకున్నది. ఈవ్రతం తై(పుష్య)మాసంనించీ పంగుని(ఫాల్గుణ)మాసంవరకూ నడిచేదని తైయొరు తిజ్గళుమ్ (1-1), వైగల్ తెరువిడై(1-6) పాశురాలవల్ల తెలుస్తుంది. ఈవ్రతంలో నేలమీద దీపాలు పెట్టడం, ఇసుకతో బొమ్మరిళ్ళు కట్టి వీధులని అలంకరించడం, తెల్లవారకముందు స్నానాలు చెయ్యడం, భోగిమంటలు వెయ్యడం, మూడుపూటలా పువ్వులతో పూజించడం, గోడమీద పేర్లురాసి చేపలు, గుర్రాలు వంటివాటిని వాటికిసూచకాలుగా భావించి, ధాన్యం, చెరుకుగడలు, బెల్లపు దిమ్మలు వంటివాటిని నైవేద్యం సమర్పించడం మూడుపూటలా పెద్దలతో గడపడం వంటివాటిని చేస్తారు.

పరమైకాంతియైన పెరియాழ்వారి సంతతి అయిన ఆండాళ్ కామ దేవార్చన చెయ్యడం తగునా? అనే ప్రశ్నకి కొంతమంది చెప్పే సమాధానం - అయోధ్యలో ఉన్నవాళ్ళు "సర్వానా దేవాన్ నమస్యన్తి రామస్యార్థే" అని రాముడికి శుభాలు కలగాలని సమస్తదేవతలనీ కొలిచేరనీ, హనుమ "నమోస్తు వాచస్పతయే సవజ్రిణే" అన్నట్టుగా బృహస్పతి, ఇంద్రుడు మొదలైనవాళ్ళని ప్రార్థించేడుగదా అనీ, ఆవిధంగానే ఈమెకూడా చేసింది అని. విశ్లేష దుఃఖంవల్ల వచ్చిన కలతచేత కృత్యాకృత్యవివేకం లేకుండా ఈవిధంగా ఆచరించింది అని. ఇదికూడా, సర్వేశ్వరుడిసమృద్ధికోసమే చెయ్యబడడంవల్ల దేవతాంతరభజనం అనే దోషం లేదు అనికూడా చెప్తారు. మరికొంతమంది, "ప్రాప్యాన్ని తొందరగా పొందాలనే ప్రాప్యత్వరచేతనే చేసినది ఇది అనిన్నీ, సిద్ధోపాయమైన సర్వేశ్వరుడివల్ల ప్రాప్యం సిద్ధమై యుండగా, ఈమె ఉపాయంగా చేసినది కాదు, ఇది కైంకర్యంతో సమానమైనదై ఉపేయంలోనే

చేరేదే అంటూ ఒకదానితో ఒకటి విరోధించే విధంగా చెప్తున్నారు. మోక్షం వంటి ఫలంకోసం దేవతాంతరభజనం చేస్తే, ఈమె వివేకంలేకుండా అనుష్ఠించినట్లుగా ఎందుకు తీసుకోవాలి? సర్వేశ్వరుడు తనని వివాహం చేసుకొనవలెను అని తొందరగా అది జరగాలని కాంక్షిస్తూ చేసినదాన్ని ఉపాయంగా చెయ్యలేదు అని ఎలా అనుకోవడం?

ఇక్కడ సూక్ష్మంగా ఇలాచెప్పవచ్చు- రామభక్తులంటూ రామాయణంలో చెప్పబడిన అందరూ పరమైకాంతులని చెప్పసాధ్యంగాదు. పరమైకాంతులు కానివాళ్ళకిగూడా సర్వేశ్వరుడు తనమీద ఉన్న భక్తికి సంతోషించి గొప్పఫలాలని ఇస్తాడనడానికి ఉదాహరణలు ఇతిహాసపురాణాల్లో అడుగడుక్కీ కనిపిస్తూనే ఉన్నాయి. దేవతాంతరాలకి నమస్కరించేవాళ్ళు వ్యక్తంగా తేలినప్పుడు, వాళ్ళకి పరమైకాంతులుగాచూపించి ఆండాళ్‌ని కూడా ఆకోవలోకి చేర్చడం దేనికి? "నాన్యం దేవం నమస్కుర్యాత్ విష్ణు-పాదాబ్జసంశ్రయః" అని ఇతరదేవతలని నమస్కరించకూడదు అంటూంటే, భగవానుడి సమృద్ధికోసమని నమస్కరించడంలో దోషంలేదని మనం ఇవాళ చెప్తే ఇది కుతర్కంతో చేసే కల్పనే అవుతుంది. సర్వేశ్వరుడికి కోవెల కట్టడం మొదలైన కైంకర్యాలు బాగా చెయ్యాలి అని శివాలయాలు మొదలైనవాటిలో ప్రవేశించి సేవించుకోవడంలో తప్పులేదని చెప్పే ప్రామాణికులు చెప్తున్నారా? రాముడై అవతరించినపుడు మనుష్యభావంతో ఉండడంవల్ల వారికి పరత్వం తక్కువగా ఎన్నోచోట్ల గమనించి వారు దేవతాంతరాలని కొలిచేరనుకున్నా, ఆండాళ్ పిరాట్టికానంతమాత్రంచేత ఏఅవతారంలోనున్న సర్వేశ్వరుడికి ఏమి తక్కువైందని ఈమె భావించి భయపడి దేవతాంతరభజనం చేసినట్లు? తన ప్రయోజనంకోసం చేసిందంటే, అది యుక్తమేనా? పరమైకాంతులుగా ఉన్న వారు భగవద్భాగవతసమృద్ధి, జ్ఞానం, భక్తి మొదలైన కొన్ని ప్రయోజనాలు తప్ప, ఇతరఫలాలని కోరరు. వాటినికూడా సర్వేశ్వరుడినో, ఆప్తులైన నిత్యసూరులువంటివారినో ప్రార్థిస్తారు తప్ప, అనాప్తులైన దేవతాంతరాల నుండి కోరకూడదని పాంచరాత్రం మొదలైన ప్రమాణాల్లో ఉండడాన్ని మన పూర్వాచార్యులు సాయించేయున్నారు.

శాస్త్రం ఉండడం యథార్థం. వ్యామోహం అధికమైనపుడు శాస్త్ర పరామర్శకి అవకాశం రాదు. ఆవ్యామోహం లోకవిషయాల్లో కూడదు. ఉత్కృష్టమైన పురుషార్థమైన సర్వేశ్వరుడి విషయంలోనైతే ప్రశంసించ తగినది. అటువంటి వ్యామోహంవల్లనే శాస్త్రంలో చెప్పిన హద్దులని మీరి ఏవో కొన్ని కార్యాలు చెయ్యబడ్డా, సర్వేశ్వరుడు అకృత్యం చేసేరని తలంచి అసహ్యించుకోకుండా దానికి కారణమైన తనవిషయంలోని వ్యామోహాన్ని చూసి, ఆనందిస్తాడు అంటే, దీనివల్ల ఏమిటి చెప్పినట్లు? అధర్మమైనప్పటికీ, సర్వేశ్వరుడు సహిస్తాడనిన్నీ, నిజంగా ఇది చెయ్యతగిన ధర్మం కాదనిన్నీ, ఇంతవ్యామోహం ఉన్నవాళ్ళే తొందరగా సర్వేశ్వరుడివిషయంలో తాము పొందవలసిన ప్రాప్యాన్ని పొందడానికి వివేకంతో ఇతరోపాయాన్ని అనుష్ఠిస్తే, అది ఎంతో సంతోషించవలసినదే అని చెప్పినట్టు కాదా? కనుక, వ్యామోహాన్నిమాత్రం చూసి ప్రశంసించడమే తప్ప వేరుగతిలేక చేసిన కార్యాన్ని మంచిదిగానే భావించకూడదని చెప్పినట్టన్నమాట. పట్టమహిషిగా ఉన్నస్త్రీ డబ్బుపిచ్చితో మహారాజుగారి ఖజానాకి డబ్బుసంపాదించడంలో మునిగిపోతే అది రాజుగారికి ఆనందాన్ని కలిగిస్తుందా? అలాగే సర్వేశ్వరుడు కూడా, దీనికి ఇష్టపడడనేది చెప్పవలసినదే. కనుక, ఏకారణంచేతా కూడా, రెప్పపాటుకాలంకూడా ఇతరులకి కైంకర్యం చెయ్యడాన్ని సర్వేశ్వరుడు సహించడు.

పైగా, మార్గశీర్షవ్రతం అని గోపకన్యలు చేసినది దేవతాంతరానికి అర్చనే అయినట్లైతే అది తగనిదేనని నిశ్చయించి, ఆనీరాట్టాన్ని తగినపద్ధతిలో "నారాయణనే నమక్కే పఱై తరువాన్", "ఎత్తైక్కుమే పిఱవిక్కుం ఉన్దన్నోడు ఉற்றோమే యావోమ్ ఉనక్కే నామాట్చెయ్‌వోమ్" మత్తై నం కామంగళ్ మాత్తు" అని మొదటినాడు ఉపదేశించిన ఆండాళ్ మర్నాడే తనస్థితిని మరిచి పోయి, వెనక చెప్పినదానికి వ్యతిరేకంగా తానుకూడా అనుష్ఠించి తన అనుష్ఠానవైశిష్ట్యాన్ని, గంగలో కలిపేస్తుందని చెప్పుకోవడానికి కూడా తగనిది. అందుకే, శ్రీవేదాంతదేశికులు 'నాచ్చియారు కృష్ణుడిని పొందడంకోసం చేసిన కామదేవార్చన శృంగారసమాధ్యనుగుణకృష్ణరూపాంతరవిషయం" అని

దేవతాంతరార్చన కాలేదని నిర్వహించాలని భావించి సాయించేరు. దీని భావం ఏమిటంటే,

ఆழ்వార్లూ, ఇతర భక్తులూ సర్వేశ్వరుడిని పొందాలి అని భావించి నటువంటిది కాదు ఆండాళ్ భావన. ఈమె ఆయనని నాయకుడిగా వరించినది. కల్యాణం చేసుకోవాలని కోరింది. స్త్రీగా పుట్టిన ఆడది కాలప్రవాహంలో ఒకరిని వివాహం చేసుకోవాలని శాస్త్రాలు విధిస్తున్నాయి. పురుషుడికి ఉపనయనం లాగ, స్త్రీకి వివాహం ముఖ్యమైనది ఆర్తప్రపన్నులై మరుక్షణమే మోక్షం అనుభవించాలనకుండా ఈశరీరం ఉన్నంతవరకూ లోకంలో జీవించా లనుకునేవాళ్ళు ఆయాకాలానికి తగినట్లుగా ఆశ్రమధర్మాలని అనుసరించడం ఆవశ్యకం. కనుకనే, ప్రపన్నులైఉన్నప్పటికీ, పురుషులు కూడా వివాహానికి తగిన వయస్సులో వివాహం చేసుకోవడం కేవలం కామ్యం కాదంటే, స్త్రీల విషయంలో వేరేచెప్పాలా? సదాచారసంపన్నులైన పెరియాழ்వారికుమార్తెగా అవతరించినామె వివాహానికి భయపడితే బంధువులూ, సన్నిహితులూ అంగీ కరిస్తారా, ఊరుకుంటారా? శాస్త్రాన్ని మీరి అధికారం పొందకుండా ఉన్న ఈమె చేసే కైంకర్యాలని వడపెరుంకోయిలుడైయాన్ వంటి సర్వేశ్వరుడు ఆనందిస్తాడా? పదిసంవత్సరాలవయసు రాకుండానే యుక్తకాలంలో తనకి సర్వేశ్వరుడితో వివాహం కుదరడానికి శ్రమించి, పుష్పవతికావడానికి పూర్వం పరమపురుషుడిని పొందాలి అని ఆండాళ్ తొందరపడింది. 'కొజ్గై కిళర్న్దు కుమైత్తు కుదుగలిత్తావియై యాకులం శెయ్యుమ్" (5-7) ఇత్యాదులతో వివాహం జరగడానికి పూర్వమే పుష్పవతియైనట్లుగా కల్పించడానికి కారణం ఏమీ లేదు. స్తనోద్భవం సామాన్యంగా పుష్పవతి అవడానికి పూర్వం జరిగేదే. పదిహేను, పదహారు సంవత్సరాలవయసు వచ్చినా, పరువం పొందని పిల్లలు ఎంతోమంది ఉండడాన్ని మనం చూస్తున్నాం. ఈవిధంగా తొందరపడ్డ ఈమె, కాలం గడిచిపోతే ఎదురయ్యే దోషానికి తట్టుకోలేకపోతే ఏంచెయ్యాలి అని ఆలోచించింది. ఇన్నాళ్ళు ఈమె పట్టుపట్టుకు కూర్చొని ఎవరినీ వివాహం చేసుకుందికి సిద్ధపడకపోవడాన్ని ఎంతోమంది తప్పు పట్టడం కూడా ఉండె ననవచ్చు.

నాడుమూరుమ్ అఱియవేపోయ్ నల్ల తుழாయలఙ్గల్
శూడి నారణన్ పోమిడమెల్లామ్ శోదిత్తుழுదరుగిన్డ్రాళ్
కేడు వేణ్డుగిన్డ్రార్ పలరుళర్ కేశవనోడివళై
ప్పాడుకావలిడుమెన్డ్రెన్డ్రు పార్ తడుమాఱుగిన్డ్రదే" (పెరియా. 3-7-5)

అన్న పాశురంలో ఈవిషయం గమనించవచ్చు. కనుక, ఇతరుల అభి ప్రాయానికి సమ్మతించి, ఎవరో ఒకమనుష్యుడితో చేరిపోవడం సహించలేక పోవటంచేత అక్కడ సర్వేశ్వరుడిని పొందడంకోసం, వయస్సుదాటిపోయిన తర్వాత వివాహం జరగడం అనే దోషంరాకుండాఉండడంకోసం ఒకవ్రతాన్ని అనుష్ఠించాలి అనే నిశ్చయానికి వచ్చింది. యుక్తవయస్సు వచ్చేస్తుంది అని భయపడ్డవాళ్ళు చెయ్యవలసినదిగా అనంగవ్రతమని ఒకటి ఉన్నదని తెలిసింది. అంచేత ఇది పుత్రజననమైనప్పుడు చేసే జాతేష్ఠి అనే వైశ్వానర యాగంవంటి నైమిత్తికమైనది, కోరినఫలాన్నిచ్చేదీ అయినది. "ప్రత్యవాయ పరీహారే ఫలాన్తరసమన్వితే, తత్రసమ్వళితం ప్రాహురధికారం విచక్షణాః" అని చెప్పినట్లుగా, ఇది దోషాన్ని అడ్డుకొని, దానికారణంగా వరుడిని పొందడానికి ఉపాయమై ఉన్నది. దోషాన్ని అడ్డుకునే కార్యం అంటే, తప్పకుండా చెయ్య వలసిన నైమిత్తికకర్మగనుక, దానిని ఘనంగా చెయ్యడానికి తాను తగినశక్తి గలదిగనుకనూ, ఆండాళ్ అనంగవ్రతం అనుష్ఠించింది. పరమైకాంతిగా ఉన్నవాళ్ళు నిత్యనైమిత్తికాలకి బాహ్యమైన కామ్యకర్మలని చెయ్యడం తగక పోయినా, నైమిత్తికమైనదీనిని చెయ్యాలిగనుక దానిని తనకున్న తత్త్వజ్ఞాన స్థితికి విరోధంరాకుండా, దేవతాంతరార్చనగా కాకుండా, సర్వేశ్వరుడి అర్చన గానే చేసింది. ఆవిధంగా చెయ్యడానికి రెండు మార్గాలున్నాయి. ఒకటి - దేవతాంతరాన్ని పూర్తిగా వదిలేసి, "సాక్షాదప్యవిరోధం జైమినిః" అన్నట్లుగా అనంగుడు, కామదేవుడు, మన్మధుడు అన్న పదాలకి సర్వేశ్వరుడినే ముఖ్యార్థంగా తీసుకొని చెయ్యడం; మరొకటి - దేవతాంతరాన్ని దాని శబ్దార్థాన్నే పట్టుకొని కూచోకుండా, ఆశబ్దవాచ్యదేవతకి అంతర్యామిగా ఉన్న సర్వేశ్వరుడినే ఆపదానికి నిజమైన అర్థంగా భావించి ఆసర్వేశ్వరుడిని అర్చించడం. ఈరెండువిధాల్లోనూ పారమైకాన్త్యానికి విరోధం లేదు. ఇందులో

మొదటిమార్గం కావాలనుకుంటే స్వీకరించవచ్చు. లేదు అలాకాదనుకుంటే, రెండోమార్గాన్ని అనుసరించవచ్చు. ఈవిధంగా భగవదారాధన అన్నట్లైతే, ఆ భగవద్రూపమైనది ఇప్పుడు కోరబడే ఫలానికి తగినట్టుగా ఉండాలిగనుక, "శృంగారసమాధ్యనుగుణ" అని శ్రీవేదాంతదేశికులవారు అన్నారు. కృష్ణుడిని భర్తగా పొందడానికి నోమునోచడానికి గోపకన్యలు నోమునడిపించడం ఆయనకే అప్పచెప్పినట్లుగా మార్గశీర్షమాహాత్మ్యగ్రంధంలో చెప్పబడిందని తిరుప్పావై- వ్యాఖ్యానాల్లో చెప్పబడింది. ఆవిధంగానే ఆండాళ్కూడా కృష్ణ రూపాన్నే ఇప్పుడు అర్చించియుండవచ్చునుగనుక, "శృంగారసమాధ్యను-గుణ కృష్ణరూపాంతరవిషయమ్" అని సాయించడం ఉచితమైనదే. సంతాన గోపాలుడన్నట్లుగా, మదనగోపాలుడన్న కృష్ణరూపంకూడా ప్రసిద్ధమైనదే కదా!

దీనికి మరోవిధమైన భావంకూడా చెప్పుకోవచ్చు. అదేమిటంటే, పెరియవాచ్చాన్పిళ్ళైవారు మొదట దేవతాంతరనమస్కారాన్ని రామాయణా దులతో పోల్చి చెప్పి, తరువాత "ఉన్నైయుమ్ ఉమ్బియుమ్ తొఝుదేన్" అన్నచోట 'ఉమ్బియావాన్ కామన్తమ్బి శామన్" (సోదరుడంటే కాముడి తమ్ముడు శ్యాముడు) అని అన్నారు. దాన్ననుసరించి, శ్యాముడు అన్నవాడు సాంబుడైనట్లుగా అతనికి అన్నగా మన్మధాంశమైనవాడిగా ప్రసిద్ధుడైన ప్రద్యుమ్నుడు ఇక్కడ కామదేవుడని సాయించేరు. భగవానుడు వాసుదేవ సంకర్షణప్రద్యుమ్నరూపాలలో వ్యూహావతారాలనెత్తినవాడే. ఈ అవతారంలో కూడా, బలరాముడికి సంకర్షణుడనీ, తనకి వాసుదేవుడనీ తన కుమారుడికి ప్రద్యుమ్నుడనీ తన మనవడికి అనిరుద్ధుడనీ ఉన్నపేర్లనిబట్టి, ఈ నలుగురు మూర్తులూ నాలుగు వ్యూహమూర్తుల అంశావతారాలని చెప్పేరన్నా యుక్త మైనదే. ఇలా మన్మధాంశసంభూతుడిలో తాను ఆవేశించడాన్ని తోపించటం చేత "శృంగారసమాధ్యనుగుణకృష్ణరూపం" అనడంవల్ల ప్రద్యుమ్నరూపంలో ఉన్న భగవద్రూపాన్ని చెప్పుకోవచ్చు. "కామదేవః కామపాలః కామీ" అని సహస్రనామస్తోత్రంలో కామదేవపదంకూడా భగవానుడి నామంగా చెప్ప బడిందని గమనించతగినది. " కామ=" అన్న పేరుకి భాష్యం చెప్పేటప్పుడు,

ఈయనగుణములలో ఒకగుణబిందువుని పొందే మదనుడుకూడా లోకాన్ని సమ్మోహింపజేస్తాడని భట్టరువారుకూడా సాయించేరు. అంచేత, కామదేవా అని భగవానుడినే చెప్పుతోందనవచ్చు. అనంగదేవా అన్నదికూడా అనంగుడికి దేవుడైనవాడా అనే అర్థాన్నే ఇస్తుంది. 'మన్మథనే' అని అనడం కూడా, సాక్షాన్మన్మథమన్మథః అని కృష్ణుడినే చెప్పినది కావచ్చు. ఈ అంతర్యామినే తాను ఆరాధించడాన్ని ముందు ఎంబెరుమాన్ అని పిలిచి సూచించిందనికూడా చెప్పవచ్చు. యథార్థానికి అక్కడ ఎంబెరుమాన్ అని సంబోధన కానేకాదు. కామదేవార్చనవిషయం ఈవిధమైనదైనట్లైతే, మడలెత్తి నప్పుడు నిర్వాహం ఏమిటి అంటే, అక్కడ పరమైకాంతిస్థితి కానేకాదు అనేనా? భర్తని పొందడానికి భార్య ప్రయత్నమే చెయ్యకూడదని ఎవరూ చెప్పలేదే! "ప్రణయాచ్చాభిమానాచ్చ పరిచిక్షేప రాఘవమ్" అని సీతాదేవిని గురించి చెప్పడాన్ని గమనించాలి.

భగవానుడిని ఆశ్రయించినవాళ్ళు ఎన్నో రకాలుగా ఉన్నవాళ్ళు. ఐశ్వర్యమో, కైవల్యమో కోరేవాళ్ళు కొందరు. మోక్షాన్ని అపేక్షించినవాళ్ళు కొంతమంది. మధువిద్యవంటి కొన్ని భక్తియోగాలని అనుష్ఠించి, మోక్షంతో బాటు మరికొన్ని ఫలాలనిచేర్చినవాళ్ళుకూడా కొందరున్నారు. మోక్షాన్నే కోరి భక్తియోగాన్ని అనుష్ఠించినవాళ్ళుకూడా ఆ ఉపాయమే పూర్తిగా ఎన్నో ఆటంకాలు ఎదురైనప్పుడు వర్షం మొదలైన ఫలాలని ఆభక్తియోగంకోసమే కోరినవాళ్ళు. ఆఫలాలని తొందరగా పొందాలని వేరుదేవతలని ఆరాధించే వాళ్ళు కొందరుండవచ్చు. పర-అవర-తత్త్వవివేకమున్నవాళ్ళుగనుక, ఆ ఫలాలకని దేవతాంతరాలని చెప్పే మంత్రాలని చెప్పి, యాగహోమాదులని చేసేటప్పుడు ఆయాదేవతలకి అంతర్యామియైన సర్వేశ్వరుడినే ఆపదాలచేత చెప్పబడినవాడిగా ఆయాఫలాలకోసం సర్వేశ్వరుడినే ఆరాధిస్తారు ఇతరులు. సర్వేశ్వరుడుకూడా చక్కగా ఆరాధింపబడి సంతోషించి తనకి శరీరమైయున్న ఆయాదేవతలద్వారానో, దానికి సౌకర్యంగాలేనప్పుడు తానుగానో ఆఫలాల నిస్తున్నాడు. దేవతాంతరాలద్వారా కాకుండా ఆయననే ఆశ్రయించినవారికి ఆయన ఫలాన్నివ్వడం తెలిసినదే. ఇలా ఆండాళ్ కాముడికి అంతర్యామైన

కృష్ణుడిరూపాన్ని ఆరాధించిందనో, మదనగోపాలమూర్తికి చెరుకుగడ విల్లవడం, పువ్వులే బాణాలవడం, చేపలు ధ్వజాలు కావడంవంటి ఇతరమైన అంశాలుకూడా ఉండడంచేత అన్నీ తగినవిగానే ఉంటాయి. మన్మధుడికి అంతర్యామిగా ఉన్నప్పుడు ఆరాధించిందంటే దానికి సందేహించవలసిన అవసరమూ లేదు. ఈవిధంగా ఈమె ఆరాధించి పొందగోరిన ఫలంకూడా క్షుద్రఫలంకానేరదు. పరమపదంలో పొందబడే పురుషార్థంలాగే ఇక్కడకూడా తనశరీరసాధనాలని ఉత్తమపురుషుడైన ఆయనముఖవికాసానికే అన్నవిధంగా చెయ్యడమే ఈమె కోరుకున్నది. ఈపరిపూర్ణకైంకర్యానికి మించిన పురుషార్థం ఏది చెప్పండి!

ఈఅర్చనలో చెయ్యవలసినవి ఎన్నో ఉన్నాయి. వాటినన్నింటినీ అన్నిరోజులూ చేసి, చివరికి వాటిని వరుసగా కొంచెంకొంచెంగా చెప్పి, ఆయనని ప్రార్థించినవిధాన్ని పాశురాల్లోపెట్టి, తెలియజేస్తోంది.

ఆణ్డాళ్ తిరువడికళే శరణమ్

నాయ్చ్చియార్ తిరుమొళ్లి మొదటి తిరుమొళ్లి.

## తైయొరుతిజ్గళుమ్

***మూ.తైయొరుతిజ్గళున్దరైవిళక్కి త్తణ్ మణ్డలమిట్టు మాశిమున్నాళ్***
***ఐయనుణ్ మణల్కొణ్డు తెరువణిన్దళ్లకినుక్కలజ్గరిత్తనజ్గతేవా!***
***ఉయ్యవుమాజ్గొలోవెన్రుశొల్లి యున్నైయుముమ్బియైయున్దొళ్లుతేన్***
***వెయ్యతోర్ తళ్లలుమిళ్లు శక్కరక్కై వేజ్గడవర్కెన్నై విదిక్కిఱ్రియే 1***

ప్రతిపదార్థము: ***అనజ్గతేవా!*** = ఓ మన్మధుడా! ***తై*** = పుష్యమాసం ***ఒరుతిజ్గళ్*** = ప్రతిరోజూ ***ఉమ్*** = పూర్తిగా ***తరై*** = సర్వేశ్వరుడి స్థలాన్ని ***విళక్కి*** = బాగుచేసి ***తణ్*** = చల్లని(అందమైన) ***మణ్డలమ్*** = మండలాకారంలో ఉన్న ముగ్గు ***ఇట్టు*** = వేసి ***మాశి*** = మాశి(మాఘ)మాసం ***మున్నాళ్*** = మొదటి పక్షంలో ***ఐయ*** = మృదువైన ***నుణ్*** = సన్నని ***మణల్కొణ్డు*** = ఇసుకతో ***తెరు*** = అతను వచ్చే వీధిని ***అళ్లకినుక్కు*** = సుందరుడికోసమని ***అణిన్దు*** = అందంగా ఉండేటట్లు,

**అలఙ్గరిత్తు** = అలంకరించి **ఉయ్యవుమాఙ్గొలో** = ఉజ్జీవించటం కూడా సాధ్యమే **ఎన్ఱు** = అని **శొల్లి** = ఆశించి **ఉన్నైయుమ్** = (కామదేవుడివైన) నిన్నున్నూ **ఉమ్బియైయుమ్** = మీ తమ్ముడైన శాముడినిన్నీ **తొழுతేన్** = నమస్కరించేను **వెయ్యతు** = (శత్రువులమీద) ఉగ్రమైనవేడిగల **తழల్** = నిప్పురవ్వలను **ఉమిழ்** = క్రక్కుతున్న **శక్కరమ్** = శ్రీసుదర్శనచక్రాన్ని **కై** = శ్రీహస్తంలో ధరించియున్న **వేఙ్గడవఱ్కు** = వేంకటాచలపతికి **ఎన్నై** = నన్ను **వితిక్కిற்றి** = కైంకర్యం చేసేటట్లు కల్పించవలెను.

తాత్పర్యం - తై(పుష్య)మాసం పూర్తిగా ఆయన వేంచేసే స్థలాన్ని అలంకరించి చల్లగాచేసి, అందమైన వృత్తాకారములో ముగ్గువేసి అలంకరించి మాశి(మాఘ)మాసం ప్రారంభంలో సుందరమైన సన్నని ముగ్గుపిండిని తీసుకొనివచ్చి ఆయనవచ్చే దారిని అందముగా చేయటానికే అలంకరించేను. ఓమన్మధా ఉజ్జీవించగలనా అని అడుగుతూ నీకూ, నీతమ్ముడైన శామునికిన్నీ నమస్కరిస్తున్నాను. మండుతూఉన్న నిప్పురవ్వలని చిందిస్తూన్న చక్రం చేతిలోగల, తిరుమలలోవేంచేసియున్న, సర్వేశ్వరుడికి నేను అంతరంగ కైంకర్యపరురాలిగా నియమించేటట్లు చేయవలెను.

వ్యాఖ్యానం - మొదటి పాశురం. పూజకి ముందుగా చేయవలసిన పూజాస్థలాన్ని శుద్ధిచెయ్యడం, మొదలైనవాటిని ఇక్కడ చెప్పడం జరిగింది. (తై యొరు తిఙ్గళుమ్) గడచిన మార్గశీర్ష మాసం నెలరోజులూకూడా నోము నోచుకున్నారు గదా! ఇందులో - ఉమ్ అనడంలో మార్గశీర్షవ్రతం (ధనుర్మాసం) అయిపోయింది, మరొకవ్రతాన్ని ప్రాంభిస్తున్నాను అని చెప్పటాన్ని సూచిస్తోంది. లేదా మాఘమాసంలో మొదటిపదిరోజులు పుష్యమాసంతో కలిపేసుకొని ఆ నలభైరోజులనీ తైమాసం గానే చెప్తూండటం. మణ్డలమిట్టు అనే పదం ఈ అర్థాన్ని ఇవ్వటానికి ఆధారం. అప్పుడు ఒరు తిఙ్గళ్ అంటే మాసం అంతాకూడా అని చెప్పటం, ఈ పుష్యమాసం మాఘమాసంలా మొదటి వారం పదిరోజులు మాత్రమే అని కాకుండా పూర్తినెలంతా నోమునోచటమే అని భావం. ఇక ఈ పుష్యమాసం అంతాకూడా అతను వచ్చే దారి, వేంచేసి ఉండే మంచె, అన్నింటినీ అలంకరించి. “శెఙ్గణ్ మాలెఙ్గణ్

మాలెన్ఱ నాళెన్నాళుమ్ నాళాకుమ్ - పుండరీకాక్షుడైన సర్వేశ్వరుడు మన విషయంలో వ్యామోహం కలిగియున్న వాడని ఏనాడు తెలుసుకొన గలుగుతామో ఆనాడే శుభదినం అవుతుంది" (మూ.తి.వం. 17) అని సర్వేశ్వరుడు మనమీద ఆభిముఖ్యం చూపిస్తున్నాడు అని తెలుసుకున్ననాడు మూడుకాలాలూ లెక్కలోకివస్తాయి గదా! ఇలా ఒకనాడు భగవంతుడికి మనమంటే చాలాఇష్టం అనేవిషయంవల్లగదా ఇతనికాళ్లమీదపడాలి అని నెలరోజులనుంచీ ప్రయత్నం చెయ్యటం. దీనివల్ల మనకి వ్యాఖ్యాత చెప్తున్నదేమంటే భగవానుడిని ఆశ్రయించడం సులభంగాని ఆయనదగ్గరికి చేర్చమని ప్రార్థించటానికి ఆ కాముడు దొరకటమే చాల కష్టం అని.

(తరై విళక్కి) అనువుకాని స్థానంలో ప్రవేశించైనా సర్వేశ్వరుడికి కైంకర్యం చేసే వంశంలో పుట్టిన ఈమె ఇప్పుడు మదనుడికి కైంకర్యం చేస్తోంది. తిరుక్కణ్ణమంగైయాండాన్‌వారిలాగనే ఇదే ప్రయోజనంగా చేస్తోంది. అంటే భగవత్కైంకర్యం చెయ్యటానికి స్థలాన్ని శుద్ధి చేస్తున్నది. పెరుమాళ్ళ తిరువారాధనం చేసేటప్పుడు ముందుగా స్థలశుద్ధి చేస్తాముగదా అలాగ భగవత్కైంకర్యానికి పూర్వభావిగా చేస్తోందన్నమాట. తాను పూజించదలచు కొన్న మన్మధుడు వస్తే కూర్చోవటానికి స్థలం బాగు చేయటం చెప్పబడింది.

(తణ్ మణ్డలమిట్టు) చల్లగా చూడటానికి బాగా ఉండేటట్లు ఒక తిన్నెని ఏర్పాటు చేసి. తొழுతెழுతు అని నమ్మాழ்వారు అని సాయించినదానికంటే ఈమెచేసే ఈకైంకర్యమే ఎక్కువదన్నట్టుగా ఈమె ఆర్తితో మండలపూజ చేస్తున్నట్లున్నదంటారు వ్యాఖ్యాత. ఇక్కడ మండలపూజ అంటే వృత్తాకారంగా చెయ్యటం అని అర్థం. దేశమంతటా పూజించటం అని భావం. అయితే మణ్డల మిట్టు అంటే వృత్తహాని చెయ్యటంగదా - ప్రపన్నుడి వృత్తికి భిన్నం గదా దేవతాంతరభజనం! అంటే అలా కాదు, ఈమె చేస్తున్నదిగనుక అదే సద్వృత్త మౌతోందంటున్నారు. ఎలా అంటే - ఈమె నిర్వహిస్తున్నది భక్తికార్యం గనుక అది వృత్తహాని కాదు, సద్వృత్తమే - సరియైన ప్రవర్తనే నంటారు. తణ్ మణ్డల మిట్టు - ఈ మండలంలో ఇదివరకెవరూ చేసియెరుగని ఈమె చేస్తోందిగదా! ఏదైనా ఒక కొత్తప్రయోగం చేస్తే ఒక మండలంరోజులు అంటే 40రోజులు

చెయ్యాలిగదా! ఆ ప్రయోగం ఫలంతో కావాలన్నపుడు దానికోసం మండలపేవ చేస్తోందన్నమాట. మాశి మున్నాళ్ - మాసంతాలూకు మొదటి భాగం. మాశి (మాఘ)మాసం మొదటిరోజులనికూడా త్రైమాసంతో చేర్చింది. **మణ్డలమిట్టు** అన్నదానికి త్రైమాసంతోపాటుగా మాశిమాసంలో ముందరి పదిరోజులు కలుపుకొని ఒక మండలంరోజులని లెక్కచెప్పుతున్నట్లుగా ఉంది.

ఐయనుణ్మణల్. వీధిలో ముగ్గుపెట్టడం వచ్చే కామదేవుడికికాళ్ళకి బూడిద అంటుకోకుండా ఉండడానికి. గరుకైన ఇసుకైతే కాళ్ళలో గుచ్చుకుంటుందని సన్నని ముగ్గుసున్నపు ఇసుకని చెప్పడం. అందమైనది, మంచిది అని ఐయ అనే పదానికి అర్థం. ఇక్కడ ఐయతాయ్ అంటే మృదువైనది అని అర్థం. అంటే అతని సౌకుమార్యానికి తగినట్లుగా సన్నని ఇసుక అని అర్థం. అటువండి ఇసుకతో, తెరు అణిన్దు- అతను వచ్చే దారిని అలంకరించి. అఴకినుక్కలఙ్కరిత్తు - మరో మరో ప్రయోజనంకోసం కాదు, కేవలం అతను సుఖంగా, ఆనందంగా రావటమే ప్రయోజనంగా, అలంకరించినవాళ్ళలా అలంకరించి అణిన్దు అని అలంకరించడాన్నిచెప్పి, మళ్ళీ అందగాడికి అలంకరించి అని చెప్పడం ఎందుకంటే అలంకరించడం అదీ కేవలం అందగాడికోసమేగాని వేరొక ప్రయోజనం లేదు అని తెలియచెయ్యడంకోసమే. అప్పుడు కూడా ***అణిన్దు అఴగనుక్కు*** అంటే సరిపోయేదేగదా. మళ్ళీ మార్గాన్ని అలంకరించి అంటే అది నోముకి పూర్వాంగంగా ఉన్న శుద్ధి చెయ్యడంలాంటిది. కర్మకి అంగాలుగా అనేకమైనవి ఉంటాయి. వాటన్నింటికీ వేరువేరు ప్రయోజనాలని అపేక్షించడం న్యాయం కాదుగదా. అంగితాలూకు ఫలానికే అన్నీ ఒకరకంగా ఉపయోగపడతాయన్న విషయం మరవలేనిదిగదా. అందుచేత అణిన్దు అనే పదంతో ఇసుకతో దారిని అలంకరించడం చెప్పబడింది. ***అఴగినుక్కు అలంకరిత్తు*** అనడంలో వీధి అని తెలిసేలా రెండుపక్కలా రాళ్ళుపేర్చటం, మొక్కలు వేయడం, తోరణాలు, అరిటిచెట్టులు కట్టడంలాంటి అలంకారాలని చెప్పడం అవుతుంది. ఇలా ఇసకతో వీధిని అలంకరించడం నడుస్తూ రావడానికి అనుకూలంగా ఉండడానికిన్నీ, మిగతా అలంకారాలు అందంకోసమనిన్నీ చెప్పుకోవచ్చు.

ఇక ముందు వచ్చే పాశురంలో వెళ్ళై నుణ్ మణల్ కొణ్డు శిఱ్ఱిల్ విశిత్తిరప్పడ వీదియాయ్ (2-5) అనడాన్ని చూస్తే రెండు పక్కలా ఇళ్ళు కట్టి వీధిగా ఉండడాన్ని తెలుపుతోంది.

(అనంగదేవా!) ఇలా మహా ఆదరంతో నన్ను ఆశ్రయించటం ఎందుకు అంటే తనకి నష్టం కలిగినా విడిపోయినవాళ్ళని నువ్వు చేరరుస్తావనే నీ స్వభావాన్ని చూసి నిన్ను ఆశ్రయిస్తున్నాను అంటోందిలా ఉన్నది. అనంగ దేవా - మన్మధుడు శివుడికి పార్వతిమీద ప్రీతిని కలిగంచే ప్రయత్నం చేసి నపుడు శివుడి లలాటంమీది మూడోకంటి జ్వాలవల్ల శరీరాన్ని కోల్పోయినాడు. కనుక, తనశరీరం నష్టమైపోయినా ప్రార్థించినవాళ్ళకి ఉపకారం చేసేవాడని వాడిగుణాన్ని తెలపడానికి అనంగ అన్నపదాన్ని ఉపయోగించడం జరిగింది. అనంగదేవా అంటే అనంగుడైన కామదేవా అనిగాని, అనంగుడికిన్నీ దేవుడైనవాడా అని అంతర్యామిని చెప్పడం అవుతుంది.

ఉయ్యవుమాఙ్గొలో - “ఆశ్రయించినవాళ్ళకి తప్పకుండా ప్రయోజనం కలగటంవల్లగదా నిన్ను ఆశ్రయిస్తున్నది! వినాశాన్ని కలిగించే కార్యంచేసికదా ఉజ్జీవించవచ్చు” అని చూస్తోంది. ఆఙ్గొలో అని ఉజ్జీవించ వచ్చు కదా! అని సందేహాన్ని తీర్చుకుంటోంది. ఫలం లభించక పోవటం అంటూ లేనిసాధనాన్ని (ప్రపన్నస్వీకారం) పరిగ్రహించి, ప్రయోజనం వస్తుందో లేదో తెలియని విషయం (దేవతాంతరం) పాల పడుతోంది! ఇక్కడ మీవల్ల పాపంరాకుండా ఉంటుంది అనిచెప్పడం జరుగుతోంది. వయస్సు రావడానికి ముందే వివాహం జరగకపోతే పాపం వస్తుందే అనే భయంచేత ఈమె ఈ అనుష్ఠానంలో ప్రవేశించింది. ఎవళ్ళో ఒకళ్ళని వివాహం చేసు కున్నా ఆ పాపం రాకుండా ఉంటుంది కనుక ఉజ్జీవించడం ప్రధానంగా చెప్పి అది మీవల్లనే అవుతుంది అని చెప్పడం ఇక్కడ జరిగింది. ***కొల్*** అని సంశయించడం ఎందుకంటే, "మారన్" అనబడే నశింపజేసేదేవతని ఆశ్రయిస్తున్నాను. నశించే పోతానో, లేక ఉజ్జీవిస్తానో" అనే సందేహంచేత అంటారు. యథార్థానికి దీని భావం ఏమిటంటే, మనుష్యులమాటలప్రకారం బ్రతకలేని నేను ఉజ్జీవించడం, ఇతరులు నాదోషాన్ని చెప్పి వాళ్ళు పాపం

సంతరించుకోకుండా ఉండడం కోరి దీన్ని అనుష్ఠిస్తున్నాను, ఈఅనుష్ఠానమే నేరుగా ఫలాన్ని ఇవ్వదుగదా! దీన్ని చూసి సంతోషించి నువ్వేగదా ఫలాన్ని పొందించాలి! నీ అనుగ్రహానికి ఆటంకం ఏమీ లేకుండా ఉండాలి అన్నమాట. దీనివల్ల సిద్ధోపాయప్రాధాన్యాన్ని చెప్పడం జరిగింది. "ఎన్ను శొల్లి' ఉజ్జీవించవచ్చు అన్న ఆశచేత. ఈ"ఎన్ను చొల్లి"అన్నపదానికి "అనే ఆశచేత" అని అర్థం చెప్తారు. కొల్ అని సందేహాన్ని సూచించినప్పుడు ఆశ తాలూకు ఆకారం ఇలా ఉండదు. ***శొల్లి*** అంటే కోరి, ఆశించి వంటి అర్థాలు ముఖ్యార్థాలు కాలేవు. ***శొల్లిక్కొణ్డు*** అన్నమాటకే అర్థం ఇక్కడ కుదురుతుంది.

***ఉన్నైయు ముమ్బియైయుమ్ తొழுతేన్ - భాగవత*** కైంకర్యంతో పాటుగా భగవత్కైంకర్యం చేసే పూర్వవాసనచేత, "స భ్రాతుశ్చరణౌ గాఢం నిపీడ్య రఘునన్దనః" అన్నట్టుగ తమ్ముడిని ముందుపెట్టుకొని ఆశ్రయిస్తోంది. మన్మధుడికి సోదరుడొకడున్నట్టుగా ఎక్కడా లేదుగనక, **ఉన్నై** అన్నపదంతో మన్మధాంశమైన ప్రద్యుమ్నుడినీ, రుక్మిణీదేవి కుమారుడైనవాడూ, ఆయనకి తమ్ముడూ అయిన శామన్- సాంబుడు అనే జాంబవతీపుత్రుడిని **ఉమ్బియై** అనేపదంతో చెప్తారు. "నమోస్తు రామాయ స లక్ష్మణాయ" అన్నట్టుగా అటువంటిశాముడితోనున్న నిన్ను ఆశ్రయిస్తున్నాను అంటోంది. తొழுతేన్ - "తోళ్ అవనైయల్లాల్ తొழாా"- ఆయన భుజాలనితప్ప వేరొకరి భుజాన్ని ఆశ్రయించను"(ము.తిరువం.63) అన్నవాళ్ళవంశంలో పుట్టినా, ఈవిధంగా ఆమె చేజారిపోతోందంటారు పెరియవాచ్చాన్పిళ్ళైవారు. "కృతాపరాధస్య" తీరని అపరాధంచేసినతరువాత రెండు చేతులూ జోడించి ఎదుటపడితే క్షమించకపోడు" అంటూ ఆనాడు హనుమ అంజలితో తన స్వామికార్యం నెరవేర్చేడుగదా! అంచేత అపరాధం చేసినా అనువంటివాళ్ళపనికూడా సాఫల్యం చేసేది అంజలియేకదా! ఆ అంజలినే ఈమె ఇక్కడ ప్రయోగిస్తోంది. దీనివల్ల రతీదేవి అవతారమైన మాయావతికి నీమీదనున్న ప్రేమనీ, మీ సోదరుడైన సాంబుడు స్వయంవరంలో తనకే అని పూర్వం నిశ్చయించబడిన లక్షణ అనే దుర్యోధనుడికుమార్తె మీద పెరిగినప్రేమనీ, ఆమెని ఎత్తుకొచ్చి వివాహం చేసుకోవటాన్నీ తలంచుకొని మీరు ఎన్ని ఆటంకాలు వచ్చినా

అన్నింటినీ దాటించి, నాకూ కృష్ణుడికీ సమాగమాన్ని కల్పించు. రతీదేవిలాగ నేను కూడా ప్రయత్నించగా సాంబుడు లక్షణను తీసుకుపోయినట్లుగా, కృష్ణుడుకూడా ఆటంకాలన్నింటినీ లెక్కచెయ్యకుండా నన్ను తీసుకొనిపోతే, దానివల్ల నేను ప్రేమఫలాన్నిపొందేటట్లు చెయ్యాలి అని సూచించిందన్నమాట. ఇటువంటి అర్థాన్ని స్ఫురించడాని కోసమే, "**ఉన్నైయుమున్బ్బియైయుమ్**" అని ఇద్దరినీ చేర్చడం అన్నమాట.

ఎందుకోసం ఇలా నమస్కరిస్తోంది అంటే, ఇలాగే నోచిననోములో ఒక అంశాన్ని చెప్పి దానికి తగినఫలాన్ని అడుగుతోంది ఇక్కడ నాలుగో పాదంలో. చల్లని మంచెని ఏర్పాటుచేసి నమస్కరించే ఈమెకి నిప్పులు క్రక్కుతూండే చక్రరూపుడైనసుదర్శనం తలంపుకివచ్చి దాన్ని ప్రకాశింప జేసినవాడూ, దానిచేత పాపాలనన్నింటినీ దహింపజేసేగుణంగల తిరుమలలో వేంచేసిన స్వామియైన సర్వేశ్వరుడిని అనుసంధానంచేసి ప్రీతిచెందిన ఈమె ***వెయ్యదోర్ ఇత్యాదిని*** సాయించింది. (వెయ్యతోరిత్యాది) శ్రీవైకుంఠంలో నిత్యసూరులకి తన సేవసాయిస్తూ తనఠీవిని తెలిపేవిధంగా ఉండేవాడు "సంసారులుకూడా ఈ లాభాన్ని పొంది సుఖంగా జీవించాలి" అని అక్కడినుంచి బయలుదేరి మొదటి మజిలీలో ఆగి ఆశ్రితవిరోధినిరసనం చేసే శ్రీసుదర్శనావాన్ని చేతిలో ధరించినవాడుగా తిరుమలకి వచ్చి అక్కడ ఉన్నటువంటివారికి ఆ శ్రీహస్తమూ, దానిలో శ్రీసుదర్శనమూ, ఉన్న ఆ చేర్తి సౌందర్యం చూసితీరాలే అని ఆశపడుతున్న నన్ను ఆయనతో చేర్చగలిగిన వాడివి కదా! ***వేఙ్గడవఙ్కు*** - "వేమ్ = పాపం, కటతి = దహతి" అని వేంకట పదానికి అర్థం చెప్తారు. ఇలా పాపాలని దహించివేసే పర్వతం అన్నమాట. ఈపదానికి వేరర్థాలుకూడా ఉన్నాయి. రుద్రుడి అగ్నినేత్రంవల్ల అనంగుడైన నీకు ఉష్ణంఅనేది తగలకుండా ఉండడానికి చల్లని వేదికనేర్పాటు చేసి అర్చిస్తున్నాను. ఈశీతలత్వం ఉష్ణమై నిప్పులుకక్కే సుదర్శనాన్ని ధరించి పాపాలనిదహించే వేంగడంలో వేంచేసియుండే(దీపాన్ని) పరంజ్యోతినికూడా చల్లబడేటట్టు చేస్తుంది. అందుచేత "వేంకారోఽమృతబీజమ్ తు కటమైశ్వర్య ముచ్యతే" అన్నప్రకారం అమృతం, ఐశ్వర్యమూ రూపుదాల్చినట్టున్న

పర్వతంమీద అమృతానికే అమృతమై ప్రకాశించేవాడి శరీరంతో చేరిపోవడం ఏర్పడి మేమందరమూ ఆనందించేవిధంగా అగుగాక అన్నమాట. అంతే కాదు, వైముఖ్యంగలవారిని నశింపచెయ్యటానికీ, ఆశ్రయించినవాళ్ళు ఆనందంగా సేవించుకునేందుకూ ఈ శ్రీహస్తంలోని సుదర్శనమే పరికరం, స్వామి సౌందర్యాన్ని ఇనుమడించే ఆభరణం. అందుకే "కూరారాழ్హి వెణ్ శజ్గేన్ది వారాయ్" అన్నారు నమ్మాழ్వారు. కూరారాழ్హి అని విరోధినిరసనం, ఏన్ది అని సౌందర్యం చెప్పబడుతున్నాయి. అటువంటి ఆ స్వామి దగ్గరగా మచ్చి ఉన్నాడు. నేను ఆయనతో కలసి ఉండకపోతే మరి బ్రతుకను, అంచేత ఇక చేర్చుమా అంటోంది.

***ఎన్నై విదిక్కిఱ్ఱియే*** "కిఱ్ఱల్" = కట్టుబడడం, లేదా బలాన్ని పొందడం. కాముడు వేంకటాచలపతిని కట్టడం సాధ్యమా? తనకి విధేయులైన వారిని తాను విధించవచ్చు. సర్వేశ్వరుడు కాముడికి విధేయడు కాదుగదా! ఒకసారి దేవాదిదేవుడు ఏదేనా జన్మనెత్తి తనగొప్పదనాన్ని దాచిపెట్టి, లోకంలో జీవించేవాడిలాగ నటించినప్పుడు కాముడికికూడా విధేయుడైన వాడిలా నటించవచ్చు. దైవమైనస్థితిలో ఇది కుదురుతుందా అంటే, దీనికి ఇదొక పరిహారం - సర్వేశ్వరుడిని విధించు (శాసించు) అని ఈమె ప్రార్థించ లేదే! నన్ను విధించు అనిగదా ఈమె కోరినది. పైగా, కామాన్తర్యామిని ఈమె కోరుతోంది. సర్వేశ్వరుడిని శాసించి విధించడానికి ఆయనకంటేపైవారు ఎవరూ లేరే! తననితానే శాసించుకోవడమూ కుదరదుగదా! అయినప్పటికీ, ఆరాధ్యుడైన కామాంతర్యామియైన సర్వేశ్వరుడు తనవద్దకి చేరేవిధంగా ఆయనని శాసించడానికి ఆటంకమేమిటన్నమాట. ఇది ***కిఱ్ఱి*** అనడంవల్ల సూచింపబడుతోంది. కిఱ్ఱల్ అనే పదంమీద వర్తమానకాలంలో ఏకవచనంవల్ల వచ్చిన పదాంతం ఇది.

ఆణ్డాళ్ పాశురాలని పరిశీలించినప్పుడు అంతులేని విశేషార్థాలు తోస్తాయి. వాటినన్నింటినీ చెప్పినట్లైతే గ్రంథవిస్తారం అవుతుంది. అందుచేత భావార్థంలో విస్తరణాన్ని వదిలివేసి, ముఖ్యార్థాన్నిమాత్రం తెలియచెయ్యడం లోనే మాకు ఇక్కడ దృష్టి. అందువలన సూక్ష్మంగానే ఉంటుందని తెలుసుకో

దగినది. 1

తెల్లవారుఝామునే స్నానం చేసి, నిప్పులో కర్రపుల్లలని వెయ్యడం అనే అంశాన్ని చేస్తున్నట్టు చెప్పి, తగిన ఫలాన్ని కోరుతున్నది రెండో పాశురంలో.

మూ.వెళ్ళైనుణ్మణల్కొణ్డు తెరువణిన్దు వెళ్వరైప్పతన్మున్నన్దుఱైపడిన్దు
ముళ్ళుమిల్లాచ్చుళ్ళియెరిమడుత్తు ముయన్ఱునన్నోఱ్కిన్ఱేన్ కామతేవా
కళ్ళవిழ் పూఙ్గణైత్తొడుత్తుక్కొణ్డు కడల్వణ్ణనెన్బతోర్ పేరెழுతి
ప్పుళ్ళినై వాయ్పిళన్దానెన్బతో రిలక్కినిల్పుకవెన్నై యెయ్కిఱ్ఱియే.

ప్రతిపదార్థం: **కామతేవా** = ఓ మన్మధుడా! **వెళ్ళై** = తెల్లని **నుణ్** = సన్నని **మణల్కొణ్డు** = ఇసుక(ముగ్గుపిండి)తో **తెరు** = నువ్వువచ్చే వీధిని **అణిన్దు** = అలంకరించి **వెళ్వరైప్పతన్** = తూర్పుదిక్కుఆకాశం తెల్లబారక**మున్నమ్** = ముందే **తుఱై** = స్నానఘట్టాలలో **పడిన్దు** = దిగిస్నానం చేసి **ముళ్ళుమ్** = ముళ్ళుమొదలైనవి **ఇల్లా** = లేనటువంటి **శుళ్ళి** = ఎండుచితుకులను **ఎరి మడుత్తు** = మంటల్లోవేసి **ముయన్ఱు** = చాలప్రయత్నించి **ఉన్నై** = నీగురించి **నోఱ్కిన్ఱేన్** = నోమునోచుకుంటున్నాను **కళ్** = తేనె **అవిழ்** = ఊరుతున్న **పూ** = పూవులనే **కణై** = బాణాలను **తొడుత్తుక్కొణ్డు** = ఎక్కుపెట్టి **కడల్వణ్ణన్** = సముద్రపువర్ణపు తిరుమేనిగల కృష్ణుడు **ఎన్బతు** = అని చెప్పబడే **ఓర్** = అద్వితీయమైన **పేరెழுతి** = తిరునామాన్ని మనస్సులో వ్రాసుకొని **పుళ్ళినై** = బకాసురుడు అనే పక్షియొక్క **వాయ్** = నోటిని **పిళన్దాన్** = చీల్చినవాడు **ఎన్బతు** = అని చెప్పబడేవాని **ఓర్** = సాటిలేని **ఇలక్కినిల్** = లక్ష్యంలో **పుక** = చేరేటట్లు **ఎన్నై** = నన్ను **ఎయ్కిఱ్ఱియే** = చేర్చగలవాడివిగదా!

వ్యాఖ్యానం: రెండవ పాశురం. వెళ్ళై నుణ్ మణల్కొణ్డు తెరు అణిన్దు అని వెనకచెప్పినదాన్నే మరొకసారి ఎందుకు చెప్పిందంటే, ఆతరువాతి కార్యక్రమం స్నానం అనిన్నీ, అందగాడికోసం అందంగా చేసి అని వెనుకచెప్పిన అలంకారాలు వేరొకళ్ళచేత చేయించి ఉండవచ్చుననీ చెప్పి నట్లు భావించవచ్చును. శుద్ధసత్త్వాధికుడైన సర్వేశ్వరుడితోనున్న సంబంధం

వల్లనూ, దేవతయొక్క సౌకుమార్యం చేతనూ, తెల్లనిదీ, సన్ననిదీ అయిన ముగ్గుపిండితో అతనువచ్చే దారిని అలంకరించి. (వెళ్ళరైప్పతన్ మున్నమ్ తుఱై పడిన్దు) "నాట్కాలే నీరాడి" అని తిరుప్పావైలో చెప్పినదే, ఆ అలవాటు తోనే తూర్పుదిక్కు తెల్లపడకుండనే చెరువుల్లోనో, నదుల్లోనో స్నానం చేసి. "కీழ்వానమ్ వెళ్ళెన్ఱు" అంటూ అతనిగురించి నోము నోచేటప్పుడు "తుణుక్కుత్తుణుక్కు- గజగజ వణుకు" పుట్టేచలిలో స్నానంచెయ్యటమే కదా ఇతనికోసం చేసేది. (తుఱై పడిన్దు) నీళ్ళల్లోకి బాగా మునిగి స్నానం చేసినట్టు చెప్పటం. అలా చెయ్యటమే ముఖ్యమైన స్నానంగదా! భరతుడు రాముడికి దూరమైపోయానే ఆనే బాధని సహించుకోవటానికి స్నానాలు చేసేవాడట. అదే ఈమె ఇతనికోసం చేస్తోంది. ఎప్పుడో అర్థరాత్రుళ్ళలో భరతుడు సరయూనదిలో మునిగేవాడటగదా! అర్థరాత్రుళ్ళలో ఎందుకు స్నానం చేసే వాడంటే పగటివేళ వెడితే అందరూ అడుగో రాముడు అరణ్యవాసానికి కారణమైనవాడు అని వేలెత్తి చూపిస్తే తనలోని బాధ ఇంకా ఎక్కువౌతుందని అర్థరాత్రి వెళ్తాడట. (ముళ్ళుమిత్యాది) ఎముకలు మొదలైనవేమీ లేకుండా ముళ్ళులేని కర్రపుల్లలే మంటలో వెయ్యటానికి తగినవిగదా, అవి కూడా ఎండుపుల్లలు. సమిధలని అగ్నిలో బాగావేసేదాకా కృష్ణుడిని బాగా కౌగలించు కోవచ్చుగదా అని ఎదురు చూస్తోంది. అగ్నిహోత్రహోమానికి కావలసినవాటిని చేతికందినంతదూరంలో ఉంచుకొనే ఈమె ఇప్పుడు ఇలా చేస్తోంది. ఇక్కడ ముళ్ ఉమ్ అనటంలో ఒక స్వారస్యం ఉందంటారు ఉత్తమూరువారు. సమిధల్లో ఎటువంటి దుర్గుణాలూ ఉండకూడదని శాస్త్రం చెప్పింది కదా, అటువంటివేమీ లేవు అని చెప్పటం కోసమని ఈ ప్రయోగం అంటారు. (ముయన్ఱు) - తత్తస్య సదృశం భవేత్ అని చెప్పినట్లు నిశ్చయం చేసుకొని ఎదురు చూస్తూండవలసిననేను, ఇప్పుడ అతన్ని పొందటంకోసం నీకాళ్ళమీద పడుతున్నాను. ఈ ప్రయత్నం అంతా చూసేవుకదా నువ్వు! ఒక్కనాడైనా వదలకుండా ప్రతిరోజూ, తెల్లవారుఝామున లేచి చల్లటి నీళ్ళలో ములిగి గజగజవణుకుతూ స్నానంచేసి, మంటలపొగలో రావటం లాంటి కష్టాలన్నీ పడుతున్నాను చూస్తున్నావా? (ఉన్నై) నాకు కావలసినది

ఫలానా అనే విషయం తెలుసుకున్నావు గదయ్యా! అతన్ని ఆశ్రయించి ఉండవలసినదాన్నిగదా నీకాళ్లమీద పడి శిథిలమై పోతున్నాను. “బాగానే ఉన్నదికాని దానికి నేనేం చెయ్యగలను” అని మన్మథుడంటే చెప్తోంది ఇక. (కళ్ళృవిழிత్యాది). నువ్వు పేడలు అవి తొక్కక్కరలేదు కాని నువ్వేం చెయ్యాలంటే, శితైః అని రామాయణంలో చెప్పినట్లుగా తేనెలోడుతున్న పూలబాణాలమీద అతనిపేరు రాసి నేనతనితో చేరేటట్లు ఆ మన్మథబాణాలని ప్రయోగించు. ఆనాడు సీతమ్మ “భర్తారం పరిషస్వజే” అని చెప్పినట్లు నేను అతడిని కౌగలించుకొనేటట్లు చెయ్యగలవుకదా అలా చెయ్యి అంటోంది. ఇంకా ఏమని చెప్తోందంటే - స్నానఘట్టాలలోదిగి స్నానంచేసే నన్ను, సముద్రపు నీటివంటి తిరుమేనిగల ఆ మేఘవర్ణుడి పేరురాసి, తేనెలూరుతున్న పుష్పబాణాలతో కొట్టటం, దోషరహితమైన సమిధలని అగ్నిహోత్రంలో హోమం చేసే నన్ను, ముల్లువంటి ముక్కుతో గుద్ది నా కడుపు మండేలాగ చెయ్యాలనుకున్న వాడున్నూ, బకాసురుడనే కొక్కుపక్షి ముక్కుని చీల్చి ఆ రాక్షసుడిని చంపినవాడున్నూ అయిన ఆ శ్రీకృష్ణుడితో చేర్చటమే నువ్వు చెయ్యాల్సింది అంటోంది. (ఎయ్కిఱ్ఱి) ఎయ్తల్ అంటే చేర్చటం. ప్రేమికురాలినిగా కృష్ణుడితో చేర్చు అని అర్థం చెప్పుకోవచ్చు. ఎழுతిఅంటే వ్రాసి అని అర్థం. అయితే ఎక్కడ వ్రాయాలంటోంది అంటే బాణంమీద రాసి అనిగాని లేదా నీ మనస్సులో రాసుకో అంటోంది. అదేమిటి మన్మథుడు ఎందుకు కృష్ణుడి పేరు రాసుకోవటం అంటే నన్ను ఆ కృష్ణుడితో చేర్చాలి అనే సంకల్పాన్ని నీ మనసులో రాసుకో అంటోందంటారు పెరియవాచ్చాన్పిళ్ళై గారు. బాణం మీద రాయటం ఎలా ప్రయోజనకారి అవుతుందీ అంటే “సముద్రంలాంటి నీ తిరుమేనితో నీ ఆశ్రితుల శ్రమని పోగొట్టే నిన్ను ఫలానా ఆమె ఆశపడుతోంది” అని రాసి అతనికి ఈవిధంగా నామీద ప్రీతి కలిగించి, ఆ తర్వాత నన్ను ఆయనతో చేర్చుమా అని చెప్పిందన్నమాట. 2.

మూ.మత్తనన్నఱుమలర్ మురుక్కమలర్ కొణ్డుముప్పోతుమున్నడి వణఙ్గి
తత్తువమిలియెన్ఱు నెఞ్జెరిన్దువాశకత్తழிత్తున్నై వైతిడామే

**కొత్తలర్ పూఙ్గణై తొడుత్తుక్కొణ్డు కోవిన్దనెన్బతోర్ పేరెழுతి**

**విత్తకన్ వేఙ్గడవాణనెన్నుమ్ విళక్కినిఱ్పుకవెన్నై వితిక్కిற்றియే.**

ప్రతిపదార్థము: **మత్తమ్** = ఉమ్మెత్తమొక్కయొక్క **నల్** = మంచి **నఱు మలర్** = మంచి వాసనగలపువ్వులను, **మురుక్కమలర్** = మోదుగ పువ్వులును **కొణ్డు** = తీసికొని **ముప్పోతుమ్** = మూడుపూటలును **ఉన్నడి** = నీపాదములకు **వణఙ్గి** = నమస్కరించి **తత్తువమిలి** = ఇతను సత్యముతప్పినవాడు **ఎన్ఱు** =అని **నెఞ్జారిన్దు** = మనసుడికిపోయి **వాశకత్తు** = మాటలతో **అழித్తు** = నిందించి **ఉన్నై** = నిన్ను **వైతిడామే** = నేనుదూషించకుండ, **కొత్తు** = గుత్తులుగుత్తులుగా **అలర్** = వికసించియున్న **పూ** = పువ్వులనే **కణై** = బాణములను **తొడుత్తు క్కొణ్డు** = ఎక్కుపెట్టి **కోవిన్దనెన్బతు** = గోవిందుడను **ఓర్ పేర్** = అద్వితీయ మైనపేరును **ఎழுతి** = మనస్సులో వ్రాసిపెట్టుకొని **విత్తకన్** = ఆశ్చర్యకర చేష్టితములుగలవాడును **వేఙ్గడవాణనెన్నుమ్**= వేంకటాచలమునకునిర్వాహకు డనియు చెప్పబడుచున్న **విళక్కినిల్** = పరంజ్యోతిస్వరూపమునందు **పుక** = చేరునట్లు **ఎన్నై** = నన్ను **వితిక్కిற்றి** = కల్పించవలెను.

వ్యాఖ్యానము: మూడవపాశురము. శుద్ధసత్త్వస్వరూపుడైన సర్వేశ్వరు డినే ఆరాధించేవారు తులసి, తామర మొదలైన పువ్వులనుపయోగిస్తారు. శృంగారసమాధికి తగిన ఈరూపంలోదిగినవాళ్ళకి ఉమ్మెత్తపువ్వులు, మోదుగ పూలవంటివి కావాలి. మన్మధుడికి తామర, అశోకం, మామిడి, మల్లె, నల్లకలువ అనే అయిదురకాల పువ్వులు బాణాలుగా ప్రసిద్ధం. అటువంటి వాడిని ఆరాధించటానికి ఈపువ్వులే శాస్త్రాల్లో విధించబడ్డట్లు కనిపిస్తోంది. ఇవన్నీ కామానికి కారణమైన రజోగుణాన్ని ప్రకోపించేవి. తమిళశబ్దకోశాల్లో మన్మధుడి బాణాలైదింటిని గురించీ చెప్పినప్పుడు తామరపువ్వుని 'వనజం' అని చెప్పి దానికే ఉన్మత్తం అన్న పేరుచెప్పబడింది. అది పిచ్చిని కలిగిస్తుంది గనుక అట్లా చెప్పి ఉండవచ్చు.

(మత్తమిత్యాది) రజోగుణం ప్రధానమైనవాడు మన్మధుడు గనుక దానికి తగినట్లుగా పిచ్చెక్కించే పువ్వులతో - మదమత్తం అని చెప్పబడే ఉమ్మెత్తమొక్కతాలూకు మంచి నవకండున్న పువ్వులు, ఎఱ్ఱగా మనోహరంగా

ఉండే మోదుగపువ్వులు మొదలైనవాటితో. ఈమె వంశం పరమసాత్త్వికుడైన పరమాత్మని ఆరాధించటానికి శ్రీతులసిని కోసే వంశం. కాని ఇప్పుడు ఇతని కోసం ఈ మదమత్తంఅనే మత్తెక్కించే ఉమ్మెత్త, మురుక్కమనే మోదుగ పువ్వుల కోసం వెతుకుతోంది! (ముపోృతుమ్ ఉన్నడివణఙ్గి) ఒకసారి దండం పెట్టటమే చాలా ఎక్కువ అనుకుంటూంటే అతను చేసే ఉపకారాన్నిబట్టి కదా ఇట్లా మూడుపూటలా ఆశ్రయించటం. "కాలై మాలై కమలమలరిట్టు నీర్, మాలై నణ్ణి త్తొழுతెழுమిన్ - ఉదయం సాయంకాలం తామరపువ్వులతో మీరు పరమాత్మని చేరి నమస్కరించి ఉజ్జీవించండి" అనీ, "కళ్ళవిழ்మ్ మలరిట్టు నీరిఱైఞ్జుమిన్- తేనెలు కారుతున్న పువ్వులతో మీరు ప్రార్థించండి"అనిన్నీ, "విణ్డువాడా మలరిట్టు నీరిఱైఞ్జుమిన్ - చక్కగా వికసించిన పుష్పాలతో మీరు ప్రార్థించండి" (తి.వాయ్. 9-10-1,2,3అనీ, "పూశిత్తుమ్ పోక్కినేన్ పోతు - ఆ పరమాత్మని పూజించటంతో పొద్దు గడుపుతున్నాను" (నా.తిరువం. 63) అనిన్నీ, కాలాన్ని గడపటంకోసమున్నూ, తనకు భోగ్యంగా ఉంటుంది గనుకనూ భగవత్కైంకర్యం చేసే వంశంలో జన్మించిన ఈమె హఠాత్తుగా ఇట్లా ఇతగాడిని ఆశ్రయిస్తోంది. (తత్తువమిలియిత్యాది) నీ స్వరూపం చెడకుండా చూసుకో, జాగ్రత్తపడు అంటోంది. ఇతడిని ఆశ్రయిస్తే లభించేది ఏమీ లేదు అని "ఇతగాడు అబద్ధమే చెప్పి" అని ఒళ్ళుమండిపోయి, అది కేవలం మనస్సులోనే ఉంచుకొనలేక మాటలతో దూషించి అందరికీ తెలిసేలాగ నిన్ను తిట్టకుండా చేసుకోవయ్యా అంటోంది. (ఉన్నై వైతిడామే) ఈమె నిందిస్తున్నది మన్మధుడినా లేక పరమాత్మనా అంటే, ఇద్దరినీ అనిచెప్పవచ్చును. లోకంలో పరమైకాంతులు సర్వేశ్వరుడినే ఆరాధించినప్పటికీ, ఆయన ఆజ్ఞానువర్తులైన నవగ్రహాలూ మొదలైన దేవతలందరూ ఆయనకి కావలసినవన్నింటినీ చేస్తున్నారు. పరమైకాంతికానివాడికి వర్షం, వేడి, మొదలైనవాటిని ఇచ్చే దేవతలేకదా పరమైకాంతికీ వాటిని ఇచ్చేది. కనుకనే ఆండాళ్ పెరుమాళ్ళని ఆరాధించినా, ఆమె కృష్ణుడిని పొందేటట్లు చేసేవాడు, మిగతా స్త్రీల విషయంలోలాగనే ఆ అధికారాన్ని పొందినవాడు మన్మధుడే. కనుకనే ఈమె పుష్పబాణాలను ఎక్కుపెట్టి అంటూ చెప్తోంది. అతను వేయవలసిన

మన్మధబాణాలను సంధించకపోతే, ఈ మన్మధుడికి నిజంగానడవదు. అంచేత తనకి తరువాత ఏదో చెడితే తప్ప అసలు తత్త్వం తెలుసుకోలేడు. గోవర్ధనపూజని చూసి దేవేంద్రుడు పట్టపాట్లు ఇతను చూసినట్లు లేదు. తోవిందుడు అని భావించినపుడు ఆవిషయం కూడా తల్చుకోవాలికదా! తనని ప్రత్యక్షంగా ఆరాధించలేదే అని తల్చి ఇతను చెయ్యవలసిన కార్యాన్ని చెయ్యకపోతే ఇతడిని తత్తువమిలి అని చెప్పడం తగినదే అని ఆండాళ్ భావించింది. (వాశకత్తழிత్తు) అనటానికి అనంగుడు, కాముడు, మన్మధుడు అన్న పదాలు మన్మధుడిని చెప్పేవని భావించటమే తప్పులా ఉంది. ప్రకారంగాకూడా అతడిని ఇక భావించనక్కరలేదు. "సాక్షాదపి అవిరోధం జైమినిః" అన్నదే సరిపోతుంది. కర్మాధీనమైన అంగంలేనివాడుగనుక, అనంగుడు భగవానుడే, కామించబడేవాడు కాముడు. మనస్సుని మధనం చేసేవాడే మన్మధుడు అని భావం. సర్వేశ్వరుడునీ నిందించాలి. తననే ఈమె పొందాలి అని ఈమె ధరించిన మాలలనే తాను వేసుకొనివచ్చె ఈయన ఈమెకి నిందవచ్చేదాకా ఏమీ చేయకుండా ఉండిపోయి ఈనోమునోచేదిగా అయితే వాల్లభ్యం పొందిన ఈమె ఊరికే ఉండగలదా? "ప్రణయాచ్చాభిమానాచ్చ పరిచిక్షేప రాఘవం" అన్నది చూడండి మన్మధుడు నీకు లొంగినవాడై పుష్పబాణాలుసంధించగలవాడై ఉండగా, అతను అలా చెయ్యకుండా ఉండటం నువ్వు అతనిని ఆజ్ఞాపించకపోవటంవల్లనే కదా అని ఇతనినిఈమె నిందించవచ్చు. తత్తువమిలి అనటానికి మన్మధుడినిగురించి నీకు అంతర్యామిత్వం లేదా అని అనటమే దీని లక్ష్యం. (కొత్తలర్ఇత్యాది) ఒకపువ్వుని నేను నీమీద వేస్తే ఒకగుత్తిపూలబాణాలతో నాకు జహోయపడాలి సుమా అన్నమాట. ఇట్లా మన్మధుడికి అంతర్యామివై ఉన్న నీకు నమస్కరించి మన్మధుడిని నిర్దేశిస్తోందన్నమాట. "శరవర్షం వవర్షహ" అని రామాయణంలో చెప్పినట్లుగా పదులు, నూర్లు, వేలకివేలు బాణాలని ఎక్కుపెట్టి శ్రీరామచంద్రుడు వేసినట్లుగా గుత్తులుగుత్తులుగా నువ్వుకూడా పూలబాణాలని వెయ్యాలి. మమ్ములను రక్షించటానికి కంకణంకట్టుకున్నవాడి తిరునామాన్నికూడా

మనసులో పెట్టుకో.

గోవిందుడు - వేంకటాచలపతిగానే గోవిందుడు సేవ సాయించటమే కాదు, వేంకటాచలపతిని అందరూ గోవిందా, గోవిందా అని పిలవటం ప్రసిద్ధం. ఆయన శ్రీకృష్ణుడు కనుకనే గోవిందుడు కూడా అవుతున్నాడు. ఇంద్రుడు గోవిందపట్టాభిషేకం చేసి కృష్ణుడికి దాసుడవటాన్ని తెలియచెయ్యటానికే ఇక్కడ గోవిందన్ అని ప్రయోగం కూడా. (విత్తకన్ వేఙ్గడ వాణన్) పరమపదంలో నిత్యసూరులందరూ సభలో ఉండగా వేంచేసి వారికి సేవసాయిస్తూ ఉండేవాడు దాన్ని వదలివేసి, అడివి, అందులో ఉండే వానరాలూ, మృగాలూ, వేటగాళ్ళు వీళ్ళందరికీ సేవ సాయిస్తూ తిరుమలలో వచ్చి వేంచేసిఉన్నటువంటి సమర్థుడు. "మికుమతత్తేన్ విణ్డమలర్కొణ్డు విఱల్ వేఙ్గడవనైయే కణ్డు వణఙ్గుమ్ కళిఱు - తిరుమలకొండమీద ఉన్న ఏనుగు. దాని కపోలాలనుంచి నోటిలో ప్రవేశించే మదజలం. అది ఎంత ఎక్కువగా ఉందంటే ఆమదజలంతో నోరు పుక్కిలించి, ఆచమనం చేసి పవిత్రమైంది ఆ ఏనుగు. మీదినుంచి కిందదాకా జలప్రవాహంలాగ వచ్చి పడుతున్న మిగిలిన మదజలంతో కాళ్ళుచేతులు కడుగుకొని తిరువారాధనకి సిద్ధమౌతోందిట అది. ఇంకా మిగిలిన మదం తీసుకొని తొండంతో (కల్పించిన) తేనెతోనిండుగానవనవలాడుతున్న, అప్పుడే వికసించిన పువ్వులతో గొప్ప బలవంతుడైన తిరుమలస్వామిని సేవించి నమస్కరిస్తున్నది" (మూ.తిరువం.70) అనిన్నీ, "వైప్పన్ మణివిళక్కామ్ మామతియై మాలుక్కెన్ఱెప్పోదుమ్ కైనీట్టుమ్ యానైయై - చక్కని చంద్రుడిని తెచ్చి తిరు వేంగడముడైయానుకి మంగళదీపంగా పెట్టుదామని ఆ చంద్రుడిని పట్టుకునేందుకు ఎప్పుడూ మీదికి ఎత్తిన తొండాన్ని విసురుతూనే ఉందట తిరుమలకొండమీద ఒక ఏనుగు" (నా.తిరువం.46) అనిన్నీ దీపం పెట్టేవీ, తిరువారాధనం చేసేవీ ఇవే గదా! "శూట్టునన్మాలైకళ్ తూయనవేన్ది విణ్ణోర్కళ్ నన్నీరాట్టి అమ్తూపమ్ తరానిఱ్కవేయఙ్గు - పరమపదంలో నిత్య సూరులు పరిశుద్ధమైన తీర్థజలంతో నీకు తిరుమంజనం చేసి, పరిశుద్ధమైన పువ్వులతో

కట్టిన అందమైన మాలలని నీకు సమర్పించటానికని చేతుల్లో పట్టుకొని మంచి ద్రవ్యాలతో నీకు ధూపం వేసి, అక్కడ నించున్నారు.'' (తిరువిరుత్తం 21)అన్నదానికంటేకూడా ఇది నీకు భోగ్యమైనదిఅనిగదా ఇక్కడికి నువ్వు వేంచేసేవు! (వేఙ్గడవాణనెన్నుమ్ విళక్కినిల్) పరమపదంలో స్వామి స్వరూపం కొడికట్టినట్లైపోయిందట. తిరుమలకి వచ్చిన తరువాతనే ఆయన స్వరూపగుణాలకి ఒక మంచి ప్రకాశం వచ్చిందట. కొండమీద వెలిగించిన దీపంగదా! ''వేడార్ తిరువేఙ్గడమ్ మేయ విళక్కు - వేటగాళ్ళు నిండుగా ఉన్న తిరుమలలో నిత్యవాసం చేస్తున్న ప్వరూపరూపగుణాలని ప్రకాశింప చేసుకుంటూ ఉన్న దీపం'' (పె.తిరుమొ. 4-7-5)గదా! తిరుమలలో వేంచేసిన తరువాతనే ఆయన ఉజ్జ్వలంగా ప్రకాశిస్తున్నాడట. 3

*మూ. శువరిల్ పురాణనిన్ పేరెழுతి చ్చుఱవనల్ కొడిక్కళుమ్దురఙ్గఙ్గళుమ్*
*కవరిప్పిణాక్కళుఙ్గరుప్పువిల్లుఙ్గాట్టిత్తన్దేన్ కణ్డాయ్ కామతేవా!*
*అవరైప్పిరాయన్దొడఙ్గియెన్నుమాతరి త్తెழுన్దవెన్ తడములైకళ్*
*తువరైప్పిరానుక్కే శఙ్గఱ్ప్పిత్తుత్తొழுతువైత్తేనొల్లైవితిక్కిఱ్ఱియే. 4*

ప్రతిపదార్థము: *కామతేవా!* = ఓ, మన్మథా! *పురాణమ్* = చాలకాలము నుండియు ఉపకారకుడవైనవాడా!, పురాణములలో- ప్రసిద్ధములైన *నిన్ పేర్* = నీ పేరులు *శువరిల్ ఎழுతి* = గోడలపై వ్రాసి *చుఱవమ్* = సురమీనులను పేరుగల చేపలైన *నల్ కొడిక్కళ్ ఉమ్* = మంచివైన నీయొక్క జెండాలను, *తురఙ్గఙ్గళ్ ఉమ్* = గుర్రములను, *కవరిప్పిణాక్కళ్ ఉమ్* = ఆడు చమరీ మృగములను(చామరములను పట్టుకొనియున్న స్త్రీలను) *కరుప్పువిల్ ఉమ్* = చెరుకుగడలను విల్లును, *కాట్టిత్తన్దేన్ కణ్డాయ్,* = ఎదురుగా తెచ్చి(గోడమీద వ్రాసి)(నీకు భవ్యమైనవిగా చూపి) సమర్పించేను *అవరైప్పిరాయమ్ తొడఙ్గి* = వారి చిన్నప్పటినుండినీ, *ఎన్నుమ్ ఆతరిత్తు* = ఎల్లప్పుడును ఆదరించి *ఎழுన్ద* = పెరిగిన *ఎన్ తడమ్ ములైకళ్* = విశాలములై యౌవనముతో నిండియున్న నా స్తనములు *తువరైప్పిరానుక్కు* = ద్వారకానాయకుడైన ఉపకారుని

(కృష్ణుని)కి **ఏ** = అనియే **సజ్జప్పొత్తు** = నిశ్చయించి **తొళ్లుతువైత్తేన్** = (నీకు) నమస్కరించి యున్నాను **ఒల్లె** = తొందరగా **విత్తిక్కిఱ్ఱి** = (నేను అతనిని చేరు నట్లు) నియమించగలవు.(చెయ్యవలెను.)

వ్యాఖ్యానము. - నాలుగవ పాశురము. (శువరిల్ ఇత్యాది) తనకున్న తొందరచేత ఒకటి చెయ్యబోయి కృష్ణుడిని తలచుకోగానే ఈ మన్మథుడిని మరిచిపోవచ్చుకదా! అందుకని వాని పేరును గోడమీద వ్రాసుకొన్నదని భావన. ఇతని విషయంలో ఈమెకి ఇతని విషయంలో "ఎళ్ళుతి వాశిత్తుమ్ కేట్టుమ్ వణజ్గి - వ్రాసియు, చెప్పియు, వినియు నమస్కరించి" అని నాన్ముకన్‌తిరువందాది- 63వ పాశురములో చెప్పినట్లు అయింది. (పురాణ) ఎప్పటినుంచో విశ్లేషంచెందినవాళ్ళని తిరిగి ఒకటిగా చేసేవాడివి గదా నువ్వు! ఇక్కడ పురాణ అంటే అతని నామానికి చిహ్నంగా భావించాలంటారు శ్రీమాన్ ఉత్తమూర్‌వారు.. దీన్ని సూచకపదంగా చెప్పుకొన్నప్పుడు, చాలాకాలంనించీ నాకు ఉపకరిస్తున్నవాడా! అనే అర్థంలో చెప్పుకున్నట్లైతే, ఆండాళ్ బాల్యం ఆమెకి పూర్వపురోజులుగా గ్రహించాలి. అప్పుడు ఆమెకి అతడు చేసిన ఉపకారాలు ఏమిటి అని పరిశీలిస్తే, "పణ్ణుయతాక ప్పిరిత్తారై శేర్‌త్తు ప్పోరుమవన్లో నీ - పూర్వంనుంచీ నువ్వు విశ్లేషంపొందినవాళ్ళని తిరిగి కలుపుతావనే ప్రసిద్ధి ఉన్నది కదా" అని పెరియవాచ్చాన్పిళ్ళైగారి వివరణం కదా! వారిప్రకారం పురాణ అనే పదప్రయోగం కనబడుతోంది. (శుఱవనల్ కొడిక్కళుమ్) గరుడ ధ్వజంగలవాడితో ఉంటున్న వాసనవల్ల మకరధ్వజుడిని తల్చుకొనేటట్లుగా వచ్చి పడింది. "శుఱవమ్" అనేది ఒకరకమైన చేప. (తురజ్గజ్గళుమ్) కృష్ణుడి రథానికి పూన్చిన గుర్రాలని తలవటం తప్పిస్తే, ఇతగాడి గుర్రాలనే తలుచు కుంటూంటుందట.

(కవరిప్పిణాక్కళుమ్) పరమపదంలో శ్రీమన్నారాయణుడికి చామర కైంకర్యం చేస్తూండే విమల మొదలైనవాళ్లని తలచుకొనని సమయాలల్లో మన్మథుడికి చామరం వీస్తూండే స్త్రీలనే తలచుకొనటమే ఈమె చేస్తూం టుంది. (కరుప్పు విల్లుమ్) "శార్‌జ్గమెన్నుమ్ విల్లాణ్డాన్" అని పెరియాళ్వార్ పాయించినట్లుగా అని ఆ పరమాత్మశార్‌జ్గధారియై ఉండడాన్ని తల్చుకోవడం

తప్పిస్తే, చెరుకుగడని విల్లుగా గలవాడిని తల్చుకోవటమే. ఇక్కడ పిణా అంటే ఒక స్త్రీ నామం అని అర్థం. అందువల్ల కవరి అంటే చామరం గనుక చామరకైంకర్యం చేసే స్త్రీలు అని అర్థం చెప్పి, సర్వేశ్వరుడికి చామరకైంకరర్యం చేసే విమల మొదలైనవాళ్ళలాగ మన్మధుడికి కూడా కొంతమంది ఉంటారుగదా! అని పెరియవాచ్చాన్పిళ్ళై వ్యాఖ్యానంలోని భావం. అలాంటప్పుడు కవరి అనేపదం కబరి అని మార్పు చెంది, అంటే ముంగురులు అని అందమైన కేశపాశాలు కలిగిన నారీమణులు అని కూడా అర్థం చెప్పవచ్చు. స్త్రీలందరూ మన్మధుడి పరికరాలేకదా! మరొక విషయం ఏమిటంటే, పిణా అన్నపదానికి స్త్రీకి సాధారణమైన నామమే అయినా, కొన్ని ఆడచమరీమృగాలని విశేషార్థంగా చెప్పటం కూడా ఉండడంవల్ల ఆ అర్థాన్ని కూడా చెప్పుకొనటం తప్పులేనప్పుడు సామాన్యార్థాన్ని ఎందుకు చెప్పు కోవాలి? అని ప్రతిపదార్థంలో మరొక అర్థాన్ని తీసుకున్నారు ఉత్తమూర్‌వారు. చమరీమృగాన్ని వదిలేసి స్త్రీ అనే అర్థాన్ని తీసుకొననక్కరలేదనటానికి కవరి అని ప్రత్యేకంగా పదప్రయోగం జరిగింది. అంతే కాకుండా తరువాత చెప్పబడినవన్నీ - చేపలు, గుర్రాలు, మొదలైనవి తిర్యగ్జాతికి చెందినవే అయి ఉండటంవల్ల కవరిప్పిణై అన్నప్పుడు చమరీమృగం అనే తిర్యగ్జాతి తగి ఉంటుందికదా అంటారు వారు. (కాట్టిత్తన్దేన్ కణ్డాయ్) ఈమె తనమనస్సులో అనుకున్నవన్నింటినీ మనకి చెప్పాలని అనుకుంటోందేమో. వాహనాలన్నీ తిరువారాధనసమయంలో సేవించడం అలవాటైపోవటంవల్ల అదేవాసనతో ఇక్కడకూడా వాటినే తలుచుకుంటోంది. ఏమిటావాసనంటే సమస్తైశ్వర్యాలతో నున్నపరమాత్మని ఆరాధించటంఅనే అలవాటువల్లకలిగిన వాసన. (కామదేవా) ఇష్టప్రాప్తిని పొందటానికి ఆస్వామి కడుపునపుట్టినవాడినే ఉపయోగించుకొన వలసిన దశగదా ఈమెది!

(అవరైప్పిరాయన్దొడఙ్గి) "బాల్యాత్ప్రభృతి సుస్నిగ్ధః" అని రామాయణంలో లక్ష్మణస్వామి చిన్నప్పటినుంచీ రాముడిని విడిచి ఉండలేక పోవటంలాగనే, ఈమెకికూడా ఆ స్వామిని ఆరాధించటం అనే చిన్నప్పటి నుంచీవచ్చిన అలవాటు. (ఎన్ణుమాతరిత్తు ఎழுన్దవెన్ తడైములైకళ్) ఎప్పుడూ

కూడా అతనినే ఆదరించి, ఆ ఆదరమే పోషకంగా పెరిగి, అనుభవించేవాడి చేత అనుభవించకుండా ఉండలేనిస్థితిలోఉన్న స్తనములను. ఇది పెరియ వాచ్చాన్పిళ్ళైగారి వ్యాఖ్యానం.

అయితే ఉత్తమూర్‌వారి అభిప్రాయం వేరుగా ఉన్నది. అవరై అన్న పదం "అవరమ్"అన్న సంస్కృతపదానికి వికృతిగా వచ్చింది. "అవరైప్పిరాయమ్" అన్న పదాన్ని "అవరై" అని విడదీసి సర్వేశ్వరుడిని చెప్పి, "ఆతరిత్తు - ఆదరించి" అన్నదాంతో చేర్చి చెప్పటం అంత స్వరసంగా కనబడదు. అంతే కాదు, బహువచనప్రయోగానికి కూడా కుదరదు. ఘనమైన స్తనములు అవే అతనిని ఆదరించేటప్పుడు నేను వాటిని మరొకరికి సంకల్పించటం అనేది కుదురుతుందా? అచేతనాలైన ఆస్తనాలకే ఆయనకేచెందాలని అనిపించి నపుడు చేతనురాలినైన నేను మరొకలా ఉండగలనా అని ఈ ప్రయోగానికి భావం అంటారు వారు. పైగా, "నేను పుట్టటమే ఆయననే తల్చుకొని" అంటే, శరీరం మరొకరికి శేషం కారాదన్నమాట. శరీరమే ఆయనకోసం పుట్టింది అంటే, మరొకవిధంగా దాని ఉపయోగం ఎలా పొసగుతుంది? తడములైకళ్ - ఘనములైన స్తనములు, అనే అంగాలు అని ప్రత్యేకంగా చెప్పటం భర్తగా కూడా ఆయననే తాను స్వీకరించాలనే భావంకూడా కలుగుతుంది. ఆయనకి ఆ అంగముల ఘనత్వాన్ని గురించి చెప్పటం కూడా సిద్ధిస్తుంది. భూమికి పర్వతములు స్తనాలౌతాయిగదా! "స్తనభరనమితాంగీ" అనే ప్రయోగం గమనించతగినది. కనుక, ఈమె, "నీళాతుఙ్గస్తనగిరితటీసుప్తమ్" అని చెప్పినట్లుగానున్న కృష్ణుడికి శిక్షణగరిపి, తనవశం చేసుకున్నట్లుగా ఉన్నది అంటారు.

(తువరైప్పిరానుక్కే శఙ్గఱ్పిత్తు) శత్రువులని జయించి, తనను కోరిన స్త్రీలని వశపరచుకొని వాళ్లని సుఖంగా జీవింపచెయ్యటానికి, ద్వారకలో వేంచేసినవాడు, పదహారువేలమంది రాణులకిన్నీ ప్రథమసంశ్లేషాన్నిచ్చి ఉపకారకుడైనవాడే ఈ స్తనాలకి అనుభవాన్ని ఇవ్వటానికి కావాలి. (తొఱ్ఱుతు వైత్తేన్) అతగాడికి అని అనుకుంటే, ఇక అతడే ఆరాధించబడేవాడు అవుతాడు గదా! (ఒల్లై వితిక్కిఱ్ఱియే) నేను ఎంతగా ఆరాటపడుతున్నానో చూసేవా!

ఇక ఈ స్తనాలయౌవనంకాస్తా నశించేలోపుగానే ఆయనతో చేర్చవా నాయనా? ఆయనతో నన్ను చేర్చగలవాడివి నువ్వేగదా! 4.

అవతారిక: మరొకరిని భర్తగా స్వీకరించి శరీరాన్ని అతనికి శేషంగా చేసినప్పటికీ, పారమైకాన్త్యానికి లోటు లేదు. లోకంలో ఉన్న స్త్రీలందరిలో ఎంతమంది పరమైకాంతులు లేరు? అంతేకాక ఒల్లై వితిక్కిఱ్ఱియే అని చెప్పుతున్నావే, ఎంత వేగం చెయ్యాలి? అనే ప్రశ్నకి వివరణం తరువాతి పాశురం. స్తనాలు రెండింటిని గురించినవి రెండు పాశురాలైనాయి. కనుక ఈవిధంగా చెప్పిన అంశాన్ని వివరించటంవల్ల ఇక్కడ కామదేవుడి అర్చనాంశమేమీ చెప్పబడటం లేదు.

*మూ.వానిడైవాழுమవ్వానవర్క్కు మఱైయవర్ వేళ్వియిల్ వకుత్తవవి*
*కానిడైత్తిరివతోర్నరిపుకున్దు కడప్పతుమ్మోప్పతుమ్శెయ్వతొప్ప*
*ఊనిడైయాழிశఙ్గుత్తమఱ్కెన్ఱున్ని ఎழுన్దవెన్ తడములైకళ్*
*మానిడవర్క్కెన్ఱు పేచ్చుప్పడిల్ వాழகిల్లేన్ కణ్డాయ్ మన్మతనే.*

ప్రతిపదార్థము: **మన్మతనే** = మన్మథుడా! **వానిడై** = స్వర్గలోకంలో **వాழுమ్** = గొప్పగా జీవిస్తున్న **అవ్వానవర్క్కు** = అటువంటి దేవతలకి **మఱైయవర్** = ఇక్కడున్న వేదవేత్తలైన బ్రాహ్మణులు **వేళ్వియిల్** = యాగంలో **వకుత్త** = ఏర్పాటుచేసిన(సమర్పించిన) **అవి** = హవిస్సును **కానిడై** = అడవిలో **తిరివతోర్** = తిరిగేటటువంటి నీచమైన ఒక **నరి** = నక్క **పుకున్దు** = యాగశాలలోపలికి ప్రవేశించి **కడప్పతుమ్** = తాను తినటం, **మోప్పతుమ్** = వాసనచూడటం, **శెయ్వతొప్ప** = చెయ్యటంలాగ **ఆழி** = సుదర్శనాన్నీ, **శఙ్గు** = పాంచజన్యాన్నీ **ఊనిడై** = శరీరం(విగ్రహం)తో ధరించిఉన్నటువంటి **ఉత్తమఱ్కు** = పురుషోత్తముడికే **ఎన్ఱు** = అని **ఉన్నిత్తు** = ఆదరించి**ఎழுన్ద** = వృద్ధిచెందినటువంటి **ఎన్** = నాయొక్క **తడమ్ ములైకళ్** = పెద్దవైన స్తనాలు **మానిడవర్క్కెన్ఱు** = మనుష్యులకోసం అనేటటువంటి **పేచ్చు** = మాట **పడిల్** =

లోకంలో ఉన్నట్లైతే ***వాళ్ళకిల్లేన్*** = నేను భరించి జీవించలేను ***కణ్ణాయ్*** = గదా!

వ్యాఖ్యానం: అయిదవ పాశురం. ఈ పాశురంలో వానిడై - కానిడై, వామ్ - తిరివతు, అవ్వానవర్ - ఓర్ నెరి అని ఒకదానికొకటి ప్రత్యక్షంగా ఎన్నోవిధాలుగా భిన్నమైనవిగా చెప్పటం గమనీయం. అవ్ అనే అకారం వాటి జ్ఞానము, శక్తి మొదలైనవాటిని, వేదప్రసిద్ధినీ సూచిస్తుంది. (వానిత్యాది) స్వర్గాది భోగభూములలో సుఖంగా కాలం గడపగలిగినవారికి. "దేవాన్ భావయతా అనేన తే దేవా భావయన్తు వః। పరస్పరం భావయన్తః శ్రేయః పరమవాప్స్యథ" అని చెప్పినట్లు ఇక్కడున్న వేదవేత్తలైన బ్రాహ్మణులు దేవతలని ఉపాసించదగినవాళ్ళుగను, వాళ్ళు వీళ్ళు కోరుకొన్నవాటిని ఏర్పాటుచెయ్యగలిగినవాళ్ళుగానూ, సర్వేశ్వరుడిశ్రీపాదాలనిసేవిస్తుండే వాళ్ళుగానూ ఒక దృక్కోణం ఉన్నది కదా! వేదాన్ని అభ్యసించినవారున్నూ వేదాన్ని అనుసంధిస్తున్నవాళ్ళున్నూ అయిన బ్రాహ్మణులు తాముచేసే గొప్పగొప్పయాగాల్లో దేవతలని ఆవాహనం చేసి, వాళ్ళకి అని చెప్పి హవిస్సులను ఏర్పాటు చేస్తారు. వాళ్ళు అక్కడున్నప్పుడే ఆ హవిస్సులను స్వీకరిస్తారు. మనుషులు తిరగనటువంటి అరణ్యాల్లో తిరిగే నక్కలాంటి క్షుద్రజంతువు లోపలికి రాకుండా కంచెలవంటివాటిని ఏర్పాటు చేసినా, వాటిని ఎలాగో దాటి యాగశాలలోకి ప్రవేశించి దగ్గరకి వచ్చినా, మొదట వాసనచూడటం, తినటం ప్రాణుల స్వభావం. అందుచేత వాసన చూస్తుంది. ఆలోపుగా అక్కడున్నవాళ్ళు దాన్ని అడ్డుకొని తరిమివేస్తారు. దానిని అనుభవించటానికి మరి పనికిరాకుండాఅయిందన్నమాట. మనుష్యులకు ఈమె భోగ్యురాలు అనే మాటే హవిస్సు ఏవిధంగా నక్కవంటి క్షుద్రజంతువు వాసనచూస్తేనే ఎలా సమర్పించటానికి పనికిరాకుండా పోతుందో, అలాగే ఈమె ఆ సర్వేశ్వరుడికి భోగ్యురాలవటానికి మరి పనికి రాకుండా పోతుందన్నమాట. అటువంటిది ఆమె సహించి జీవించలేదు. మరొకడికి అనే భావనచెయ్యటాన్నే సహించలేదు. కనుక అటువంటి మాట రాకుండా ఉండటానికి ఆమె ప్రయత్నం అన్నమాట. ఎప్పుడూకూడా సర్వేశ్వరుడికే

భోగ్యరాలను నేను అనే తన అవతారశ్రేష్ఠతని తెలియజేస్తున్నదన్నమాట.

(ఊనిడైయిత్యాది) ఆసర్వేశ్వరుడి దివ్యమంగళవిగ్రహాన్ని సేవించండి. నాలుగు భుజాలతో ఉన్నాడాయన. "వెఱుమ్పుఅత్తిలే ఆలత్తివழிక్క వేణ్డుమ్పడి - ఒక కారణంవల్ల అని చెప్పటానికి లేకుండా, కేవలం ఆ సర్వేశ్వరుడి దివ్యమంగళవిగ్రహానికే హారతి పట్టాలనిపించేటట్లుగా" ఉన్నటువంటి సుందరమైన స్వామి విగ్రహం శ్రీసుదర్శనచక్రాన్నీ, శ్రీపాంచజన్యమనే శంఖాన్నీ ధరించి, ఆ దివ్యమంగళ విగ్రహసౌందర్యం సేవించుకొనేవారి కోసమే అని ఉండటంవల్ల పురుషోత్తముడై ఉన్నటువంటివాడు. ఆయనకి రెండు చేతుల్లో శంఖచక్రాలున్నాయి. మరి రెండు చేతులతో వాటిలా ఉన్న నా పెద్దవైన స్తనాలను, ఆ శంఖచక్రాలను ధరించినట్లుగా తాను అనుభవించటమే తగినది. తాము ఆయనకే అని నిశ్చయించుకొని ఆ భావనే పోషకంగా పెరిగి వృద్ధిచెంది ఈ స్తనాలు సహజంగా అభినివేశాన్ని పొందిఉన్నాయి. అందు చేతనే నిత్యసూరులకి సాటైనవి ఈ స్తనాలు అంటున్నదన్నమాట. (మానిడవర్క్కు) ఇక్కడ మానిడవర్ అని బహువచనప్రయోగం జరిగింది. ఎందుకలా ప్రయోగించబడింది అంటే, ఎవరికి ఈమెను కట్టబెట్టాలి అని ఆలోచిస్తున్న బంధువులు వాళ్ళవాళ్ళకి తోచిన ఎంతోమంది మనుష్యులని గురించి తలుచుకుంటున్నారనే విషయాన్ని మనకి తెలియచెప్పటానికి ఇక్కడ బహువచనప్రయోగం జరిగింది. ఆండాళ్‌ను పరిగ్రహించటానికి తగకపోవటంలో అందరు మనుష్యులూ ఒకటే! (పేచ్చుప్పడిల్) చిన్న వయస్సవటంవల్ల ఇంకా మరికొన్నిరోజులవరకూవివాహం చెయ్యకుండా ఉన్నా, తప్పులేదు అని బంధువులు నిర్బంధంచేత ఏమీ అనటం లేదు. నాన్నగారుకూడా నా గుణాలను అనుభవిస్తూ వస్తున్నారుగనుక ఏమీ చెయ్యకుండా ఉన్నారు. వయస్సువచ్చిందంటే బంధువులందరూ మీదపడిపోయి ఎంతోమందిని వరులుగా చూపిస్తూ, వాడికి ఇచ్చి వివాహం జరిపించండి, ఈమె కృష్ణుడంటూ పిచ్చెక్కిపోతోంది, ఇదెక్కడి మూఢభక్తి! దేముడు భర్తగా ఉంటాడా ఎక్కడైనా" అంటూ ఎకసక్కాలాడేవారు. అటువంటి మాటలు రావటానికి ముందుగనే నన్ను, నాద్వారకాధీశుడితో చేర్చాలి అని

అంటోందన్నమాట. నాకూ తెలియకుండా, అతనికీ తెలియకుండా లోకంలో వాళ్ళు ఈమె మనుష్య మాత్రుడికి భోగ్యమైనది అని అనుకుంటూంటే, నేనది భరించి బతుకలేనుకదా అంటుంది ఆండాళ్. "ఇతరులకు భోగ్యములు" అని చెప్పుకోవటమనేవిషయం ఆమె స్వరూపానికే బాధకమైనది. అంటే, దానిగురించితనకి తెలియనిదశలో కూడా బాధించేదే అన్నమాట. అలాగే భగవంతునికి చెందిన విషయంగురించి తనకి తెలియకపోయినా అది తాను జీవించి ఉండటానికి కారణమౌతుందన్నమాట. "రావణుడు రాముడి మాయాశిరస్సుని చూపిస్తే లోకం లోని మిగతా స్త్రీలలాగే ఇంకా సీతాదేవి జీవించే ఉన్నదే, దానికి కారణ మేమిటి" అని నంజీయరువారిని ఒకరు అడిగితే, "ఈమె బతికి ఉండడానికి కారణం రాముడు బతికి ఉండడమే కారణం. ఆవిషయం దైవానికి తెలుసును గనుక ఆమె బతికే ఉన్నది. ఈమె జీవించి ఉండటానికి కారణం ఆయనమీద ప్రతిపత్తి ఉండటమూ, లేకపోవటం కాదు, రాముడు జీవించి ఉండటమే" అని చెప్తారు. (మన్మతనే) సర్వేశ్వరుడికడుపున పుట్టిన వాడివికదా! నాస్థితి ఎలా ఉందంటే, ఆయనకి చెందినవాడివి, నీమాట ఆయన వింటాడు, ఆ విధంగా ఆయనని చేరి ఆయనచేత అనుభవించబడాలి అనే నాకోరిక ఈవిధంగానైనా తీరుతుందేమో అన్నంతగా ఉన్నదిగదా నా ఆర్తి! అంటోంది ఆణ్డాళ్. 5

అవతారిక: భగవంతుడినే తల్చుకుంటూ బ్రతికే వాళ్ళు ఒకరితో ఒకరు భగవంతునివిషయాలు చెప్పుకుంటూ కాలక్షేపం చెయ్యటానికి తమతోబాటుగ సాత్త్వికులని కూడా చేర్చుకొని కాలాన్ని గడుపుతుంటారు. అట్లాగే, కామబాధ అనుభవిస్తున్నవాళ్ళు ఆ బాధను తీర్చుకొనటానికి రాగప్రయుక్తమైన నడువడి గలవారిని ఆశ్రయిస్తారు. ఆవిధంగా ఆణ్డాళ్కూడా తనఅభీష్టాన్ని తీర్చుకునేందుకు రజోగుణప్రధానుడైన కామదేవుడిని ఆశ్రయిస్తోంది. కామతంత్రాన్ని అధ్యయనం చేసిన వాళ్ళు ఎంతోమంది నుండి గొప్పగొప్ప ఆశీర్వాదాలని పొందుతుండటాన్ని చెప్పి, కృష్ణుడు తనని కటాక్షించాలని కోరటాన్ని ఇక్కడ బైటపెడుతున్నది. నోము మాఘమాసంతో ఆగకుండా ఫాల్గుణమాసంలో

కూడా నడవటం ఇక్కడ చెప్పబడుతోంది.

**మూ. ఉరువుడైయారిళైయార్కళల్లార్ ఓత్తువల్లార్కళై క్కొణ్డువైకల్**
**తెరువిడైయెతిర్కొణ్డుపఙ్గునినాళ్ తిరున్దవేనోఱ్కిన్ఱేన్ కామతేవా!**
**కరువుడై ముకిల్వణ్ణన్కాయావణ్ణన్ కరువిళైపోల్వణ్ణన్ కమలవణ్ణ**
**త్తిరువుడై ముకత్తినిల్ తిరుక్కణ్కళాల్ తిరున్దవే నోక్కెనక్కరుళ్**
**క్కణ్డాయ్. 6**

ప్రతిపదార్థము : **కామతేవా!** = ఓ మన్మథదేవా! **పఙ్గునినాళ్** = ఫాల్గుణ మాసంలో **వైకల్** = ప్రతిరోజూ **ఉరు ఉడైయార్** = శరీరసౌష్ఠవమున్నవారును **ఇళైయార్కళ్** = యౌవనములోనున్నవారును **నల్లార్** = మంచి నడువడి గల వారును **ఓత్తు** = (కామతంత్రములను) అధికరించి **వల్లార్కళై** = అనుష్ఠించగల సమర్థులైన భాగవతులను **కొణ్డు** = ఆహ్వానించి వారిని ముందుంచుకొని **తెరు ఇడై** = (నీవు వేంచేయు)మార్గమధ్యంలో **ఎతిర్కొణ్డు** = ఉపచారములతో ఎదురుగా వచ్చి, ఆహ్వానించి **తిరున్ద ఏ** = ఒదిగియుండునట్లు **నోఱ్కిన్ఱేన్** = నోము నోచుచున్నాను **కరు ఉడై** = జలములను నిండుగా త్రాగియున్న **ముకిల్** = మేఘంవంటి **వణ్ణన్** = శరీరముగలవాడును, **కాయావణ్ణన్** = కాయా పుష్పము(అవిశెపువ్వు)వంటి నవకమును గలవాడును **కరువిళైపోల్వణ్ణన్** = నల్లకలువపూవురంగుగల శరీరముగల శ్రీకృష్ణుడు **కమలమ్వణ్ణమ్** = ఎర్ర తామరపువ్వువంటి వర్ణముగల **తిరు ఉడై** = కాంతిగల(సమస్తమైన గొప్ప తనమును గల) **ముకత్తినిల్** = తిరుముఖ మండలంలో ప్రకాశిస్తున్నటువంటి **తిరుక్కణ్కళాల్** = ప్రీతితో నిండిన కళ్ళతో **తిరున్ద ఏ** = నేను తేరుకొను నట్లుగా(బాగుగా ప్రతి అవయవమును) **నోక్కి** = విశేషముగా నన్ను కటాక్షించు నట్లు **ఎనక్కు** = నన్ను (నీవు) **అరుళ్ కణ్డాయ్** = కృపచేయవలెను.

వ్యాఖ్యానము: ఆరవపాశురము. సర్వేశ్వరుడికి కైంకర్యం చెయ్యదల్చిన వారు "వేదమ్ వల్లార్కళైక్కొణ్డు విణ్ణోర్ పెరుమాన్ తిరుప్పాతమ్ పణిన్దు - వేదవేత్తలద్వారా నిత్యసూరినాయకుని శ్రీపాదములకు కైంకర్యము చేసి" అని

చెప్పినట్లుగ, వేదవేత్తలైన వైదికులను ముందుపెట్టు కొని తమ కార్యాలను నెరవేర్చుకొన్నట్లుగా, రాజసదేవత అయినటువంటి మన్మధుడిని ఉపాసించ టానికి ఆండాళ్ కొంతమంది తగినవాళ్ళని ముందుంచుకొని మొదలుపెట్టు తోందని, వారెవరు అంటే మన్మధుడి మనస్సుకి నచ్చినవారని, అంటే కామ శాస్త్రప్రవీణులని, వారిద్వారా తనను కృష్ణుడితోచేర్చి రక్షించాలని కోరు కుంటోంది. ఓత్తు అంటే అధికరించి అని అర్థం. ఈ ప్రకరణానికి తగినట్లు అధికరించినవారెవరూ అంటే కామసూత్రమనే వేదాన్ని ఇక్కడ చెప్తున్నారన్న మాట. అంటే, వాత్స్యాయనశాస్త్రాన్ని అధ్యయనం చేసినవారిని ముందుంచు కొని మన్మధుడిని ఉపాసించబోతున్నది అని ఈ పాశురంలోని మొదటి రెండు పాదాలవల్ల చెప్పటం జరుగుతోంది. ఉరువుడైయార్ ఇత్యాది పదాలు మంచి విగ్రహంకలవారిని, యువకులైనవారిని, చక్కని వ్యవహారశైలిగలవారిని, కామసూత్రాన్ని ఏలోటూ లేకుండా అధ్యవసిస్తున్నవారిని, చేతికందుబాటులో ఉన్న ఇటువంటివారిని సూచిస్తాయి. మన్మధమన్మధుడూ ముకిల్వణ్ణన్ మొదలైన పదాలతో వర్ణించబడేవాడు కటాక్షించటానికి ఇటువంటి భాగవతుల ద్వారా వెళ్ళటం తగినదే. వేదంలో కూడా "యువా స్యాత్ సాధు యువా ధ్యాయకః ఆశిష్ఠో ద్రష్టో బలిష్ఠః" అని యౌవనం మొదలైన లక్షణాలు కలిగి ఉండటం తగినవని చెప్పుతున్నది. అటువంటి నిన్ను (వైకల్ తెరువిడై యెతిర్ కొణ్డు) ప్రతిరోజూ నువ్వువచ్చేదారిలో నీకోసం నీమీద ఎంతోఆదరంతో ఎదురుచూస్తూ ఉంటున్నాను అంటోంది. ఎందుకట్లా ఎదురుచూడటం అంటే, (పఙ్గునినాళ్) పెద్దపెద్దతిరునాళ్ళలో గాభరా పడకుండా, నిన్నాశ్రయించటానికి తగినట్లుగా నీకోసం ఎదురుచూసేలా చేస్తోంది నా త్వర. అయితే ఏం చెయ్యాలి? అంటే, కరువుడై అని బాగుగా నీటిని పీల్చుకొనిఉన్నవాడూ, ముకిల్వణ్ణన్ - తాపాన్నిపోగొట్టేలా బాగావర్షించే కాళమేఘంవంటి అందమైన వాడు, నిండైనవాడూ, అందరికీ కావలసినవన్నింటినీ ఇస్తాడనిపించేటంతటి అందగాడూ, కాయావణ్ణన్ అంటూ అతన్ని ఒకసారి చూస్తే చాలు అతనిని చూడకుండా ఎలా బతికిఉండటం అనిమనసులో బెంగపడేటట్లుచేసే స్వభావం చెప్పబడుతున్నాయి. కరువిళైపోల్వణ్ణన్ అంటూ దర్శించినవారికళ్ళకి

హాయిగా చల్లగా ఉండే అందగాడుసుమా నాకృష్ణుడు అంటోంది. కమలవణ్ణ త్తిరువుడై అని తామరపువ్వువంటి నవకం, శోభకలిగిన తిరుముఖమండలాన్ని చెప్తున్నారు. ఆతిరుముఖమండలంలో కొట్టవచ్చినట్లుగానున్న దివ్యనేత్రాలతో లావణ్యాన్నిచూసి మురిసిపోయేవారిలాగ చల్లని చూపులతో కటాక్షించేలా చెయ్యమంటోంది. స్వామి పుండరీకాక్షత్వాన్ని సూచిస్తున్నదని కూడా చెప్ప వచ్చు. అంటే ఒక్కొక్క అవయవంతాలూకు అందాన్ని వేరువేరుగా తనివితీరా చూస్తూ ఆనందించినట్లుగా నాప్రతీ అవయవాన్నీ కూడా ఆయన తనివితీరా ఒక్కొక్కటిగా అనుభవించేటట్లుచేసి నన్ను కాపాడు అంటోందన్నమాట. నోక్కెనక్కు అనేది నోక్కు+ఎనక్కు అని సంధి. అంటే నన్ను శైథిల్యంనుంచి రక్షించేవాడివి కావాలి అని అర్థం. నోక్కు అని పదవిభాగం చేసి, దివ్య నేత్రాలతో కటాక్షించటాన్ని చెప్తూ నన్ను కటాక్షించు అని చెప్పినట్లు అర్థం చెప్పుకోవాలి. అంతేకాకుండా మన ఆర్తిని తీర్చటమే కాకుండా అతని ఆర్తి తీరేలాగ కాపాడేవాడినిగాచెయ్యి అని అంటోందంటారు పెరియవాచ్చా న్పిళ్ళై.

6.

**మూ.కాయుడై నెల్లొడుకరుమ్బమైత్తు క్కట్టియరిశియవలమైత్తు**
**వాయుడైమఱైయవర్ మన్దిరత్తాల్ మన్మతనేయున్నై వణఙ్గుకిన్దేన్**
**తేశమున్నళన్దవన్ తిరివిక్కిరమన్ తిరుక్కైకళాలెన్నై త్తీణ్డుమ్ వణ్ణమ్**
**శాయుడైవయిఱుమెన్దడములైయున్దరణియిల్ తలైప్పుకழ్తరక్కிற்றியే**

ప్రతిపదార్థము: **మన్మతనే** = ఓ మన్మథా! **కాయుడై నెల్లొడు** = పచ్చనిగడ్డినీ **కరుమ్బు** = చెరుకున్నూ **అమైత్తు** = ఏర్పాటుచేసి **కట్టి** = బెల్లపుకడ్డిని **అరిశి** = మంచిబియ్యమును, **అవల్** = అటుకులను **అమైత్తు** = ఏర్పాటుచేసి **వాయుడై** = మంచి స్వరముగల **మఱైయవర్** = కామశాస్త్రమును తెలిసినవారి **మన్దిరత్తాల్** = మన్త్రముచేత **ఉన్నై** = నిన్ను **వణఙ్గుకిన్దేన్** = ఆశ్రయించు తున్నాను **మున్** = పూర్వకాలంలో **తేశమ్** = అన్ని లోకాలనీ **అళన్దవన్** = శ్రీపాదాలతో కొలచినవాడును **తిరివిక్కిరమన్** = త్రివిక్రమావతారాన్నెత్తిన వాడును **ఎన్** = నాయొక్క **శాయుడై** = శోభాయమానములైన **వయిఱుమ్** =

గర్భప్రదేశమును(నడుమును) ***ఎన్ తడముల్లైయుమ్*** = నాపెద్దస్తనములను ***తిరుక్కైకళాల్*** = తనశ్రీహస్తాలతో ***తీణ్డుమ్ వణ్ణమ్*** = స్పృశించేటట్లుచేసి ***తరణియిల్*** = భూమిమీద ***తలైప్పుకழ்*** = స్థిరమైన కీర్తిని ***తరక్కిఱ్ఱి*** = ఇయ్యవలెను (నేను) పొందునట్లు చేయవలెను.

వ్యాఖ్యానము: ఏడవపాశురము. కాయుడై నెల్ - మన్మథుడు రజోగుణప్రచురుడు. కనుక ఆయనకి ఆ గుణానికి తగిన పదార్థాలని ఆమె ఎన్నుకుంటోంది. పాలుకారుతున్న వరిధాన్యపు కట్టలతోబాటు చెరకు, కలకండ, మంచిబియ్యం, అటుకులు అనే వాటిని ఏర్పాటు చేసి. పాలుకారుతున్న అంటే కొత్తధాన్యం అన్నమాట. కొత్తవరిధాన్యపు కట్టలైతే, అన్నం తియ్యగా రుచిగా, భోగ్యంగా ఉంటుంది. అలాంటి కొత్తధాన్యంతో చేసిన అన్నంలాగనే ఆ ధాన్యంఊడా దేవతలకి భోగ్యంగా ఉంటాయి. అట్లా ఉండేలాగ ఏర్పరచాలి. అంతేకాదు, కామసూత్రాలని మంచి మంత్రాలతో(మాటలతో) చెప్పగలిగిన వాళ్ళు - అందులో పండిపోయినవాళ్ళుంటారు కదా! వాళ్ళ మంత్రాంగంతో, కడుపున పుట్టినవాడనైనా ఆలోచించకుండా, నిన్నాశ్రయిస్తున్నాను అంటోంది. మన్మథుడు ఈమెకి పుట్టేడా? అంటే, ఆ సర్వేశ్వరుడి కడుపున పుట్టినవాడు తనకడుపున పుట్టినవాడూ ఒకటేనని ఆమె భావిస్తోందన్నమాట. నీకు ఇటువంటి భోగ్యాలను సమర్పిస్తే, నువ్వు ఆ సర్వేశ్వరుడు నన్ను భోగ్యంగా ఆనందంగా తడిమేటట్లు చెయ్యాలిసుమా అని అంటోందన్న మాట. (తేశమిత్యాది) వీరు గొప్పవారు, వీళ్ళు తక్కువవాళ్ళు- ఇట్లాంటి తేడాలను వేటినీ లెక్కలోకి తీసుకోనకుండా, అందరూ, అన్ని పదార్థాలూ - చేతనాచేతనాలన్నీకూడా - సమస్తమైన నారపదార్థాలూ తనకే చెందినవి గనుకనూ, తానే వాటికి స్థానం గనుకనూ, వాటిని విషయీకరించినవాడు, నన్ను విషయీకరించేటట్లు- తన చేతులతో స్పృశించేటట్లు చేయవయ్యా అంటోంది. త్రివిక్రముడు లోకాలని కొలిచినప్పుడు శ్రీపాదాలు అన్నింటిమీదనూ ఒక్కసారి పడియుండవచ్చును. నన్ను నీ శ్రీపాదాలను తగిలించి కటాక్షించు అని ప్రార్థించకపోయినా తన శ్రీపాదాలతో అన్నింటినీ స్పృశించే పరమకారుణికుడు, నేను ప్రార్థిస్తే దాని కంగీకరించి తన చేతులతో నా అవయవాలన్నింటినీ స్పృశించవచ్చునే! నా

అవయవాలెటువంటివి? మంచి శోభాయమానంగా నవకంతో ఉన్న నా కడుపు అనేమధ్యప్రదేశమున్నూ, ఆయనకూడా అనుభవించకుండా ఉండలేనటువంటి స్తనాలున్నూ. ఓహో, అయితే ఆయన గొప్పతనానికి తగినమృదుత్వం వీటికిఉంటేనేకదా ఆయన వాటిని స్పృశిస్తాడు! ఇక్కడ ఆండాళ్ ఈ త్రివిక్రమావతారాన్ని ఎందుకు చెప్పింది? "ఎన్నై తీణ్ణవేణుమ్" అని ఎవ్వరూకూడా కోరకఉన్నా, తనంతట తానే లోకాలన్నింటినీ తన శ్రీపాదాలతో స్పృశించి కటాక్షించినవాడు, స్పృశించు, స్పృశించు అని అస్తమానమూమొరపెట్టుకుంటున్న నన్ను స్పృశిస్తే వచ్చే పాపం ఏమిటి? అని బాధపడుతోందని తెలియచెయ్యటంకోసమే అంటారు అణ్ణంగరాచార్యస్వామి వారు. (తిరుక్కైకళాల్) నా కడుపుని స్పృశించటానికని స్వామికి ఒక చెయ్యీ, స్తనాలని స్పృశించటానికని ఒకచెయ్యీ ఉన్నాయని భావిస్తున్నదేమో, కాని ఆయనకి నాలుగు శ్రీహస్తాలుకదా! అందుచేత నాలుగు చేతులతోనూ తడుముతాడను కోవాలి గదా! అంటారు ఉత్తమూర్వారు. అలాంటప్పుడు వయిఱు అని క్రిందిభాగం అంతా అనీ, ములై అని మీదిభాగం అంతా అనీ చెప్పబడుతోందని భావించాలి. (తరణియిల్ తలైప్పుకழ్ తరక్కియే) లోకంలో చాలా స్థిరంగా ఉండేకీర్తి ఒక్కటే కదా! అటువంటి కీర్తి ఈ అంగాలకి కలిగేలా చేసి నువ్వు కటాక్షించాలి. ఇక్కడ పుకழ் అని చెప్పబడిన కీర్తి ఏమిటి? అంటే స్వామి స్పృశించటంవల్ల వాటికి స్వామికి పరమభోగ్యమైనవి ఇవి అనే గొప్పతనం ఒకటి కలుగుతుందిగదా! ఆ కీర్తిని ఇక్కడ ఆమె చెప్తోందన్నమాట. మరొకలా కూడా చఎప్పుకోవచ్చును - ఏమిటంటే, స్వామి స్పృశించటానికి తగినంత గొప్పదనం - కీర్తి వాటికి ఉన్నదన్నమాట. 7.

మూ.మాశుడైయుడమ్బొడుతలైయులఱి వాయ్ప్పుఱమ్వెళుత్తొరు పోతుముణ్ణు
తేశుడైత్తిఱలుడైక్కామతేవా నోఱ్కిన్ఱనోమ్బునైక్కుఱిక్కొళ్కణ్డాయ్
పేశువతొన్ఱుణ్డిఙ్గెమ్బెరుమాన్ పెణ్మైయైత్తలైయుడైత్తాకుమ్వణ్ణమ్
కేశవనమ్బియైక్కాల్పిడిప్పాళెన్నుమ్ ఇప్పేఱెనక్కరుళ్కణ్డాయ్.

ప్రతిపదార్థము: **తేశుడై** = తేజస్వియై **తిఱలుడై** = సామర్థ్య(పరాక్రమ)ముగల వాడైన **ఎమ్బెరుమాన్** = నాకు స్వామియైన **కామతేవా** = ఓ మన్మథుడా! **మాశుడై** = మురికిపట్టిన **ఉడమ్బొడు** = శరీరముతో **తలై** = తలమీది జుత్తును **ఉలఱి** = విరియబోసికొని **వాయ్ప్పుఱమ్** = పెదిమలు **వెళుత్తు** = పాలిపోవుట **ఒరుపోతుమ్** = రోజుకొక్కసారియే **ఉణ్ణుమ్** = భుజించునట్టి **నోఱ్కిన్ఱ** = చేయుచున్న **నోమ్బినై** = ఈనోమును **కుఱిక్కొళ్కణ్డాయ్** = నీవు బాగుగా గమనించుము (జ్ఞాపకముంచుకొనవలెను) **ఇజ్గు** = ఇప్పుడుదీని ఫలమును గురించి (నీకు, నేను) **పేశువతు** = చెప్పవలసినది **ఒన్ఱు** = ఒకటి(ఇదిఒక్కటే) **ఉణ్డు** = ఉన్నట్లైతే. అది ఏమనగా - **(ఎమ్బెరుమాన్** = కృష్ణుడు**) పెణ్మైయై** = నా (స్త్రీత్వమనే)సత్త అనేది **తలై ఉడైత్తాక్కుమ్వణ్ణమ్** = గొప్పతనమును పొందుటకు తగినట్లు **కేశవన్** = కేశియను రాక్షసుని సంహరించిన **నమ్బియై** = కల్యాణగుణపూర్ణుని **కాల్పిడిప్పాళ్** = శ్రీపాదములనాశ్రయించు ఆమె **ఎన్నుమ్** = అను **ఇప్పేఱు** = ఈ పురుషార్థమును **ఎనక్కు** = నాకు **అరుళ్కణ్డాయ్** = కృపచేయ(అనుగ్రహించ)వలెను.

వ్యాఖ్యానము: ఎనిమిదవ పాశురము. (మాశు ఇత్యాది) శుభ్రంగా స్నానం చెయ్యకుండా ఉండలేనిదానిని ఇప్పుడు ఈ వ్రతం కోసమని స్నానఘట్టాల్లో మునిగి లేవటం మాత్రమే చేసి మురికి వదలకుండా మకిలపట్టిపోయి ఉన్నాను సుమా అంటోంది. వెనుక "తుఱై పడిన్దు" అని చెప్పినట్లుగా రేవుల్లో స్నానం అంటే నీళ్ళలో మునిగి లేవటం మాత్రమే జరుగుతుంది. ఏకాంతమైన స్థలాల్లో ఒంటికి పట్టిన మకిలను వదలించుకోవటానికి బాగా శరీరాన్ని తోముకొని స్నానం చేసినట్లుగా చెయ్యటానికి కుదరదు. అయితే అణ్ణంగరాచార్యులవారు మాత్రం, శరీరంమీద మాలిన్యం పేరుకుపోయేలా మునగకుండానే అన్నట్టుగా కృష్ణుడితో కలసి ఉండటం జరగలేదనే దుఃఖంతో ఒంటికంటిన మకిల వదల్చుకోవటానికి స్నానం చెయ్యలేకపోతోంది అనేఅర్థాన్ని చెప్పేరు. (తలై ఉలఱి) అంతే కాదు తలజుత్తంతా ఎండి పోయింది. నూనె పట్టించటం, జుత్తు మృదువుగా ఉండేటట్లు దానిని రుద్ది, ఆర బెట్టటం, పువ్వులను

అలంకరించుకోవటం మొదలైనవాటిని వేటినీ చెయ్యటం కుదరటం లేదు. "శురుమ్బార్ కుల్ కోతై" (9-10) అని చెప్పినట్లుగా చక్కని జుత్తుముడితో ఉండవలసిన ఆండాళ్, ఆ జుత్తుని పట్టించుకొనకుండా, దానికి కావలసిన సంరక్షణాన్ని అలక్ష్యం చేస్తూ, ఆజుత్తుకి భోగ్యపదార్థాలను అలంకరించి, చూసినవాళ్ళు మరొక్కసారి చూస్తే బాగుండును అనిపించేలా ఉండవలసిన సత్త పొందవలసిన అవసరం కనిపించేంతగా ఎండి పోయింది. (వాయ్‌ప్పుఅమ్ వెళుత్తు) తాంబూల సేవనప్రసక్తేలేక పెదిమలు తెల్లబారిపోయినాయి. రోజూ భోజనం కూడా ఒకేసారి. ఇన్ని నియమాలతో ఒక్కనాడుకూడా వదలకుండా నోము నోచుకుంటున్నాను. ఎవరికోసం? (ఉమ్మై) మీతో కలియటానికేనయ్యా. "ఎన్నైక్కావతు ఒరునాళ్ కణ్ణపిరాన్ వన్దు కూడువన్‌కొల్ - ఒకనాడు కృష్ణుడు వచ్చి నాతో చేరుతాడన్నది ఎప్పుడౌతుందో" అనే ఆశతో ఒక సమయం ఉంటుంది, అని ఆండాళ్ ప్రాణాలని ఉగ్గబట్టుకొని ఉన్నట్లున్నది. (కుఱిక్కొళ్ కణ్డాయ్) దీన్ని గుర్తించు. "ఋణం ప్రవృద్ధమివమే - అయ్యో, ఈమె ఇంతగా నా కోసం పరితపిస్తోందే, నేనేమి చేసానీమెకోసం? బదులు తీర్చుకోలేక పోతున్నానే!" అని మనస్సులో ఇది అంతా పట్టేసిఉండవలసింది కదా!

కృష్ణుడికి శ్రీపాదకైంకర్యంచేసే భాగ్యం నాకు కలగకపోతే నేను ఇక జీవించను అనే అర్థం ఉత్తరార్థంలో ఉన్నది. ఇక ఇదంతాకూడా నేను దేన్ని ఆశించి చేస్తున్నానంటే, (పేశువతొన్ఱుణ్డు) నేను చెప్పవలసినది ఒక్కటుంది. అదేమిటంటే, ఓ నా స్వామీ, నాసత్త గొప్పదవటానికి ఒక పద్ధతి ఉన్నది. సర్వేశ్వరుడు పెద్దస్తనాలు మొదలైన నా సర్వాంగాలనీ స్పృశించటంతోబాటు నా స్త్రీత్వానికి ఒక విశిష్టతని కలిగించాలి. నన్ను స్త్రీగా అనుభవించే భోగ్యతలో ఏలోటూ లేకుండా చెయ్యాలి. దానికి తగినట్లుగా నేనుకూడా అహంకారమమకారాలను పోగొట్టుకొని ఆయన శ్రీపాదకమలాలను తడుముతూ ఉపచారాలు చేయాలి అంటోంది. కౌగలించుకోవాలని ఆశిస్తున్న ఈమె, శ్రీపాదాలని పట్టుకోవాలని ఎట్లా మార్చుకున్నది అంటే, కాళ్ళు పట్టుకుంటే కానికార్యమంటూ ఏమీ ఉండదు అని భావించిందనుకోవాలి. (తేశుడై త్తిఱలుడై) నువ్వు ఎటువంటి వాడివి? "విశ్లేషంలో బాధపడుతున్న

వాళ్లని ఒకటిగా చేసే వాడు" అనేప్రసిద్ధివల్ల వచ్చిన శోభ ఒకటున్నది నీకు. అంతే కాదు వాళ్లు ఒకటిగా కాకుండా ఉంచుతున్న విరోధాలనన్నింటినీ తొలగించగల శక్తీ నీకున్నదే! అటువంటి మంచి తేజస్సు, సామర్థ్యం గల వాడైన నీకు, నేను నా శోభకాస్తా మాసిపోయేలా నోము నోస్తే, అది చూసి జాలి కలగవచ్చుకదా! అంటే, అలా. జాలిపడి నా కోరికని పూర్తిగా తీర్చగల శక్తి నీకు ఉన్నదన్నమాట. ఉలతి అంటే విరిబోసుకొని, విస్తరింపచేసి. తేశు అంటే విశ్లేషించిన వాళ్ళని కలిపే శక్తి. తిఱల్ అంటే విరోధినిరసనసామర్థ్యం అని కూడా చెప్తారు. ఎంబెరుమాన్ అని ఇక్కడ మన్మధుడిని చెప్తోందనీ అంటారు కొందరు. ఇఙ్గు అన్నపదానికి ఈ లోకంలో అని అర్థం చెప్పి, తరువాతి పాశురంతో అన్వయిం చవలెను. (కేశవనమ్బి యిత్యాది) విరోధినిరసనం చేసేవాడివి, కల్యాణగుణాల చేత పూర్ణుడివీ నీవు. కేశవన్ అంటే బ్రహ్మరుద్రాదులకి ప్రభువనీ, వాళ్ళను నియమించేవాడనీ, కేశి అనే రాక్షసుడిని సంహరించినవాడనీ, అందమైన కేశపాశం గలవాడనీ కేశవుడనే కృష్ణుడు నేను తలఎండిపోయేట్లుగా పడుతున్న పాట్లను చూసి వదిలేస్తాడా? పూర్ణుడు కదా? అటువంటివాడిని (కాల్ పిడిప్పా ళెన్నుమ్ ఇప్పేఱెనక్కు అరుళ్ కణ్డాయ్) నేను నా స్వరూపానికి తగిన కైంకర్యాన్ని పొందేటట్లు చెయ్యవయ్యా ఏమిటా కైంకర్యం? స్తనములతో గట్టిగా కృష్ణుడిని కౌగలించుకోవాలనికదా నా ఆరాటం! అంటోంది. మొట్టమొదట చెయ్యవలసిన దానితోటే కైంకర్యం చెయ్యాలని ఆమె ఆశిస్తోంది. 8

అవతారిక: ఇక తొమ్మిదవ పాశురంలో ఈ ఫలం గాని నాకు లభించక పోతే నీకే ఫలానా నష్టం సుమా అంటోంది.

మూ. తొழுతుముప్పోతుమున్నడివణఙ్గి త్తూమలర్ త్తూయ్త్తొழுతేత్తుకిన్దేన్
పழுతిన్ఱి ప్పార్కడల్వణ్ణనుక్కే పణిశెయ్తువాழ ప్పెఱావిడిల్నాన్
అழுతழுతలమరన్దమ్మా వழఙ్గ ఆற்றవుమతువునక్కు ఊక్కుఙణ్డాయ్

**ఉழுవతోరెరుత్తినైనుకఙ్గోడుపాయ్న్దూట్టమిన్జిత్తురన్దాలొక్కుమే. 9**

ప్రతిపదార్థము : **ముప్పోతుమ్** = ముప్పొద్దులా **తొழுతు** = దూరంనించే తన పరివారంతోపాటు, తన తప్పులను క్షమించేటట్టుగా సేవించి **వణఙ్గి** = నమ్రతతోఆశ్రయించి **ఉన్నడి** = శ్రీపాదాలపై **తూ** = పరిశుద్ధమైన **మలర్** = పువ్వులను **తూయ్** = సమర్పించి **తొழுతు** = తప్పులు క్షమించమని సేవించి **ఏత్తుకిన్ఱేన్** = స్తోత్రం చేస్తున్నాను. **నాన్** = నేను **పార్** = భూమిచుట్టూ ఉన్నటువంటి **కడల్** = సముద్రమువంటి **వణ్ణనుక్కే** = విగ్రహవర్ణంగలవాడికే **పழுతిన్ఱి** = ఏ లోటూ లేకుండా **పణిశెయ్తు** = కైంకర్యం చేసి **వాழ்ప్పెఱా విడిల్** = సుఖజీవనం పొందకపోతే **అழுతழுతు** = మళ్ళీ మళ్ళీ ఏడ్చి **అలమన్దు** = అలమటించి **అమ్మా** = అమ్మా అమ్మా అంటూ మొర పెడుతూ **వழுఙ్గ** = తిరుగుతూంటే **అతు** = అలా నేను చెయ్యటం **ఉనక్కు** = నీకు **ఆఱ్ఱవుమ్** = చాలా **ఉఱైక్కుమ్** = మాట వస్తుంది **కణ్డాయ్** = గుర్తించేవా! **ఉழுవతు** = కాడికి పూన్చిన **ఓరెరుత్తినై** = ఒక ఎద్దుని **నుకఙ్గోడు** = గుదికర్రతో **పాయ్న్దు** = తోసివేసి **ఊట్టమిన్ఱి** = జాలి లేకుండ **తురన్దాల్** = వెళ్ళకొట్టివేస్తే ఎట్లా ఉంటుందో **ఒక్కుమే** = నీకుకూడా అటులనే ఉంటుంది.

వ్యాఖ్యానము : తొమ్మిదవ పాశురము. (తొழுతు ఇత్యాది) సాత్త్వికులు తిరువారాధనంచేసేటప్పుడు ములిగి, తిరువారాధనం అయినతరువాత పాదాల మీద పడి "నేను ప్రారంభించిన తిరువారాధనం పూర్తి చేసేను, దేవరవారి ఇచ్ఛానుసారంగా వేంచేసి కటాక్షించవలెను" అని స్తోత్రాలతో విన్నపించినట్లుగా వాటినన్నింటినీ ఈ మన్మధుడికి చేస్తోందీమె. తూమలర్ తూవి అని చెప్పినట్లుగా నన్నమాట. (పழுతిన్ఱి) కైంకర్యం చెయ్యటంలో పழுతు లేకపోవటం అంటే, స్వప్రయోజనత్వబుద్ధి కలగకుండా కైంకర్యం చెయ్యటం. "వழுవిలావడిమై శెయ్య వేణ్డుమ్ నామ్ - ఎట్టిలోపమున్నలేకుండా కైంకర్యం మేముచెయ్యవలెను" అని నమ్మాళ్వారు ప్రార్థించినదానికంటే కూడా ఎటువంటి లోపమూ లేకుండానన్న మాట. అసలు వణఙ్గి, తొழுతు అన్న పదాలకి అర్థం వేరువేరుగా ఉండటాన్ని ప్రతిపదార్థంలో చూడవచ్చు.. తొழுతు అంటే దూరంనుంచే సపరివారంగా సేవించటం., అపచారాలని క్షమించేటట్లు

సేవించటం అనిన్నీ, వణఙ్గి అంటే వంగి నమస్కరించటం అనీ అర్థం. ప్రత్యక్షంగా నోమునోచే ఈమె, ప్రపత్తి చేసినట్టు ప్రసిద్ధంకాదుగనుక, తొழுతుఅంటే ఫలాపేక్షతో ప్రపత్తి చేసింది అనే అర్థం చెప్పుకోకూడదు. నోము నోచినప్పుడు చేసిన పొరపాట్లవల్ల కలిగిన తప్పులని క్షమించమని ప్రపత్తి చేసిందని చెప్పవచ్చును. అప్పుడు "ప్రపన్నుడిని రక్షించకుండా వదిలినందువలన ప్రపన్నుడి పాపాలన్నీ నీకే చేరుతాయి సుమా" అని తెలియచెయ్యటం కూడా ఇక్కడ దీనివల్ల తెలియచెయ్యబడుతోందని భావం.

(పార్క్కడలిత్యాది) భూమిచుట్టూ ఉన్నటువంటి సముద్రం. అది ఉప్పుసముద్రం. అదే నల్లగాఉండేది. పాలసముద్రంలాంటివి అలాంటివి కావు. అటువంటి సముద్రం ఏరంగులో ఉంటుందో అలాంటి శరీరవర్ణంగలవాడు. అటువంటివాడికే కైంకర్యం చేస్తూ సుఖంగా జీవించటంగాని లభించకపోతే, నేను ఏడ్చి ఏడ్చి అలమటించిపోయి బాధతో తిరుగుతూ కాలాన్ని గడిపితే నీకే మాట వస్తుందిగదా! అని "అతు వునక్కు ౘైక్కుమ్" అని చెప్తోంది. ఇంత నోము నోచినతరువాతకూడా ఏమీ చెయ్యనివాడికి ఏడిస్తే మాత్రం ఏం మాట వస్తుందీ అంటే, ఏదవటం చూసినవాళ్ళు ఈ నోము ఏమీ ఫలాన్ని ఇవ్వకపోవటాన్ని తల్చుకొని నీ పూజావిధానాన్నే ఆపివేస్తారు. నీకున్న ఐశ్వర్యం కాస్తా మురిగి పోతుంది. తిండి పెట్టకుండా కాడికి కట్టిన ఎద్దుని వదిలేస్తే, వాడికి ధాన్యం ఎక్కడినుంచి వస్తాయి? ఐశ్వర్యం ఎక్కడున్ది? అలా అయిపోతుంది నీ పని. అంతేకాదు. "ఆదాయ సుకృతం తస్య సర్వం గచ్ఛేదరక్షితః" అని రామాయణం లో విభీషణశరణాగతి ఘట్టంలో రాముడు "తనను శరణు పొందినవాడు తాను చూస్తూండగా తాను రక్షించకపోవటంవల్ల తన ఎదురుగా చనిపోతే, ఆ రక్షించనివాడి పుణ్యాన్ని తీసికొని రక్షించబడనటువంటి ఆ శరణాగతుడు పకలోకాన్ని చేరుతాడు" అని శరణాగతుడిని రక్షించకపోతే, వాడి పాపాన్ని వీడు అనుభవించి వీడి సుకృతం వాడికి పోతుంది అని చెప్పినట్లుగా నీకు అటువంటి నష్టమే సంభవిస్తుంది అంటోంది ఆండాళ్. తనని ఆశ్రయించినవాళ్ళకోసం శత్రువుని ఎదిరించీ, వాడిని చంపీ తనని ఆశ్రయించినవాళ్ళని రక్షించేవాడు శూరుడే. కాని అతను

అనంగుడుకదా అంటే, "మమ్ములను, మిమ్మునీ చేర్చినాడు, ఇతడు మంచి అంగములు గలవాడు" అని ఆయన (రుద్రుడు) ప్రశంసించేడు కాని అతని దృష్టికే దోషం ఉండటం వల్ల ఇతను అనంగుడైనాడంటారు పెరియవాచ్చాన్పిళ్లైగారు. (ఉழுవతోరెరుత్తినై యిత్యాది) ఎద్దుని కాడికి పూన్చి పొలందున్ని బతికేవాడు తన పని దానితో కానిచ్చి, ఆ తరువాత దాన్ని ఓ కర్రతో కొట్టి దానికి మేత పెట్టకుండా తరిమి తిండి పెట్టకుండా కాడికి కట్టిన ఎద్దుని వదిలేస్తే, వాడికి ధాన్యం ఎక్కడినుంచి వస్తాయి? ఐశ్వర్యం ఎక్కడున్నది? అలా అయిపోతుంది నీ పని. నేను పడిన శ్రమకి తగిన ఫలాన్ని ఇవ్వకుండా వదిలేస్తే అట్లాగే ఉంటుంది. అంటోంది ఆండాళ్.

ఈ పాశురం మన్మధుడిని కావాలని కోరి తీసుకొన్నదేమీ లేకుండా ఇదివరకే ఏమికావాలో చెప్పిఉన్నది గనుక, ఇక్కడ విళిచ్చొల్లు ఏమీ లేకుండా పోయింది. 9

అవతారిక: ఇకపై ఈ తిరుమొழ்ழిని అభ్యసించినవారికి కలుగు ఫలము చెప్పబడుతోంది.

*మూ. కరుప్పువిల్మలర్క్కణైక్కామవేళై క్కழలిణైపణిన్దఙ్గోర్ కరియలఱ*
*మరుప్పినైయొశిత్తుప్పుళ్వాయ్పిళన్దమణివణ్ణఱ్కెన్నై వకుత్తిడేన్డు*
*పొరుప్పన్నమాడమ్పొలిన్దుతోన్ఱుమ్ పుతువైయర్కోన్ విట్టుశిత్తన్కోతై*
*విరుప్పుడైయిన్తమిழ்మాలైవల్లార్ విణ్ణవర్కోనడినణ్ణువరే. 10.*

ప్రతిపదార్థము: ***కరు(ముృ)ప్పు*** = చెరుకుగడనే ***విల్*** = విల్లు(ధనుస్సు)గను ***మలర్*** = పుష్పములనే ***కణై*** = బాణములుగనుగల ***కామమ్*** = కామపురుషార్థ దేవతయైన ***వేళై*** = మన్మధుని ***ఇణై*** = ఒకదానికొకటి సాటిగానున్న ***కழల్*** = శ్రీపాదములకు ***పణిన్దు*** = నమస్కరించి ***అఙ్గు*** = అచ్చట(కృష్ణుడు అవతరించిన చోటనే) ***ఓర్*** = అద్వితీయమైన ***కరి*** = కువలయాపీడమనుఏనుగు ***అలఱ*** = అదిరిపోవునట్లు ***మరుప్పినై*** = దాని దంతమును ***ఒశిత్తు*** = విరిచియు, ***పుళ్*** = కొంగరూపములో వచ్చిన బకాసురుని ***వాయ్*** = నోటిని ***పిళన్ద*** = చీల్చిన

వాడును **మణి** = నీలమణివంటి **వణ్ణఙ్గు** = విగ్రహసౌందర్యముగల కృష్ణునితో **ఎన్నై** = నన్ను **వకుత్తిడెన్ఱు** = చేర్చవలెను అని **పొరుప్పన్న** = కొండలవంటి **మాడమ్** = మేడలు **పొలిన్దు** = సమృద్ధముగా **తోన్ఱుమ్** = కనబడుచున్న **పుతువైయర్** = శ్రీవిల్లిపుత్తూరులో నివసించినవారికి **కోన్** = స్వామియైన (నిర్వాహకులైన) **విట్టుశిత్తన్** = విష్ణుచిత్తులవారి కుమార్తెయైన **కోతై** = ఆండాళ్ యొక్క **విరుప్పుడై** = అభినివేశమును తెలుపునట్టి **ఇన్** = మధురమైన **తమిழ்** **మాలై** = తమిళపాశురములను (కవిత్వమును) **వల్లార్** = అభ్యసించిన (పాడగలిగిన)వారు **విణ్ణవర్** = నిత్యసూరులకు **కోన్** = అధిపతియైన సర్వేశ్వరుని **అడి** = శ్రీపాదములను **నణ్ణువరే** = చేరుదురుగదా!

వ్యాఖ్యానము: పదవ పాశురము. వేళ్ అంటే మన్మథుడు. ఈ పదం ఇక్కడ అతనికి అంతర్యామిగానున్న పరమాత్మను చెప్తోంది. (కరుప్పువిల్లిత్యాది) "శార్ఙ్గమెన్నుమ్ విల్లాణ్డాన్" అనీ, "శరఙ్గళాణ్డ తణ్తామరైక్కణ్ణను క్కన్ఱి యెన్మనమ్ తాழ்న్దునిల్లాతు - బాణములను నిర్వహించే చల్లని తామరలవంటి నేత్రములు గలవానికి తప్ప మరియొకరికి నా మనసు వశముకాదు" అనిన్నీ, ఇవన్నీ ఆయనయొక్క వింటినీ, బాణాలనీచెప్పి, ఇతని నాశ్రయించటంఅనే అర్థం వచ్చింది. "కువలయాపీడం బాధతో పడిపోయేలాగ దాని దంతాన్ని అవలీలగా విరిచివేసి, బకాసురుడి ముక్కుని చీల్చివేసి, ఆ దివ్యమంగళవిగ్రహాన్ని చూసినతరువాత ఆయనమీంచి కన్ను తిప్పుకోలేని విధంగానున్న విగ్రహసౌందర్యంగలవాడితో నన్ను చేర్చుమా" అని మణివణ్ణఙ్గు అని తన స్వరూపంలో ప్రకాశించే పరమాత్మని చెప్తున్నది. అందుకనే శ్రీవేదాంతదేశికులు "కృష్ణరూపాంతరవిషయం" అని "అంతర" పదప్రయోగం చేసేరు. ఒశిత్తు, పిళన్ద అన్నచోట పూర్వోత్తరకాలంలో దృక్కు లేదు. రెంటినీకూడా చేసినవాడు ఒకడే అని స్పష్టం చెయ్యటం ఇక్కడ కావలసినది. బకాసురుడి నోరు చీల్చటం గోకులంలో. తరువాత మధురలో ప్రవేశించినప్పుడు కువలయాపీడం దంతాన్ని విరవటం. ఏనుగు తాలూకు దంతంకంటే పొడుగుగానూ, గట్టిగానూ ఉన్నది బకాసురుడి ముక్కు అని చెప్పటానికి ఇటువంటి ప్రయోగం చెయ్యబడిందంటారు ఉత్తమూరువారు.

ఎన్లు అన్న తరువాత విరుప్పు అని అన్వయం ఉండాలి. (ఎన్ట అనికూడా ఉండవచ్చును. విరుప్పుడై అన్నదానికి ఇచ్ఛకారణంగా కలిగిన అని అర్థం చెప్పుతారు. కోదై అన్న పదానికి గోదాదేవియొక్క అనే అర్థం. అరుళిచ్చెయ్ద అని వేరే పదప్రయోగం అవసరం లేదంటారు ఉత్తమూర్వారు. "విరుప్పుడన్" అన్నపాఠం ఎక్కడా లేదు. "విరుప్పమడియాక ప్పిఱన్ద" అన్న అర్థం చెప్పుకొనటంలో కలిగే శ్రమని గమనించి, చేసిన కల్పన కావచ్చునంటారు వారు. వకుత్తిడు అని కోరిన గోదాదేవియొక్క మధురమైన తమిళపాశురములు అని కూడా అన్వయం కావచ్చునంటారు. ఆకాశఅన్నంటే మేడలతో సమృద్ధిని తెలుపుతూన్న గృహాలతో నున్న శ్రీవిల్లిపుత్తూర్ వాసులకి నాయకుడైన శ్రీవిష్ణుచిత్తులవారి కుమార్తె కోరుకొనటాన్ని తెలపటానికి ఉద్భవించిన ఈ మధురమైన ద్రావిడపద్యరూప ప్రబంధాన్ని ఎవరు చక్కగా అధ్యయనం చేస్తారో వాళ్ళు ఏమి ఫలాన్ని పొందుతారంటే, "విణ్ణవర్కోన్ అడి నణ్ణువర్" - కామదేవుడి కాళ్ళమీద పడవలసివచ్చినదిగా నున్న ఈమెవలె అని కాక, ఈ ప్రబంధం అభ్యసించినవారు నిత్యసూరులతో సరిసమానంగా అనుభవాన్ని పొందుతారు అనే భావాన్ని చెప్తారు కాని ఈమె కామదేవుడిని ఆశ్రయించటం నిత్యసూరులతో తరువాత చేరటం అనేదాన్ని కోరకనే ఈ దేహంతో సర్వేశ్వరుడి భార్యగా ఉపయోగింపబడవలెను అని చెప్పటానికే. మనస్సులో అటువంటి కోరికగల స్త్రీరత్నం ఈ నోము నోచటంలో దేవతాంతరభజనం చేసిన దోషం రాదని ఇతఃపూర్వమే చెప్పబడి ఉన్నది. ఈవిధంగా మనస్సు, శరీరంఅన్నీ సర్వేశ్వరుడికేఅనే గోదాదేవికోరికని గురించిచెప్పే ఈతిరుమొழிని అభ్యసించినవారికి ఆయనశ్రీపాదకైంకర్యం లభించటం సులభమైనది అని ఫలితాన్ని చెప్తున్నారు అని గమనీయం.

ఆణ్డాళ్ తిరువడికళే శరణమ్.